జాతీయ తెలుగు దినపత్రిక

ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం



రంగారెడ్డి బుధవారం 11 నవంబర్ 2026 సంపుటి : 17 సంచిక : 130 పేజీలు : 8 వెల : 1/-

RNI NO.APTEL/2010/36516

శ్రీ పరాభవ నామ సంవత్సరం, మాసం : జ్యేష్ఠ మాసం, గ్రీష్మ ఋతువు, ఉత్తరాయణం, సూర్య చంద్రుల సమీపాలు సూర్యోదయం : 5:28 , సూర్యాస్తమయం : 6:32 , చంద్రోదయం : 3:38 చంద్రాస్తమయం : 3:07 పంచాంగం, తిథి : శుద్ధ ద్వాదశి రా. 10:31 వరకు, తర్వాత త్రయోదశి, నక్షత్రం: విశాఖ రా. 8:10 వరకు, తర్వాత అనూరాధ, యోగం : సిద్ధం మ. 1:19 వరకు, తర్వాత సాధ్యం, కరణం: బవ ఉ. 9:47 వరకు, తర్వాత బాలవ రా. 10:31 వరకు, తర్వాత కౌలవ

Published From RANGAREDDY, WARANGAL, KAMMAM, NALAGONDA http://www.prajajyothinews.com Mail : prajajyothidaily@gmail.com



రాష్ట్ర స్థాయి బ్యాంకర్ల కమిటీ (ఎస్ఎల్‌బీసీ), తెలంగాణ

ఖరీఫ్--2026 కరువు సహాయక చర్యలపై ప్రత్యేక ఎస్ఎల్‌బీసీ సమావేశం, సెప్టెంబర్ 2026తో ముగిసిన త్రైమాసికానికి 51వ సమీక్షా సమావేశం

స్థలం: స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, స్థానిక ప్రధాన కార్యాలయం (ఎల్‌హెచ్ఓ), బ్యాంక్ స్ట్రీట్, కోఠి, హైదరాబాద్

తెలంగాణ రాష్ట్ర స్థాయి బ్యాంకర్ల కమిటీ (ఎస్ఎల్‌బీసీ) ఆధ్వర్యంలో ఖరీఫ్--2026కు సంబంధించి కరువు సహాయక చర్యలపై ప్రత్యేక సమావేశంతో పాటు, సెప్టెంబర్ 2026తో ముగిసిన త్రైమాసికానికి సంబంధించిన 51వ త్రైమాసిక సమీక్షా సమావేశాన్ని 10.11.2026న హైదరాబాద్‌లోని ప్రజాభవన్‌లో నిర్వహించారు.

ఈ సమావేశానికి హాజరైన ప్రముఖులు:

1ల. శ్రీ భట్టి విక్రమార్క మల్లు గారు, తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ప్రణాళిక మరియు ఇంధన శాఖల మంత్రి.

2ల. శ్రీ తుమ్మల నాగేశ్వరరావు గారు, వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత మరియు జౌళి శాఖల మంత్రి.

3ల. శ్రీ సంజయ్ జాజు, ఐఏఎస్, తెలంగాణ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి.

4ల. శ్రీ సందీప్ కుమార్ సుల్తానియా, ఐఏఎస్, ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి.

5ల. శ్రీ రాహుల్ బొజ్జా, ఐఏఎస్, విపత్తుల నిర్వహణ శాఖ ముఖ్య కార్యదర్శి.

6ల. డాక్టర్ గౌరవ్ ఉప్పల్, ఐఏఎస్, ఆర్థిక మరియు ప్రణాళిక శాఖ కార్యదర్శి.

7ల. శ్రీ కె. సురేంద్ర మోహన్, ఐఏఎస్, వ్యవసాయ శాఖ కార్యదర్శి మరియు వ్యవసాయ ఉత్పత్తుల కమిషనర్ (ఏపీసీ).

8ల. శ్రీమతి మనసా గంగోత్రి కాటా, ఐఆర్ఎస్, భారత ప్రభుత్వ ఆర్థిక సేవల విభాగం డైరెక్టర్.

9ల. శ్రీ చిన్మయ్ కుమార్, రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, హైదరాబాద్ ప్రాంతీయ డైరెక్టర్.

10ల. శ్రీ బి. ఉదయ్ భాస్కర్, నాబార్డ్ చీఫ్ జనరల్ మేనేజర్.

11ల. శ్రీ నీలేష్ ద్వివేది, ఎస్‌బీఐ హైదరాబాద్ సర్కిల్ చీఫ్ జనరల్ మేనేజర్.

12ల. శ్రీ సతీష్ కుమార్, ఎస్‌బీఐ జనరల్ మేనేజర్ మరియు ఎస్ఎల్‌బీసీ తెలంగాణ కన్వీనర్.





హైదరాబాద్‌లోని జీఎస్ఐ శిక్షణ సంస్థలో మూడు ప్రధాన మౌలిక వసతులను ప్రారంభించిన కేంద్ర మంత్రి జి కిషన్ రెడ్డి

హైదరాబాద్‌లో బండ్లగూడ--నాగోల్‌లో ఉన్న జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా శిక్షణ సంస్థ (జీఎస్ఐటీఐ)లో మూడు ప్రధాన మౌలిక వసతులను కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి శ్రీ జి కిషన్ రెడ్డి, మల్కాజిగిరి పార్లమెంటు సభ్యులు శ్రీ ఈటల రాజేందర్ ఈ రోజు ప్రారంభించారు. వీటిలో అంతర్జాతీయ వసతి గృహం (నలంద, తక్షశిల), అధునాతన జియోఫిజికల్ డేటా ప్రాసెసింగ్ ల్యాబొరేటరీ, డిజిటల్ స్టూడియో ఉన్నాయి. ప్రారంభోత్సవం అనంతరం జీఎస్ఐటీఐ శిక్షణ, పరిశోధన, సామర్థ్య నిర్మాణ కార్యకలాపాలను బలోపేతం చేసేందుకు ఏర్పాటు చేసిన నూతన మౌలిక సదుపాయాలను కేంద్ర మంత్రి జి కిషన్ రెడ్డి, శ్రీ ఈటల రాజేందర్ పరిశీలించారు. అక్కడ ఏర్పాటు చేసిన సౌకర్యాలను సమీక్షించారు.సభను ఉద్దేశించి కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ప్రసంగించారు. అభివృద్ధి చెందిన దేశంగా మారే దిశగా భారత్ సాగిస్తున్న ప్రయాణంలో ఖనిజ, మైనింగ్ రంగం పోషిస్తున్న కీలకపాత్రను వివరించారు.

కాలనీల సమగ్ర అభివృద్ధే లక్ష్యం.. ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం





ఉప్పల్,నవంబర్ 10,(ప్రజా జ్యోతి): ఉప్పల్ నియోజకవర్గంలోని ప్రతి కాలనీని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే తన ప్రధాన లక్ష్యమని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి అన్నారు. ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించేందు కు ప్రత్యేక ప్రణాళికతో ముందుకు సాగుతున్నామని తెలిపారు. కాలనీల్లో సీసీ రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ, వీధి దీపాలు, తాగునీటి సరఫరా, పారిశుద్ధ్యం వంటి సమస్యల ను దశలవారీగా పరిష్కరించేం దుకు కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. ప్రజల అవసరాలను గుర్తించి, స్థానికుల సూచనలు, సలహాలకు ప్రాధాన్యతనిస్తూ అభివృద్ధి పనులు చేపడతామని స్పష్టం చేశారు రామంతాపూర్, ఉప్పల్ డివిజన్ పరిధిలో పలు అభివృద్ధి పనులకు పరమేశ్వర్ రెడ్డి రూ.3.89 కోట్ల నిధులను మంజూరు చేశారు. ఆయా కాలనీ సంక్షేమ సంఘాలకు మంగళ వారం పరమేశ్వర్ రెడ్డి నిధుల మంజూరు పత్రాలను అందజేసి మాట్లాడారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం తెలంగాణ అభివృద్ధి, ప్రజా సంక్షేమానికి పెద్దపీట వేస్తోందని పరమేశ్వర్ రెడ్డి అన్నారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తూ, పేదలు, మధ్యతరగతి కుటుంబాలు, రైతులు, మహిళలు, యువత సంక్షేమానికి ప్రభుత్వం పలు కార్యక్రమాలు చేపడుతోందని వివరించారు. రాష్ట్రంలోని నగరాలు, పట్టణాలు, గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని, ముఖ్యమంత్రి నాయకత్వంలో ఉప్పల్ నియోజకవర్గాన్ని కూడా అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు.

పిజెటిఎసెయూలో కుట్ర రాజకీయాలు

వీసీ ప్రొఫెసర్ జానయ్యపై ఆరోపణల వెనుక కుట్ర కోణం

నిజం నిగ్గు తేల్చాలని డిజిపికి ఫిర్యాదు చేసిన వీసీ ప్రొఫెసర్ ఆల్దాస్ జానయ్య

రాజేంద్రనగర్, నవంబర్ 10 (ప్రజా జ్యోతి) ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయంలో సాధారణ పరిపాలనా బదిలీని అడ్డంపెట్టుకుని తనపై నిరాధార ఆరోపణలు చేస్తున్నారని, దీని వెనుక ఉన్న కుట్రదారులపై సమగ్ర విచారణ జరపాలని వీసీ ప్రొఫెసర్ ఆల్దాస్ జానయ్య రాష్ట్ర డిజిపికి అధికారికంగా ఫిర్యాదు చేశారు.

వీసీ కార్యాలయం నుండి విడుదల చేసిన ప్రకటన ప్రకారం

గత రెండేళ్లుగా యూనివర్సిటీలో జరుగుతున్న వ్యవస్థాగత ప్రక్షాళన, సంస్కరణలను ఓర్వలేని కొన్ని శక్తులు తన ప్రతిష్టను దిగజార్చేందుకు పన్నాగం పన్నాయని ప్రొఫెసర్ జానయ్య ఆరోపించారు.నిజామాబాద్ జిల్లా రుద్రూర్‌లోని కాలేజ్ ఆఫ్ ఫుడ్ సైన్స్ అండ్ టెక్నాలజీలో 12 ఏళ్లుగా పనిచేస్తున్న మరో వ్యక్తిని హైదరాబాద్‌కు బదిలీ చేస్తూ, సదరు మహిళా అధ్యాపకురాలిని 2026 సెప్టెంబర్ 11న నిబంధనల ప్రకారం సాధారణ గ్రూప్ బదిలీ చేశారని, ఈ బదిలీని జీర్ణించుకోలేకనే ఆమె ఈ ఆరోపణలకు తెరలేపారని ఆ ప్రకటనలో పేర్కొన్నారు. నవంబర్ 7న సోమాజిగూడ ప్రెస్ క్లబ్‌లో సదరు అధ్యాపకురాలు చేసిన వ్యాఖ్యలు పూర్తిగా కల్పితమని, 2026 జనవరి నుండి జూన్ మధ్య వేధింపులు జరిగాయని ఆరోపిస్తూ 11 నెలల పాటు ఎలాంటి ఫిర్యాదు చేయకుండా మౌనంగా ఉండి, ఇప్పుడు బదిలీ తర్వాత ఆరోపణలు చేయడం ఆరోపణల డొల్లతనాన్ని తెలియజేస్తోందని వీసీ పేర్కొన్నారు.

35 ఏళ్ల కళంకం లేని వృత్తి జీవితంలో ఏనాడూ మహిళా సహోద్యోగుల పట్ల అనుచితంగా ప్రవర్తించలేదని, 64 ఏళ్ల వయస్సులో తన వ్యక్తిగత నిజాయితీని, వీసీ పదవి గౌరవాన్ని మంటగలిపేందుకు ఈ కుట్ర జరుగుతోందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

డిజిపికి వీసీ విజ్ఞప్తి

1. తనకు, సదరు అధ్యాపకురాలికి మధ్య జరిగిన వాట్సాప్ చాట్లు, కాల్ హిస్టరీలు సహా అన్ని డిజిటల్ ఆధారాలను క్షుణ్ణంగా పరిశీలించి నిష్పాక్షిక విచారణ జరపాలి.
2. ఈ కుట్ర వెనుక ఉన్న అసలు సూత్రధారుల పాత్రను బయటపెట్టాలి. సత్యం ఎప్పటికీ జయిస్తుందని, పోలీసులు వెంటనే స్పందించి సమగ్ర దర్యాప్తు జరపాలని ప్రొఫెసర్ జానయ్య తన ఫిర్యాదులో కోరారు.

సదర్ పండుగ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా

బిజెపి రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇంచార్జ్ తోకల శ్రీనివాస్ రెడ్డి

రాజేంద్రనగర్ నియోజకవర్గంలో ఘనంగా సదర్ వేడుకలు

మైలార్దేవుపల్లి, హైదర్ షాకోట్,రాజేంద్రనగర్ లో యాదవ సోదరుల ఆధ్వర్యంలో ఉత్సవాలు

పాల్గొన్న బిజెపి రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇంచార్జ్ తోకల శ్రీనివాస్ రెడ్డి





రాజేంద్రనగర్, నవంబర్ 10 (ప్రజా జ్యోతి) సదర్ పండుగ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తుందని బిజెపి రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇంచార్జ్ తోకల శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం పరిధిలోని మైలార్దేవుపల్లి, హైదర్ షాకోట్,రాజేంద్రనగర్ ప్రాంతాల్లో యాదవ సోదరుల ఆధ్వర్యంలో సోమవారం రాత్రి సదర్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక అయిన సదర్ పండుగను యాదవ బంధువులు అత్యంత ఉత్సాహంగా జరుపుకున్నారు. ఈ వేడుకల్లో తెలంగాణ రాష్ట్ర బీజేపీ కార్యవర్గ సభ్యులు, రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇంచార్జ్ తోకల శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ప్రతి ప్రాంతంలో దున్నలను అందంగా అలంకరించి, డప్పు చప్పుళ్లు, కోలాహలం నడుమ యాదవ సోదరులు సదర్ ఉత్సవాలను నిర్వహించారు. యువత పెద్ద ఎత్తున పాల్గొని సందడి చేశారు.ఈ సందర్భంగా తోకల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ సదర్ పండుగ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తుంది. యాదవ సోదరుల ఐక్యత, ఆత్మగౌరవం, సాంస్కృతిక వైభవాన్ని చాటిచెప్పే గొప్ప వేడుక సదర్ అన్నారు. తరతరాలుగా వస్తున్న ఈ సంప్రదాయాన్ని కాపాడుకుంటూ ముందు తరాలకు అందించాల్సిన బాధ్యత మనపై ఉంది అన్నారు. యాదవ సోదరులందరికీ సదర్ శుభాకాంక్షలు అని తెలిపారు.

ఈ కార్యక్రమాల్లో యాదవ సంఘం ప్రతినిధులు, స్థానిక నాయకులు, బీజేపీ కార్యకర్తలు, కాలనీ పెద్దలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

వేద పాఠశాల విద్యార్థులకు డాక్టర్ దీప్తి ఫౌండేషన్ ఆరోగ్య భరోసా

35 మంది విద్యార్థులకు ఉచిత వైద్య పరీక్షలు

-- ఆరోగ్యవంతమైన విద్యార్థులే సమాజ భవిష్యత్తుకు పునాది: డాక్టర్ దీప్తి దండమూడి

నాగారం, నవంబర్ 10 (ప్రజాజ్యోతి): సమాజంలోని అన్ని వర్గాల ప్రజలకు ఆరోగ్య సేవలను చేరువ చేయడంతో పాటు విద్యార్థుల్లో ఆరోగ్యంపై అవగాహన పెంపొందించాలనే లక్ష్యంతో డాక్టర్ దీప్తి ఫౌండేషన్ ఆధ్వర్యంలో దమ్మాయిగూడ, కుషాయిగూడ ప్రాంతంలోని వేద పాఠశాలలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలో విద్యనభ్యసిస్తున్న 35 మంది విద్యార్థులకు ప్రముఖ ప్రసూతి, స్త్రీ వైద్య నిపుణురాలు, లాపరోస్కోపిక్ శస్త్రచికిత్స నిపుణురాలు డాక్టర్ దీప్తి దండమూడి స్వయంగా ప్రాథమిక ఆరోగ్య పరీక్షలు నిర్వహించి, వారి ఆరోగ్య పరిస్థితులను పరిశీలించారు. విద్యార్థులతో ఆప్యాయంగా మాట్లాడి వారి ఆహారపు అలవాట్లు, వ్యక్తిగత పరిశుభ్రత, ఆరోగ్య సమస్యల గురించి తెలుసుకొని తగిన సూచనలు చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ దీప్తి దండమూడి మాట్లాడుతూ విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు విద్య ఎంత ముఖ్యమో ఆరోగ్యం కూడా అంతే ముఖ్యమని పేర్కొన్నారు. చిన్నతనం నుంచే పోషకాహారం తీసుకోవడం, వ్యక్తిగత పరిశుభ్రత పాటించడం, క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవడం ద్వారా అనేక అనారోగ్య సమస్యలను ముందుగానే గుర్తించవచ్చని వివరించారు. ముఖ్యంగా సంప్రదాయ వేద విద్యను అభ్యసిస్తున్న విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణకు ప్రత్యేక శ్రద్ధ అవసరమని తెలిపారు. ప్రతి విద్యాసంస్థ విద్యార్థుల శారీరక, మానసిక ఆరోగ్యానికి ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. వైద్య సేవలు కేవలం ఆసుపత్రులకే పరిమితం కాకుండా సమాజంలోని ప్రతి ఒక్కరికీ అందుబాటులో ఉండాలనే సంకల్పంతో డాక్టర్ దీప్తి ఫౌండేషన్ సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆర్థిక పరిస్థితులతో సంబంధం లేకుండా అవసరమైన వారికి వైద్య సేవలు అందించడం సామాజిక బాధ్యతగా భావిస్తున్నామని పేర్కొన్నారు. ఆరోగ్య పరిరక్షణపై అవగాహన కల్పించడం ద్వారా ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి తోడ్పడవచ్చని అన్నారు.ప్రజల్లో ఆరోగ్య చైతన్యాన్ని పెంపొందించేందుకు ఇటువంటి ఉచిత వైద్య శిబిరాలు ఎంతగానో ఉపయోగపడతాయని, భవిష్యత్తులోనూ డాక్టర్ దీప్తి ఫౌండేషన్ ఆధ్వర్యంలో అవసరమైన ప్రాంతాల్లో ఉచిత వైద్య శిబిరాలు, ఆరోగ్య అవగాహన కార్యక్రమాలు కొనసాగించనున్నట్లు డాక్టర్ దీప్తి దండమూడి తెలిపారు. సమాజ సేవలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని, ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి సమష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు.



యంగ్ ఇండియా పోలీస్ స్కూల్‌కు రూ.50 లక్షల విరాళం

దాతలు ముందుకు రావడం సంతోషం: డిజిపి సి. వి. ఆనంద్

పోలీసు కుటుంబాల పిల్లల విద్యాభివృద్ధికి చేయూత: ఆప్టిమస్ గ్రూప్ ఛైర్మన్ డి. శ్రీనివాసరెడ్డి

శేరిలింగంపల్లి,నవంబర్ 10 (ప్రజాజ్యోతి): యంగ్ ఇండియా పోలీస్ స్కూల్‌లో విద్యా మౌలిక వసతుల అభివృద్ధికి ఆప్టిమస్ గ్రూప్ ఛైర్మన్, మేనేజింగ్ పార్ట్‌నర్ డాక్టర్ డి. శ్రీనివాసరెడ్డి రూ.50 లక్షల విరాళం అందించారు. మంగళవారం మైండ్ స్పేస్ లోని పెరెల్ క్లబ్ లో నిర్వహించిన ఓపెన్ హౌస్ సమావేశంలో డీజీపీ సీవీ ఆనంద్‌కు విరాళం చెక్కును అందజేశారు. ఈ నిధులను పాఠశాలలో తరగతి గదులు, సైన్స్, టెక్నాలజీ ప్రయోగశాలలు, గ్రంథాలయం, క్రీడా వసతులు, డిజిటల్ విద్యా సదుపాయాల అభివృద్ధికి వినియోగించనున్నారు.పోలీసు సిబ్బంది పిల్లలతోపాటు సాధారణ ప్రజల కుటుంబాలకు చెందిన పిల్లలకు సైతం సమాన ప్రాతిపదికన నాణ్యమైన విద్యను అందించడమే ఈ పాఠశాల లక్ష్యం.విరాళం అందించిన డాక్టర్ శ్రీనివాసరెడ్డిని డీజీపీ సీవీ ఆనంద్ ఈ సందర్భంగా అభినందించారు.యంగ్ ఇండియా పోలీస్ స్కూల్‌లో అత్యుత్తమ విద్యా ప్రమాణాలు నెలకొల్పేందుకు పారిశ్రామిక, వాణిజ్య సంస్థలు, దాతలు ముందుకొచ్చి సహకారం అందించాలని ఆయన సూచించారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యతోపాటు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, క్రీడలు,ఇతర రంగాల్లోనూ మెరుగైన అవకాశాలు కల్పించేలా పాఠశాలను అభివృద్ధి చేయాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా డాక్టర్ శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ.. పోలీసులంటే తనకు ఎంతో గౌరవమని, సమాజ భద్రత కోసం వారు అందిస్తున్న సేవలు ప్రశంసనీయమని అన్నారు. పోలీసు కుటుంబాల పిల్లల విద్యాభివృద్ధికి తన వంతు సహకారం అందించాలనే ఉద్దేశంతో విరాళం ఇచ్చినట్లు తెలిపారు. విద్య ద్వారా సమాజంలో సానుకూల మార్పు తీసుకురావడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సైబరాబాద్ పోలీస్ కమిషనర్ రమేష్, సైబరాబాద్ మున్సిపల్ కమిషనర్ సృజన, ఎస్ఎస్సీ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ సభ్యులు, ఐటీ రంగానికి చెందిన సంస్థలు,ఆర్టీసీ, ఇతర సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.



గురుకుల హాస్టల్‌లో ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి ఆకస్మిక తనిఖీ



ఎల్బీనగర్, నవంబరు 10 (ప్రజా జ్యోతి) గడ్డిఅన్నారం డివిజన్‌లోని జెడ్పీ కార్యాలయం వెనుక ఉన్న గురుకుల హాస్టల్‌ను ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులకు కల్పిస్తున్న వసతి, భోజనం, తాగునీరు, పారిశుద్ధ్య సదుపాయాలను పరిశీలించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. హాస్టల్‌లో తీవ్ర నీటి సమస్య ఉందని, 3, 4 అంతస్తులకు విద్యార్థులే నీటిని తీసుకెళ్లాల్సి వస్తోందని గుర్తించారు. అలాగే 60 మూత్రశాలలకు కేవలం 8 మాత్రమే వినియోగంలో ఉండటంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. మిగిలిన వాటికి వెంటనే మరమ్మతులు చేపట్టి అందుబాటులోకి తేవాలని అధికారులను ఆదేశించారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం, స్వచ్ఛమైన తాగునీరు, మెరుగైన వసతులు కల్పించడంలో నిర్లక్ష్యం వహించరాదని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ భవాని ప్రవీణ్‌కుమార్, రమేష్ ముదిరాజ్, బిచినేపల్లి వెంకటేశ్వరరావు, శ్రీశైలం యాదవ్, రమణారెడ్డి, గండి సన్నియాదవ్, కొత్త రవీందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సమ్మె బాట పట్టనున్న ఆశా వర్కర్లు

సమస్యలు పరిష్కరించాలని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో వినతి



తాండూరు నవంబర్ 10 ప్రజా జ్యోతి :- తాండూరు సబ్ డివిజన్ పరిధిలో విధులు నిర్వర్తిస్తున్న ఆశా వర్కర్ల న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని కోరుతూ వచ్చే నెల 15 నుండి సీఐటీయూ, ఆశ వర్కర్ల యూనియన్ ఆధ్వర్యంలో సమ్మె బాట పట్టనున్నట్లు ఒక ప్రకటనలో వెల్లడించింది. ఈ సందర్భంగా సిఐటీయు జిల్లా కార్యదర్శి శ్రీనివాస్ మాట్లాడు తూ ఆశ వర్కర్లకు కనీస వేతనం రూ.18,000 చెల్లించాలని అలాగే ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేస్తూ 2026 డిసెంబర్ 15వ తేదీ నుంచి రాష్ట్రవ్యాప్తంగా ఆశా వర్కర్లు నిరవధిక సమ్మెలో పాల్గొననున్నట్లు తెలుపుతూ తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) ఆధ్వర్యంలో తాండూర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వినతి పత్రం సమర్పించడం జరిగిందన్నారు. ఆశా వర్కర్లతో ప్రభుత్వం వెట్టిచాకిరీ చేయించుకుంటూ కనీస వేతనాలు, ఉద్యోగ భద్రత, సామాజిక భద్రత కల్పించడంలో పూర్తిగా నిర్లక్ష్యం చేస్తోందని విమర్శించారు. ఆశా వర్కర్లకు న్యాయం జరిగే వరకు పోరాటం కొనసాగి స్తామని హెచ్చరిం చారు. వచ్చేనెల డిసెంబర్ 15 వరుకు సమస్యలు పరిష్కరించకపోతే నిరవధికంగ సమ్మె చేయను న్నట్లు చెప్పారు. ఆశా వర్కర్లకు ఫిక్స్‌డ్ వేతనం నెలకు రూ.18వేలు, పిఎఫ్,ఈఎస్ఐ కల్పించి ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు.ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి పి అనూష, ఆశ వర్కర్స్ అరుణ,యాదమ్మ, మల్లీశ్వరి,రేణుక, తుల్జమ్మ,విమల, మంజుల,ఇందిరా,పుష్ప ప్రమీల, నాగమణి, నరసమ్మ రాధా తదితరులు పాల్గొన్నారు

పారిశుద్ధ్య కార్మికులను గౌరవించడం ప్రతి ఒక్కరి బాధ్యత

ఎంఎంటీఎస్ రిటైర్డ్ డిప్యూటీ జనరల్ మేనేజర్ పి. కోటేశ్వర్ రావు

దీపావళి, జన్మదినం సందర్భంగా కార్మికులకు చీరల పంపిణీ, అన్నదానం



బోయిన్ పల్లి, నవంబర్ 10 (ప్రజా జ్యోతి): పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచడంలో పారిశుద్ధ్య కార్మికుల పాత్ర ఎంతో కీలకమని, ఎండ, వాన, చలిని సైతం లెక్కచేయకుండా ప్రజల ఆరోగ్యం, పరిసరాల పరిశుభ్రత కోసం నిరంతరం శ్రమిస్తున్న వారి సేవలను గుర్తించి గౌరవించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని ఎంఎంటీఎస్ రిటైర్డ్ డిప్యూటీ జనరల్ మేనేజర్ పి. కోటేశ్వర్ రావు అన్నారు.దీపావళి పర్వదినాన్ని, తన జన్మదినాన్ని పురస్కరించుకుని కంటోన్మెంట్ బోర్డు పరిధిలో విధులు నిర్వహిస్తున్న పారిశుద్ధ్య కార్మికులకు ఆయన చీరలు, దుస్తులు పంపిణీ చేయడంతో పాటు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపన ప్రతాప్ పాల్గొని కార్మికులకు చీరలు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా జంపన ప్రతాప్ మాట్లాడుతూ ప్రజలకు ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించేందుకు పారిశుద్ధ్య కార్మికులు అందిస్తున్న సేవలు అభినందనీయమని కొనియాడారు. విధి నిర్వహణలో ఎన్నో ఇబ్బందులను ఎదుర్కొంటూ సమాజానికి సేవ చేస్తున్న కార్మికులను గౌరవించడం ఎంతో సంతోషకరమని అన్నారు. పుట్టినరోజు వేడుకలను సేవా కార్యక్రమాల ద్వారా జరుపుకోవడం ఆదర్శనీయమని పి. కోటేశ్వర్ రావును అభినందించారు.ఈ కార్యక్రమంలో అరుణకుమారి, గాయత్రి, పారిశుద్ధ్య కార్మికులు తదితరులు పాల్గొన్నారు.



హైదరాబాద్‌లోని జీఎస్ఐ శిక్షణ సంస్థలో మూడు ప్రధాన మౌలిక వసతులను ప్రారంభించిన కేంద్ర మంత్రి జీ కిషన్ రెడ్డి





హైదరాబాద్‌లో బండ్లగూడ--నాగోల్‌లో ఉన్న జియాలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా శిక్షణ సంస్థ (జీఎస్ఐటీఐ)లో మూడు ప్రధాన మౌలిక వసతులను కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి శ్రీ జీ కిషన్ రెడ్డి, మల్కాజిగిరి పార్లమెంటు సభ్యులు శ్రీ ఈటల రాజేందర్ ఈ రోజు ప్రారంభించారు. వీటిలో అంతర్జాతీయ వసతి గృహం (నలంద, తక్షశిల), అధునాతన జియోఫిజికల్ డేటా ప్రాసెసింగ్ ల్యాబొరేటరీ, డిజిటల్ స్టూడియో ఉన్నాయి.

ప్రారంభోత్సవం అనంతరం జీఎస్ఐటీఐ శిక్షణ, పరిశోధన, సామర్థ్య నిర్మాణ కార్యకలాపాలను బలోపేతం చేసేందుకు ఏర్పాటు చేసిన నూతన మౌలిక సదుపాయాలను కేంద్ర మంత్రి జీ కిషన్ రెడ్డి, శ్రీ ఈటల రాజేందర్ పరిశీలించారు. అక్కడ ఏర్పాటు చేసిన సౌకర్యాలను సమీక్షించారు.సభను ఉద్దేశించి కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ప్రసంగించారు. అభివృద్ధి చెందిన దేశంగా మారే దిశగా భారత్ సాగిస్తున్న ప్రయాణంలో ఖనిజ, మైనింగ్ రంగం పోషిస్తున్న కీలకపాత్రను వివరించారు. 176 ఏళ్ల జీఎస్ఐ వారసత్వం గురించి, దేశవ్యాప్తంగా భూగర్భ సర్వేలకు ఈ సంస్థ అందించిన గణనీయమైన సహకారం గురించి తెలియజేశారు. జాతీయ కీలక ఖనిజ మిషన్ కార్యక్రమానికి ఉన్న ప్రాముఖ్యాన్ని ఆయన వివరించారు. అలాగే భారత దేశ ఖనిజ భద్రతను బలోపేతం చేయడానికి, ఇతర దేశాలపై ఆధారపడటాన్ని తగ్గించడానికి కీలకమైన ఖనిజాలు, అరుదైన మూలకాల అన్వేషణను వేగవంతం చేయాలని పిలుపునిచ్చారు. ముఖ్యంగా కీలకమైన ఖనిజ నిక్షేపాలు ఉండే అవకాశం ఉన్న ప్రాంతాల్లో అన్వేషణను మరింత వేగవంతం చేయాలని జీఎస్ఐను కోరారు. అలాగే అన్వేషణ కార్యకలాపాలను వేగవంతం చేయడానికి, ఖనిజ బ్లాకులను సకాలంలో సిద్ధం చేయడానికి, వేలం జరిగేలా చూడటానికి ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయాలని పిలుపునిచ్చారు. రాజస్థాన్‌లోని సివానా రింగ్ కాంప్లెక్స్ (ఎస్ఆర్‌సీ)తో పాటు దేశంలో వివిధ ప్రాంతాల్లో కొనసాగుతున్న అన్వేషణ ప్రయత్నాల గురించి ప్రస్తావించారు. అరుదైన భార మూలకాలు, ఇతర కీలకమైన ఖనిజాల అన్వేషణను బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు.జీఎస్ఐ అన్వేషణ, పరిశోధన సామర్థ్యాలను విస్తరించడంలో అధునాతన సాంకేతిక పరిజ్ఞానాలను స్వీకరించడం, సంస్థాగత సంస్కరణలు చేపట్టడం, అంతర్జాతీయ సహకారాన్ని బలోపేతం చేయడానికి ఉన్న ప్రాధాన్యాన్ని కూడా శ్రీ కిషన్ రెడ్డి స్పష్టం చేశారు. జాతీయ, అంతర్జాతీయ విశ్వవిద్యాలయాలు, విద్యాసంస్థలతో సహకారాన్ని బలోపేతం చేయాల్సిన, అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా శిక్షణా వసతులను మెరుగుపరచాల్సిన అవసరం గురించి కూడా వివరించారు. దేశంలోని జియోసైంటిఫిక్ వనరులను విస్తృతంగా వినియోగంలోకి తీసుకువచ్చేలా జియోలాజికల్ సమాచారాన్ని, డేటాను బహిరంగ వేదికల ద్వారా ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని జీఎస్ఐకు సూచించారు. భారతదేశ ఇంధన అవసరాలను తెలియజేస్తూ.. ఇంధన భద్రతను అందించడంలో తగినంత బొగ్గు ఉత్పత్తిని కొనసాగించడానికి ఉన్న ప్రాధాన్యం గురించి కేంద్ర మంత్రి వివరించారు. దేశ విద్యుత్ అవసరాలను తీర్చడంలో బొగ్గు ఆధారిత థర్మల్ విద్యుత్ కీలక పాత్ర పోషిస్తుందని ఆయన అన్నారు.వికసిత్ భారత్ లక్ష్యాన్ని సాధించడంలో శాస్త్రీయ పరిశోధన, సాంకేతిక పురోగతికి ఉన్న ప్రాధాన్యాన్ని పార్లమెంటు సభ్యులు శ్రీ ఈటల రాజేందర్ వివరించారు. అధునాతన సాంకేతిక పరిజ్ఞానాలు, సెమీకండక్టర్ పరిశ్రమలు, పరిశోధనలే ప్రపంచాభివృద్ధిని ముందుకు నడిపిస్తున్నాయన్నారు. ప్రపంచ స్థాయిలో పోటీ పడేలా దేశాన్ని బలోపేతం చేయడానికి ఖనిజ వనరులను సమర్థంగా అన్వేషించి, వినియోగించుకోవడంతో పాటు, అధునాతన సాంకేతిక పరిజ్ఞానాలను స్వీకరించడం అవసరమని చెప్పారు. హైదరాబాద్ జీఎస్ఐటీఐ అందిస్తున్న సేవలను ప్రశంసించారు. శాస్త్రవేత్తలు, పరిశోధకులు, అధ్యాపకులు తమ పరిశోధనా కార్యకలాపాలను ముమ్మరం చేసి జాతీయ అభివృద్ధికి దోహదపడాలని ఆయన ప్రోత్సహించారు.

ఈ కార్యక్రమంలో జియాలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా డైరెక్టర్ జనరల్ శ్రీ దినేశ్ వీ గన్వీర్, గనుల మంత్రిత్వశాఖ సంయుక్త కార్యదర్శి శ్రీమతి ఫరీదా ఎం నాయక్, గనుల మంత్రిత్వశాఖ, జీఎస్ఐ, జీఎస్ఐటీఐకు చెందిన ఉన్నతాధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

మూడు సరికొత్త సౌకర్యాల గురించి:


1. అంతర్జాతీయ వసతి గృహం (నలంద, తక్షశిల): జీఎస్ఐ అందించిన రూ. 4.27 కోట్ల నిధులతో దీనిని ఏర్పాటు చేశారు. దీనిలో భోజనశాల, రిక్రియేషన్ వసతులు, వ్యాయామశాల, మినీ-లైబ్రరీ, లాండ్రీ లాంటి ఆధునిక సదుపాయాలతో పాటు పూర్తి స్థాయిలో ఫర్నీచర్ ఏర్పాటు చేసిన 32 సూట్లు ఉన్నాయి. విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ (ఎంఈఏ) సూచనల ప్రకారం దీనిని అభివృద్ధి చేశారు. ఇది అంతర్జాతీయ శిక్షణార్థులకు సౌకర్యవంతమైన బసను కల్పించడంతో పాటు వృత్తిపరమైన సంబంధాలను, సాంస్కృతిక వినిమయాన్ని, అంతర్జాతీయ సహకారాలను పెంపొందించడానికి తోడ్పడుతుంది.

2. అధునాతన జియోఫిజికల్ డేటా ప్రాసెసింగ్ ల్యాబరేటరీ: జాతీయ ఖనిజ అన్వేషణ, అభివృద్ధి ట్రస్టు (ఎన్ఎంఈడీటీ), జీఎస్ఐ సమకూర్చిన రూ.4.55 కోట్ల నిధులతో ఈ ప్రయోగశాలను ఏర్పాటు చేశారు. దీనిలో 25 అత్యాధునిక కంప్యూటర్లు, ఆధునిక సాఫ్ట్‌వేర్ ఉన్నాయి. వీటిని ఖనిజాన్వేషణలో సామర్థ్యాన్ని బలోపేతం చేసేలా అధునాతన జియోఫిజికల్ డేటా ప్రాసెసింగ్, మోడలింగ్, ఇన్వర్షన్, సమాచార విశ్లేషణకు ఉపయోగిస్తారు.

3. డిజిటల్ స్టూడియో: సామర్థ్య నిర్మాణ కమిషన్ (సీబీసీ), జీఎస్ఐ అందించిన రూ.30 లక్షల వ్యయంతో ఈ స్టూడియోను ఏర్పాటు చేశారు. మిషన్ కర్మయోగికి అనుగుణంగా ఐజీవోటీ కర్మయోగి పోర్టల్ కోసం వీడియో పాఠాలు, పాడ్‌క్యాస్టులు, వెబినార్లతో సహా నాణ్యమైన డిజిటల్ లెర్నింగ్ వనరులను రూపొందించడానికి ఈ స్టూడియో వీలు కల్పిస్తుంది.

కొత్తగా ప్రారంభించిన ఈ సౌకర్యాలు సంస్థాగత మౌలిక సదుపాయాలను బలోపేతం చేయడానికి, అంతర్జాతీయ సహకారాన్ని ప్రోత్సహించడానికి, అధునాతన భూ వైజ్ఞానిక శిక్షణ, అంతర్జాతీయ సహకారం, డిజిటల్ లెర్నింగ్ సామర్థ్యాలను సులభతరం చేయడానికి గణనీయంగా దోహదపడతాయని భావిస్తున్నారు.

విద్యా విప్లవానికి బాటలు వేసిన మేధావి స్వతంత్ర భారత తొలి విద్యామంత్రి అబుల్ కలాం ఆజాద్





పరిగి, నవంబర్ 10 (ప్రజాజ్యోతి):అబుల్ కలాం ఆజాద్ జన్మదినం నవంబర్ 11 సందర్భంగా ఆయనకు నివాళులర్పిస్తూ ప్రత్యేక కవిత

అక్షర వెలుగుల సమర యోధుడు
అక్షర దీపం వెలిగించిన దాత
విద్యారంగానికి దివ్య ప్రధాత
సాంకేతిక విద్యకు పునాదివేసి ఐఐటి లో ప్రగతి నిలిపి..... అక్షర తిమిరాన్ని తరిమివేసి
విజ్ఞాన తోటను ఉపయోగించిన విద్యావేత్త
యు జి సి ఆధ్యుడు
బ్రిటిష్ చట్టాలకు నిరసనగా సహాయ నిరాకరణ ఉద్యమం మహాత్మా గాంధీ ఆశలకు ఆదర్శాలకు అనుగుణంగా
స్వాతంత్ర ఉద్యమంలో పాల్గొన్న
స్వాతంత్ర సమరాన సమరయోధుడు
భారత దేశ మొదటి విద్యా శాఖ మంత్రిగా విద్యా విప్లవానికి బాటలు వేసిన మేధావి
అబుల్ కలాం ఆజాద్.....
బహు భాషా కోవిదుడు
కవి, రచయిత తత్వవేత్త , వక్త అరబిక్, ఉర్దూ ,పారశీకం, హిందీ, ఆంగ్లం, బెంగాలీ తదితర భాషల్లో విశేష ప్రావీణ్యం
సంపాదించిన మేధావి
కుల మతాల కన్నా దేశమే మిన్న అని చాటిన
అఖండ భారత ఐక్యత రూపం
సమతా మమతల సందేశమిచ్చిన
మహాత్ముడు భారతరత్న
మౌలానా అబుల్ కలాం ఆజాద్
ఆశయాలు సాధించడమే ఆయనకు ఘనమైన నివాళి.

రచన...
ఎండి ఉస్మాన్ అలీ
ప్రధానోపాధ్యాయులు
బహుజన రచయితల సాహిత్య అకాడమీ ఏపీజే అబ్దుల్ కలాం నేషనల్ అవార్డు గ్రహీత

కరువు సాయంను వెంటనే ప్రకటించాలి



సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వి ఎస్ బోస్ డిమాండ్

కుత్బుల్లాపూర్ నవంబర్ 10(ప్రజా జ్యోతి) సిపిఐ తెలంగాణ రాష్ట్ర సమితి పిలుపు మేరకు నేడు భారత కమ్యూనిస్టు పార్టీ మేడ్చల్ జిల్లా సమితి ఆధ్వర్యంలో కరువు వల్ల ఉపాధి కోల్పోతున్న మరియు పంట నష్టం తో ఇబ్బంది పడే రైతులను కార్మికులను ఆదుకోవాలనే డిమాండ్ తో నేడు మేడ్చల్ జిల్లా కలెక్టరేట్ ఎదురుగా ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వి ఎస్ బోస్ పాల్గొని మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మేడ్చల్ జిల్లాలోని ఐదు మండలాలను కరువు ప్రాంతంగా ప్రకటించకపోవడం వల్ల అక్కడి రైతులు తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉంది కాబట్టి వెంటనే జిల్లా వ్యాప్తంగా ఉన్నటువంటి 15 మండలాలను కరువు మండలాలుగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా కరువు వల్ల ఉపాధి కోల్పోయే పట్టణ ప్రాంత కార్మికులకు విభిజి రాంజీ ద్వారా ఉపాధి హామీని కల్పించాలని ,ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా 14 రకాల నిత్యవసర వస్తువులను ప్రజలకు ఉచితంగా అందించాలని, పంట నష్టపోయే రైతులకు కుటుంబానికి 50వేల రూపాయలు తక్షణ సహాయాన్ని ప్రకటించాలని, మంచినీటికి కొరత లేకుండా ఇప్పటి నుండే తగిన చర్యలు తీసుకోవాలని, విద్యుత్తు నిరంతరాయంగా అందించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం అఖిల పక్షాన్ని పిలిచి తీసుకున్నటువంటి అభిప్రాయాలను తక్షణమే అమలు పరచాలని కేవలం సమావేశాలు నిర్వహించి ప్రకటనలకు పరిమితం కాకుండా చేతల్లో చూపాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రానున్న రోజుల్లో రాష్ట్రవ్యాప్తంగా ప్రజల్ని కూడగట్టి పెద్ద ఎత్తున పోరాటాన్ని నిర్వహిస్తామని హెచ్చరించారు.ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి ఉమామహేష్ మాట్లాడుతూ ఎల్ నినో అనే కరువు వల్ల నష్టపోతున్నది పేద, మధ్య తరగతి వరకు ప్రజలేనని కానీ దానికి ప్రధాన కారణం పర్యావరణ కాలుష్యం అని ఆ పర్యావరణ కాలుష్యానికి మైనింగ్ మరియు అడవుల నరికివేత వల్లే నని అన్నారు. అడవులను నరికివేసి, మైనింగ్ చేసే పెట్టుబడిదారులు అధిక లాభాలు అర్జిస్తూ పర్యావరణ కాలుష్యానికి కారణమై పేద ప్రజలకు నష్టం చేకూరుస్తున్నారని కావున కేంద్ర ప్రభుత్వం పర్యావరణ కాలుష్య కారకులైనటువంటి పెట్టుబడిదారీ వర్గాలపై పన్నులను పెంచి, పేద ప్రజలపై ఉన్న పన్నును తగ్గించాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం నీటి లభ్యత లేని రాష్ట్రాలకు మిగులు ఉన్న రాష్ట్రాల నుండి మంచినీటిని సరఫరా చేసి ప్రజలను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం కూడా తక్షణ ప్యాకేజీని ప్రకటించి ప్రజలలో మనోధైర్యాన్ని నింపి వారి సమస్యలను పరిష్కరించాల్సిన బాధ్యత ప్రధానంగా కేంద్ర ప్రభుత్వం పైనే ఉన్నదని అన్నారు. ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా నిత్యవసర వస్తువులను అందించాలని బ్లాక్ మార్కెట్ కి కారణమైనటువంటి నూతన వ్యవసాయ చట్టాలను రద్దుచేసి రైతాంగానికి ఉపయోగపడేలా చట్టాలను చేయాలని పట్టణ ప్రాంత ప్రజలకు కూడా ఉపాధి హామీ ద్వారా ఉద్యోగ భద్రతను కల్పించాలని డిమాండ్ చేశారు ఈ కరువును రాష్ట్ర ప్రభుత్వముల పై వదలకుండా కేంద్రమే బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. అనంతరం జిల్లా డిప్యూటీ కలెక్టర్ విజయేందర్ రెడ్డి వినతి పత్రం ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా ప్రజానాట్యమండలి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో చైతన్య గీతాలను ఆలపించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు డిజి సాయిల్ గౌడ్, కే ఏసురత్నం ,కే ధర్మేంద్ర మరియు ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పుట్టా లక్ష్మణ్, జిల్లా కార్యదర్శి అన్వర్,జిల్లా కార్యవర్గ సభ్యులు లక్ష్మి, రచ్చ కిషన్, కృష్ణ, సత్యప్రసాద్ ,వి శ్రీనివాస్, నిమ్మల నరసింహులు మహిళా సమైక్య అధ్యక్ష కార్యదర్శులు హైమావతి ,మాధవి జిల్లా కౌన్సిల్ సభ్యులు నరేంద్ర ప్రసాద్, అమరావతి బాబు, యాదగిరి ,దశరథ్, కాసర్ల నాగరాజు, బాపిరాజు , ఈశ్వర్, రాములు గౌడ్, ప్రజానాట్యమండలి అధ్యక్ష కార్యదర్శులు ప్రమీల, వి వెంకటాచారి గౌరవ అధ్యక్షులు ప్రవీణ్ మహిళా సమైక్య నాయకురాలు గిరిజ, మహాలక్ష్మి లతా, నర్సమ్మ, సువర్ణ, కవిత, అనసూయ, జిల్లా పార్టీ నాయకులు వెంకటేష్, బాలరాజు, బాపిరాజు, నాగరాజు, ఇస్తారి, మహేష్, చంద్రయ్య, సత్యనారాయణ, బాబు,సదానందం, అజీమ్, కృష్ణ, నర్సయ్య లతో పాటు వందలాది మంది కార్యకర్తలు హాజరయ్యారు.



కైతలాపూర్ యాదవ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సదర్ సమ్మేళనం

బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి.



కుత్బుల్లాపూర్ నవంబర్ 10(ప్రజా జ్యోతి) కైతలాపూర్ చౌరస్తా లోని యాదవ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన సదర్ సమ్మేళనానికి ముఖ్య అతిథులుగా హాజరైన బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి.. ఈ కార్యక్రమంలో యాదవ సోదరులు ఘనంగా సదర్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది.. అనంతరం రవికి సత్కరించి ఘనంగా స్వాగతం పలికారు ఈ కార్యక్రమంలో తదితరులు యాదవ సంఘం సోదరులు స్థానిక ప్రజలు పాల్గొన్నారు...

కుత్బుల్లాపూర్ అభివృద్ధికి మరో ముందడుగు.. రూ.60 లక్షలతో సీసీ రోడ్ల నిర్మాణానికి శ్రీకారం

కుత్బుల్లాపూర్ నవంబర్ 10(ప్రజా జ్యోతి)



గాజులరామారం: కుత్బుల్లాపూర్ నియోజకవర్గ అభివృద్ధిలో భాగంగా గాజులరామారం డివిజన్ పరిధిలోని హెచ్ఏఎల్ కాలనీలో రూ.60 లక్షల వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్ల నిర్మాణ పనులకు మాజీ శాసనసభ్యులు, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ శంకుస్థాపన చేశారు హెచ్ఏఎల్ ఈస్ట్, హెచ్ఏఎల్ వెస్ట్ కాలనీలలో అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణంతో పాటు హెచ్ఏఎల్ కాలనీ నుంచి ఆదర్శ్ నగర్ వరకు లింక్ రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన నిర్వహించారు.ఈ సందర్భంగా శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ.. ఇంత పెద్ద మొత్తంలో నిధులు మంజూరు కావడానికి కృషి చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరియు జిల్లా ఇన్‌చార్జి మంత్రి శ్రీధర్ బాబు , సైబరాబాద్ మున్సిపల్ కమిషనర్ డాక్టర్ జి. సృజన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.గత బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గం అభివృద్ధికి ఆమడ దూరంలో నిలిచిందని, కనీసం సీసీ రోడ్ల నిర్మాణం చేపట్టకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని విమర్శించారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు నేటికీ ప్రజల గుండెల్లో నిలిచిపోయాయని పేర్కొన్నారు.ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నియోజకవర్గవ్యాప్తంగా అభివృద్ధి పనులకు పెద్దపీట వేస్తూ, ఇప్పటివరకు సుమారు రూ.30 కోట్ల వ్యయంతో సీసీ రోడ్ల నిర్మాణ పనులు చేపట్టినట్లు తెలిపారు. ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించడమే తమ లక్ష్యమని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కేకేఎం ట్రస్ట్ అధినేత డడీసీసీ ఉపాధ్యక్షులు కూన శ్రీనివాస్ గౌడ్ పాటు హెచ్ఏఎల్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు ఆంజనేయులు,వేణుగోపాల్ రెడ్డి, జగన్ గౌడ్, అలీ భాయ్, యాదగిరి, జేబీఎస్ మూర్తి, వేణు ప్రసాద్, వెంకటసుబ్బయ్య, రాంబాబు మరియు స్థానిక డివిజన్ అధ్యక్షుడు ఆంజనేయులు ముదిరాజ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు బుచ్చిరెడ్డి , ఇంద్ర సేన రెడ్డి, కూన రాఘవేంద్ర గౌడ్,యం సాగర్, సుజిత్ రెడ్డి తదితరుల తో పాటు కాలనీ వాసులు పాల్గొన్నారు.

ఇబ్రహీంపట్నం నియోజకవర్గ యువతీయువకులకు సువర్ణావకాశం...

ఈ నెల 15న మల్‌రెడ్డి యువశక్తి నేతృత్వంలో 'జాబ్ మేళా'...

ఆదిభట్ల, కొంగరకలాన్ ప్రాంతాల్లోని మల్టీనేషనల్ కంపెనీల్లో ఉద్యోగావకాశాలు...

నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని స్నేహాఅభిషేక్‌రెడ్డి పిలుపు...



ఇబ్రహీంపట్నం నవంబర్ 10 ప్రజాజ్యోతి: నియోజకవర్గంలోని యువతీయువకులకు 'మల్‌రెడ్డి యువశక్తి' సువర్ణావకాశం కల్పిస్తోంది. నిరుద్యోగులకు ఉద్యోగావకాశాలు కల్పించాలనే లక్ష్యంతో ఈ నెల 15న జాబ్ మేళా నిర్వహిస్తున్నారు. ఈ ఆదివారం ఇబ్రహీంపట్నంలోని ప్రజాభవన్ (ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం)లో ఉదయం 10 గంటల నుంచి ఈ జాబ్ మేళా ప్రారంభం కానుంది. ఆదిభట్ల, కొంగరకలాన్ ప్రాంతాల్లో గల ప్రముఖ మల్టీనేషనల్ కంపెనీల్లో ఉద్యోగ నియామకాల కోసం ఈ జాబ్ మేళా ఏర్పాటు చేస్తున్నారు. పదో తరగతి, ఇంటర్మీడియట్, డిగ్రీతో పాటు వివిధ టెక్నికల్ కోర్సులు పూర్తి చేసిన అభ్యర్థులు ఈ జాబ్‌మేళా ద్వారా ఉద్యోగాలకు దరఖాస్తు చేసుకునే అవకాశం ఉంటుంది. ఇబ్రహీంపట్నం ప్రాంతం పారిశ్రామికంగా అభివృద్ధి చెందుతున్న తరుణంలో స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు కల్పించే లక్ష్యంతో శాసనసభ్యులు మల్‌రెడ్డి రంగారెడ్డి ప్రత్యేక కృషితో ఈ జాబ్‌మేళా నిర్వహిస్తున్నట్లు 'మల్‌రెడ్డి యువశక్తి' కోఆర్డినేటర్ స్నేహాఅభిషేక్‌రెడ్డి తెలిపారు. అర్హత కలిగిన నిరుద్యోగ యువతీయువకులు ఈ నెల 15న విద్యార్హత, ఇతర గుర్తింపు ధ్రువపత్రాలతో ప్రజాభవన్‌కు హాజరై, జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలని వారు పిలుపునిచ్చారు.

భరోసా సెంటర్ ను ప్రారంభించిన పిఎసి చైర్మన్ గాంధీ

రాష్ట్ర డిజిపి సివి ఆనంద్, సిపి డాక్టర్ ఎం రమేష్, మునిసిపల్ కమిషనర్ జి సృజన





శేరిలింగంపల్లి, నవంబర్ 10 (ప్రజాజ్యోతి): గచ్చిబౌలి లోని సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ ప్రాంగణంలో నూతనంగా ఏర్పాటు చేసిన భరోసా సెంటర్ ను రాష్ట్ర డిజిపి సివి.అనంద్,సైబరాబాద్ కమిషనరేట్ సిపి డాక్టర్ రమేష్, సీఎంసి కమిషనర్ సృజన తో కలిసి పాల్గొని ప్రారంభించిన పిఎసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ.ఈ సందర్భంగా పిఎసి చైర్మన్ గాంధీ మాట్లాడుతూ... మహిళలు, చిన్నారుల రక్షణ కోసం ఏర్పాటు చేసిన భరోసా కేంద్రం ను ఏర్పాటు చేసుకోవడం చాలా సంతోషకరమైన విషయం అని,ఎంతో మంది మహిళలకు,చిన్నారుల రక్షణ కొరకు ఉపయోగపడుతుంది అని,పోలీసు ల సేవలు అమోఘం అని,శాంతి భద్రతలు కాపాడటంతో పాటు వారికి రక్షణ గా నిలబడుతూ వారికి న్యాయం అందేలా భరోసా చేయూత నిస్తుంది అని పిఎసి చైర్మన్ గాంధీ తెలియచేశారు. ముఖ్యంగా మైనర్ బాలికలు సాధారణ పోలీస్ స్టేషన్లు లేదా బహిరంగ కోర్టు ప్రాంగణాలకు వెళ్లినప్పుడు భయాందోళనలతో జరిగిన విషయాన్ని చెప్పలేకపోతారని గుర్తుచేశారు. అటువంటి వారి కోసం భరోసా కేంద్రాల్లో ప్రత్యేక నిపుణులతో కౌన్సెలింగ్,వైద్య పరీక్షలు, న్యాయ సహాయం (ప్రాసిక్యూషన్) అన్నీ ఒకే భవనంలో కల్పించడం వలన వారికి కొండత అండగా నిలవడం లో ఎంతగానో తోడ్పడుతాయి అని, వారి జీవితాలలో వెలుగులు నింపినవారు అవుతామని పిఎసి చైర్మన్ గాంధీ తెలియచేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర డిజిపి సివి.అనంద్ మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రంలో మహిళలు, చిన్నారుల రక్షణ కోసం ఏర్పాటు చేసిన భరోసా కేంద్రాలు దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నాయని, ఇది తెలంగాణ పోలీసు విభాగానికి గర్వకారణమని నూతన భరోసా సెంటర్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో వక్త పేర్కొన్నారు.దాదాపు పదేళ్ల క్రితం ప్రారంభమైన భరోసా కేంద్రాలు దేశంలోనే అత్యంత విశిష్టమైనవని కొనియాడారు.అత్యాచార బాధితులు,ముఖ్యంగా మైనర్ బాలికలు సాధారణ పోలీస్ స్టేషన్లు లేదా బహిరంగ కోర్టు ప్రాంగణాలకు వెళ్లినప్పుడు భయాందోళనలతో జరిగిన విషయాన్ని చెప్పలేకపోతారని గుర్తుచేశారు.అటువంటి వారి కోసం భరోసా కేంద్రాల్లో ప్రత్యేక నిపుణులతో కౌన్సెలింగ్,వైద్య పరీక్షలు,న్యాయ సహాయం (ప్రాసిక్యూషన్) అన్నీ ఒకే భవనంలో కల్పిస్తున్నట్లు తెలిపారు. బాధితులకు తొలుత మానసిక ధైర్యాన్ని ఇచ్చి,స్నేహపూర్వక వాతావరణంలో వివరాలు సేకరించడం ద్వారా నేరస్థులకు త్వరితగతిన శిక్షలు (కన్విక్షన్లు) పడేలా చేయవచ్చని స్పష్టం చేశారు.హైదరాబాద్‌లోని భరోసా కేంద్రంలో 'చైల్డ్ ఫ్రెండ్లీ కోర్టు కూడా ఒకే ప్రాంగణంలో పనిచేస్తుండటం వల్ల విచారణ వేగవంతం అవుతోందని వివరించారు. సమాజంలో మృగాల్లా ప్రవర్తించే నేరస్థుల వల్ల బాధితులయ్యే వారికి అండగా నిలవడంలో ఈ కేంద్రాల పాత్ర ఎంతో కీలకమని అన్నారు.ఈ కార్యక్రమంలో పోలీస్ ఉన్నత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వ నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలి



తలకొండపల్లి,నవంబర్ 10 (ప్రజాజ్యోతి): రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలంలోని పడకల్ గ్రామంలో సీఐటీయూ ఆధ్వర్యంలో భవన నిర్మాణ కార్మికుల గ్రామ నూతన కమిటీని మంగళవారం ఎన్నుకోవడం జరిగింది.అదేవిధంగా కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా నిరసన తెలిపారు.ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు జే.పెంటయ్య,భవన నిర్మాణ జిల్లా ఉపాధ్యక్షులు ఆర్.లక్ష్మయ్యలు మాట్లాడుతూ...కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్లను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు.కేంద్ర ప్రభుత్వం 29 చట్టాలను రద్దు చేసి నాలుగు లేబర్ కోడ్లను తీసుకొచ్చిందని,వాటిని వెంటనే ఉపసంహరించుకోవాలని అన్నారు.లేబర్ కోడ్ల వల్ల కార్మికులకు ఇన్నాళ్లుగా ఉన్న హక్కులు,రక్షణలు దెబ్బతింటాయని,పని గంటలు పెరగడం,వేతనాలు,భద్రత విషయంలో కార్మికులకు నష్టం జరుగుతుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు.భవన నిర్మాణ కార్మికులు ఎండ,వాన,చలిని లెక్కచేయకుండా రోజంతా కష్టపడి పనిచేస్తున్నా,వారికి సరైన గుర్తింపు,భద్రత లభించడం లేదని అన్నారు.ప్రభుత్వం కార్మికుల సంక్షేమాన్ని పట్టించుకోకుండా యజమానులకు అనుకూలంగా వ్యవహరిస్తోందని విమర్శించారు.వెల్ఫేర్ బోర్డు ద్వారా వచ్చే బెనిఫిట్స్ అన్నీ యథావిధిగా కొనసాగించాలని,సాధారణ మరణానికి రూ.2లక్షల నుంచి రూ.5 లక్షలకు పెంచి ఇవ్వాలని,ప్రతి కార్మికునికి లేబర్ కార్డు ఇవ్వాలని,54 రకాల కార్మికులకు కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు.కార్మికుల పిల్లల చదువు,పెళ్లి, ఆరోగ్యం,ప్రమాద బీమా వంటి పథకాలను మరింత బలోపేతం చేయాలని,లేబర్ కార్డు లేని కార్మికులకు వెంటనే కార్డులు జారీ చేయాలని కోరారు.తదుపరి నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది.పడకల్ గ్రామ గౌరవ అధ్యక్షులుగా బురిగల్ల రమేష్,అధ్యక్షులుగా రాజామోని నరసింహ,ప్రధాన కార్యదర్శిగా చెవిటి రవి,ఉపాధ్యక్షులుగా చౌటి పెంటయ్య,రాజమౌని రాములు,కోశాధికారిగా పి.ముత్యాలు,సహాయ కార్యదర్శులుగా బొచ్చుపెళ్లి యాదయ్య,జంతుక వెంకటయ్య ఎన్నికయ్యారు.నూతన కమిటీ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తుందని,గ్రామంలోని ప్రతి కార్మికుడిని సంఘంలో చేర్చి వారి హక్కుల కోసం పోరాడుతామని నాయకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో దేవుని పడకల్ గ్రామ కార్యదర్శి వెంకటయ్య,సెంట్రింగ్ మండల కార్యదర్శి కే.మల్లేష్,దేవుని పడకల్ గ్రామ కోశాధికారి రమేష్ తో పాటు మరో 15 మంది కమిటీ సభ్యులు పాల్గొన్నారు..

మెరుగైన వైద్య సేవల కోసం రూ.6 లక్షల ఎల్ఓసి అందజేసిన ఎమ్మెల్యే



తలకొండపల్లి, నవంబర్ 10 (ప్రజాజ్యోతి): రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలంలోని వెల్జాల్ గ్రామానికి చెందిన గుంత శిరీష ఆంజనేయులు దంపతుల కుమారుడు గుంత సాకేత్ కు మెరుగైన వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో స్థానిక శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణరెడ్డి రూ.6 లక్షల ఎల్ఓసిని అందజేశారు.హైదరాబాదులోని తన స్వగృహంలో వెల్జాల్ గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి లబ్ధిదారుడు గుంత ఆంజనేయులు కుటుంబ సభ్యులకు ఎల్ఓసిని అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే నారాయణరెడ్డి మాట్లాడుతూ...ఆర్థిక ఇబ్బందులతో చికిత్స పొందలేని కుటుంబానికి ప్రభుత్వం సహాయం చేయాలనే ఆలోచనతో ఎల్ఓసి అందజేస్తున్నామని,ఎల్ఓసి సహాయం బాధిత కుటుంబాలకు ఎంతో ఊరటనిస్తుందని అన్నారు.అనారోగ్యంతో బాధపడుతున్న చిన్నారికి మెరుగైన వైద్యం అందించేందుకు కుటుంబం ఎన్నో ఇబ్బందులు పడుతోందని తెలిసి వెంటనే స్పందించి ఎల్ఓసి మంజూరు చేయించినట్లు తెలిపారు.ప్రజల కష్టసుఖాల్లో అండగా నిలవడం తన బాధ్యతగా భావిస్తానని తెలిపారు.అవసరమైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు చేరేలా కృషి చేస్తున్నామని అన్నారు.ఆరోగ్యం విషయంలో ఎవరూ డబ్బు లేక ఇబ్బంది పడకూడదని,ముఖ్యమంత్రి సహాయ నిధి,ఎల్ఓసి వంటి పథకాల ద్వారా పేద,మధ్యతరగతి కుటుంబాలకు అండగా నిలుస్తున్నామని చెప్పారు.చిన్నారి త్వరగా కోలుకొని ఆరోగ్యంగా ఇంటికి తిరిగి రావాలని ఆకాంక్షించారు.ఎల్ఓసి అందుకున్న బాధిత కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు.సరైన సమయంలో సహాయం అందించి తమ కుమారుడి వైద్యానికి అండగా నిలిచినందుకు కుటుంబ సభ్యులు భావోద్వేగానికి గురయ్యారు.గ్రామ నాయకులు కూడా ఎమ్మెల్యే స్పందనను అభినందించారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ చెర్ల వెంకటరెడ్డి,మాజీ ఎంపీటీసీ ఏం.అంబాజీ,మాజీ సింగిల్ విండో చైర్మన్ ఏ.అంజయ్య గౌడ్,మాజీ ఉపసర్పంచులు బి.నర్సింలు,అజీజ్, నాయకులు ఏ.వెంకట్ రెడ్డి,ఎం.డి.ఆరిఫ్,వద్దే రాజు,పులిజాల విష్ణు తదితరులు పాల్గొన్నారు.

కైసర్‌నగర్‌లో డబల్ బెడురూమ్ ఇళ్ల పట్టాలు అందజేసిన కొలన్ హన్మంత్ రెడ్డి





కుత్బుల్లాపూర్ నవంబర్ 10(ప్రజా జ్యోతి) కుత్బుల్లాపూర్ నియోజకవర్గం మహాదేవపురం పరిధిలోని కైసర్‌నగర్‌లో డబల్ బెడురూమ్ ఇళ్లకు సంబంధించి గతంలోనే మంజూరైనప్పటికీ, కొన్ని సాంకేతిక కారణాల వల్ల పెండింగ్‌లో ఉన్న ఇళ్ల పట్టాలను కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి చేతుల మీదుగా లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా కొర్వి లక్ష్మి, మమతా, గౌసియా బేగమ్‌లకు డబల్ బెడురూమ్ ఇళ్ల పట్టాలను అందజేశారు. అనంతరం కొలన్ హన్మంత్ రెడ్డి మాట్లాడుతూ, అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తామని, పెండింగ్‌లో ఉన్న సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు నిరంతరం కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు సిద్దనోళ్ల సంజీవ రెడ్డి, డీసీసీ మైనారిటీ జనరల్ సెక్రటరీ షఫీ, వలీభాయ్, సరితా యాదవ్, యాద్గిరి తదితరులు పాల్గొన్నారు.

ఎస్ పి ఆర్ గ్లోబల్ స్కూల్‌లో ఘనంగా జన్మదిన వేడుకలు!



కుత్బుల్లాపూర్ నవంబర్ 10(ప్రజా జ్యోతి) విద్యార్థుల ప్రేమాభిమానాలు, ఉపాధ్యాయుల ఆత్మీయత, ఘన సత్కారాల నడుమ ఎస్ పి ఆర్ గ్లోబల్ స్కూల్‌లో జన్మదిన వేడుకలు ఎంతో వైభవంగా జరిగాయి.చిన్నారుల ఆప్యాయత, ఉపాధ్యాయుల అభిమానం, ఆశీస్సులు, చిరునవ్వులతో ఈ వేడుక మరపురాని మధుర జ్ఞాపకంగా నిలిచింది. విద్యార్థులతో ఆత్మీయంగా మమేకమైన ఆనందకర క్షణాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ప్రేమాభిమానాలే జీవితంలో లభించే గొప్ప బహుమతులు!

కేటీఆర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన చిర్రా రవీందర్ యాదవ్

దీపావళి శుభాకాంక్షలు తెలిపిన రవీందర్ యాదవ్

కాంగ్రెస్ ప్రభుత్వంపై పోరాటానికి కేటీఆర్ సూచన



శేరిలింగంపల్లి,నవంబర్ 10 (ప్రజాజ్యోతి): బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్,మాజీ మంత్రి కేటీఆర్ ను ఉద్యమకారుడు, బీఆర్ఎస్ శేరిలింగంపల్లి నియోజకవర్గ సీనియర్ నాయకుడు చిర్రా రవీందర్ యాదవ్ మంగళవారం తెలంగాణ భవన్‌లో మర్యాదపూర్వకంగా కలసి దీపావళి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీల అమలులో విఫలమైందంటూ ప్రజల్లోకి వెళ్లి ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టాలని కేటీఆర్ సూచించినట్లు రవీందర్ యాదవ్ తెలిపారు. ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటాలు నిర్వహిస్తూ బీఆర్ఎస్ కార్యకర్తలు,నాయకులను ఏకతాటిపైకి తీసుకురావాలని ఆయన సూచించినట్లు పేర్కొన్నారు.ఈ భేటీలో శేరిలింగంపల్లి నియోజకవర్గానికి సంబంధించిన పలు సమస్యలను వారి దృష్టికి తీసుకుపోయినట్టు రవీందర్ యాదవ్ తెలిపారు.

పడిపూజ కార్యక్రమానికి కేటీఆర్ ని ఆహ్వానించిన గుర్ల తిరుమలేష్



శేరిలింగంపల్లి, నవంబర్ 10 (ప్రజాజ్యోతి): ఈ నెల 15 నా నేతాజీ నగర్ గుల్మోహర్ పార్క్ లో జరగబోయే అయ్యప్ప పడిపూజ కార్యక్రమానికి టిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కి ఆహ్వాన పత్రిక ఇచ్చిన ఆ పార్టీ నాయకులు గుర్ల తిరుమలేష్ తప్పకుండా వస్తానని ఈ సందర్భంగా కేటీఆర్ తిరుమలేష్ కి చెప్పడం జరిగింది.ఈ కార్యక్రమంలో వాకిటి శంకర్,వడ్డే శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

రేషన్ డీలర్ల ఎంపికలో అన్యాయం!

ప్రశ్నపత్రం లీకేజీపై అనుమానాలు.. మెరిట్ జాబితాలేవీ?

కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర ఐఏఎస్ ను ఆశ్రయించిన నాలుగు గ్రామాల బాధితులు



చేవెళ్ల నవంబర్10(ప్రజా జ్యోతి): రేషన్ డీలర్‌షిప్ నియామక ప్రక్రియలో తమకు అన్యాయం జరిగిందని ఆరోపిస్తూ గుండాల, కౌకుంట్ల, చిన్నమంగళారం, వెంకటాపూర్ గ్రామాలకు చెందిన బాధితులు కమిషనర్ ఎం. స్టీఫెన్ రవీంద్ర, ఐఏఎస్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. నియామక పరీక్ష ప్రశ్నపత్రం లీకైందనే అనుమానాలు వ్యక్తం చేశారు. పరీక్ష అనంతరం మెరిట్ జాబితా ప్రకటించకపోవడం, ఇంటర్వ్యూ తర్వాత కూడా జాబితా వెల్లడించకపోవడంపై అభ్యంతరం తెలిపారు. పరీక్ష హాల్లో ప్రశ్నపత్రాన్ని సీల్ చేసిన కవర్ లేకుండానే అందించారని కమిషనర్‌కు వివరించారు. గత రెండు నెలలుగా చేవెళ్ల ఆర్డీవో, కలెక్టర్ కార్యాలయాల ప్రజావాణిలో ఫిర్యాదులు చేయడంతో పాటు ఆర్టీఐ ద్వారా కూడా దరఖాస్తులు సమర్పించినట్లు తెలిపారు. ఇందుకు సంబంధించిన ఆధార పత్రాలను కమిషనర్‌కు అందజేసి, నియామక ప్రక్రియపై సమగ్ర విచారణ జరిపించి తమకు న్యాయం చేయాలని కోరారు. సమస్యను పరిశీలించి తగిన వివరాలు తెలియజేస్తామని కమిషనర్ హామీ ఇచ్చినట్లు బాధితులు తెలిపారు. వినతిపత్రం అందజేసిన వారిలో సౌజన్య, సాయికుమార్, ప్రభులింగం, కె. సత్యనారాయణ గౌడ్, కృష్ణగౌడ్ తదితరులు ఉన్నారు.

దర్గా హజ్రత్ సయ్యద్ మహమ్మద్ షా వలీ సర్కార్ (రహ్మతుల్లాహి అలైహి) జష్న్-ఎ-ముబారక్ వేడుకల్లో పాల్గొన్న ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

బాబా నగర్ దర్గాలో ఘనంగా వార్షిక ఉర్సు వేడుకలు -- ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించిన ఎమ్మెల్యే



ఉప్పల్, నవంబర్ 10,(ప్రజా జ్యోతి): ఉప్పల్ నియోజకవర్గ పరిధిలోని నాచారం, బాబా నగర్‌లో ఉన్న దర్గా హజ్రత్ సయ్యద్ మహమ్మద్ షా వలీ సర్కార్ (రహ్మతుల్లాహి అలైహి) వద్ద మంగళవారం, నవంబర్ 10,న నిర్వహించిన వార్షిక జష్న్-ఎ-ముబారక్, ఉర్సు వేడుకలు భక్తిశ్రద్ధలతో ఘనంగా జరిగాయి.ఈ వేడుకలకు ఉప్పల్ నియోజకవర్గ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు. దర్గా వద్ద ఫాతేహా నిర్వహించి, చాదర్ సమర్పణ కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక దువాలు చేశారు.ఈ సందర్భం గా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రం గంగా జమునా తెహజీబ్‌కు ప్రతీకగా నిలుస్తుందని, అన్ని మతాలు, కులాలకు చెందిన ప్రజలు పరస్పర గౌరవం, సోదరభావం, ఐక్యతతో జీవించడం మన సమాజానికి గొప్ప బలమని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరి జీవితాల్లో సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, శాంతి, సౌభాగ్యాలు వెల్లివిరియాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమం లో బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు సాయి జెన్ శేఖర్ మేడల మల్లికార్జున్ గౌడ్ దర్గా నాయబ్ ముతవల్లి షేక్ అహ్మద్ ఖాద్రీ, ఫారూఖుల్లా సూఫీ సాహెబ్, దర్గా నిర్వాహకులు, స్థానిక పెద్దలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

గ్రామ పంచాయతీ సిబ్బందికి స్వెటర్లు పంపిణీ చేసిన లక్ష్మణ్ గుప్తా



తలకొండపల్లి, నవంబర్ 10 (ప్రజాజ్యోతి): చలికాలం సందర్భంగా తలకొండపల్లి గ్రామ పంచాయతీ సిబ్బందికి లక్ష్మణ్ గుప్తా స్వెటర్లను మంగళవారం పంపిణీ చేశారు.చలికాలాన్ని దృష్టిలో ఉంచుకొని గ్రామ పంచాయతీలో విధులు నిర్వహిస్తున్న సిబ్బంది ఆరోగ్యం,సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని వారికి స్వెటర్లను అందజేశారు. తెల్లవారుజామునే లేచి గ్రామ పరిశుభ్రత,తాగునీరు,వీధి దీపాలు,పారిశుధ్యం వంటి విధులను నిర్వహించే సిబ్బంది చలికి ఇబ్బంది పడకుండా ఉండేందుకే ఈ స్వెటర్లు అందజేసినట్లు తెలిపారు.ఈ సందర్భంగా లక్ష్మణ్ గుప్తా మాట్లాడుతూ...గ్రామ అభివృద్ధిలో పంచాయతీ సిబ్బంది పాత్ర ఎంతో కీలకమని,వారి కష్టాన్ని గుర్తించి చిన్నపాటి సహాయం చేయడం తన బాధ్యతగా భావిస్తున్నానని అన్నారు.ముందు ముందు కూడా సిబ్బంది సంక్షేమం కోసం తన వంతు సహకారం అందిస్తానని తెలిపారు.సిబ్బంది పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపిస్తూ,వారి సేవలను గుర్తించి స్వెటర్లు పంపిణీ చేయడం అభినందనీయమని పలువురు కొనియాడారు.గ్రామ ప్రజలకు నిరంతరం సేవలందించే గ్రామ పంచాయతీ సిబ్బందికి ఇలాంటి సహాయం అందించడం ఎంతో సంతోషకరమని తెలిపారు.ఇలాంటి కార్యక్రమాలు ఇతరులకు కూడా స్ఫూర్తినిస్తాయని అన్నారు.గ్రామ పంచాయతీ సిబ్బంది లక్ష్మణ్ గుప్తాకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

శాసనసభాపతి తో కలిసి సదర్ ఉత్సవాల్లో పాల్గొన్న అనిల్ కుమార్ యాదవ్





తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా యాదవ సోదరులు తమ సంప్రదాయాలు, సంస్కృతి, ఐక్యతకు ప్రతీకగా ఘనంగా నిర్వహిస్తున్న సదర్ ఉత్సవాల్లో భాగంగా హైదరాబాద్‌లోని వివిధ ప్రాంతాల్లో నిర్వహించిన సదర్ వేడుకల్లో తెలంగాణ రాష్ట్ర శాసనసభాపతి,చిన్న శ్రీశైలం యాదవ్ తో కలిసి శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మారబోయిన అనిల్ కుమార్ యాదవ్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా సదర్ ఉత్సవాల్లో పాల్గొని యాదవ సోదరులతో కలిసి సందడి చేశారు.యాదవుల సంప్రదాయాలు,సంస్కృతిని ప్రతిబింబించే ఈ ఉత్సవాల్లో పాల్గొనడం ఆనందంగా ఉందని ఆయన తెలిపారు.

ఎక్సైజ్ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ అధ్యక్షులుగా జె.హరి కిషన్ ఎన్నిక







శేరిలింగంపల్లి, నవంబర్ 10 (ప్రజాజ్యోతి): తెలంగాణ ఎక్సైజ్ శాఖ గెజిటెడ్ ఆఫీసర్ల అసోసియేషన్ అధ్యక్షులుగా జె హరికిషన్ ఎన్నికయ్యారు.తెలంగాణ ఎక్సైజ్ భవన్ కార్యాలయంలో గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ ఎన్నికలు జరిగాయి.అధ్యక్షులుగా జే.హరికిరణ్ డిసి సైబరాబాద్, ప్రధాన కార్యదర్శిగా హనుమంతరావు ఈఎస్ మల్కాజిగిరి, కోశాధికారిగా డి శ్రీనివాస్ ఏసీ గ్రేటర్ హైదరాబాద్ లగా ఎన్నికయ్యారు.వీరితోపాటు అసోసియేటెడ్ ప్రెసిడెన్స్ గా ఏ చంద్రయ్య శశిధర్ రెడ్డి, జ్యోతి కిరణ్మయి, ఆర్ ప్రవీణ్ కే రాజ్యలక్ష్మి లు ఎన్నికయ్యారు.ఉపాధ్యక్షులుగా జి శ్రీనివాసరెడ్డి, జి గణేష్, కే తిరుపతి, ఎం శ్రీనివాసరావు ప్రవీణ్ చంద్ర లు ఎన్నికయ్యారు,.జాయింట్ సెక్రెటరీగా కే నవీన్ కుమార్, ఎం సుధాకర్,పి కరంచంద్,ఏ మోహన్ కుమార్ ఎస్ శ్రీనివాసరావు లు ఎన్నికయ్యారు.మహిళా సెక్రెటరీలుగా ఎస్ కృష్ణప్రియ, ఎన్ ఎం నివేదిత ఎన్నికయ్యారు.పబ్లిసిటీ కార్యదర్శిగా ఎం సాయిరాం, ఆర్గనైజింగ్ సెక్రెటరీగా కే ప్రదీప్ రావు, స్పోర్ట్స్ జీవన్ కిరణ్, చిరంజీవి తో పాటు 12 మంది కార్యవర్గ సభ్యులు ఎన్నికయ్యారు.

ఉమ్మడి కాప్రా డివిజన్‌లో అభివృద్ధి పనులకు శంకుస్థాపన,

ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

యూజీడీ , సీసీ రోడ్ల నిర్మాణ పనులకు శ్రీకారం -- మొత్తం రూ.84 లక్షలతో అభివృద్ధి పనులు





ఉప్పల్, నవంబర్ 10, (ప్రజాజ్యోతి): ఉప్పల్ నియోజకవర్గ పరిధిలో మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రాధాన్యతనిస్తూ ఉమ్మడి కాప్రా డివిజన్‌లో పలు అభివృద్ధి పనులకు ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా గోపాల్ రెడ్డి నగర్, సీనియర్ సిటిజన్స్ కాలనీ, కృష్ణ నగర్ ప్రాంతాల్లో చేపట్టనున్న యూజీడీ, సీసీ రోడ్ల నిర్మాణ పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేసి పనులను ప్రారంభించారు.శంకుస్థాపన చేసిన అభివృద్ధి పనుల వివరాలు: గోపాల్ రెడ్డి నగర్: ఖ+ణ పనులు -- రూ.14 లక్షలు.సీనియర్ సిటిజన్స్ కాలనీ: జజ రోడ్డు నిర్మాణం -- రూ.40 లక్షలు.కృష్ణ నగర్: ఖ+ణ పనులు -- రూ.30 లక్షలు.మొత్తం రూ.84 లక్షల అంచనా వ్యయంతో ఈ పనులు చేపట్టనున్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ, నియోజకవర్గంలోని ప్రతి కాలనీలో మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. ప్రజలు ఎదుర్కొంటున్న డ్రైనేజీ, రోడ్ల సమస్యలను దశలవారీగా పరిష్కరించేందు కు సంబంధిత అధికారులతో సమన్వయం చేసుకుంటూ అభివృద్ధి పనులు చేపడుతున్నామని పేర్కొన్నారు.ప్రజలకు మెరుగైన రహదారులు, సమర్థవంతమైన మురుగునీటి పారుదల వ్యవస్థ అందించడమే లక్ష్యంగా పనులు నాణ్యతతో, నిర్ణీత సమయంలో పూర్తి చేయాలని అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు బైరీ నవీన్ గౌడ్, బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు, కాలనీ సంక్షేమ సంఘాల ప్రతినిధులు, అధికారులు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

మైసిగండి శ్రీ మైసమ్మ అమ్మవారిని దర్శించుకున్న ఎస్సీ,ఎస్టీ కమిషన్ చైర్మన్



తలకొండపల్లి/కడ్తాల్,నవంబర్ 10 (ప్రజాజ్యోతి): రంగారెడ్డి జిల్లా కడ్తాల్ మండల కేంద్రానికి సమీపంలో వెలిసిన శ్రీ ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మైసిగండి శ్రీ మైసమ్మ అమ్మవారి ఆలయాన్ని తెలంగాణ రాష్ట్ర ఎస్సీ,ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య,టీఎస్ఎస్ఓ రాష్ట్ర అధ్యక్షుడు ఎం.లక్ష్మీనివాస్,అడిషనల్ ఎస్పీతో కలిసి మంగళవారం దర్శించుకున్నారు.ఈ సందర్భంగా దేవాదాయ ధర్మాదాయ శాఖ అధికారులు,ఆలయ అధికారులు వారికి సాదర స్వాగతం పలికి అమ్మవారి ప్రత్యేక దర్శన ఏర్పాట్లు చేశారు.ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి,అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు.అర్చకులు వారికి తీర్థప్రసాదాలు అందజేసి ఆశీర్వచనం ఇచ్చారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..మైసమ్మ అమ్మవారి దివ్య ఆశీస్సులు తెలంగాణ ప్రజలందరిపై ఎల్లప్పుడూ ఉండాలని,ప్రతి కుటుంబంలో సుఖశాంతులు, సంతోషాలు, ఆయురారోగ్యాలు వెల్లివిరియాలని, రైతులు,విద్యార్థులు,యువతతో పాటు సమాజంలోని ప్రతి ఒక్కరూ అభివృద్ధి పథంలో ముందుకు సాగాలని అమ్మవారిని ప్రార్థించినట్లు తెలిపారు.మైసిగండి క్షేత్రం తెలంగాణలోనే ఎంతో ప్రసిద్ధి చెందిన ఆధ్యాత్మిక కేంద్రమని,ఇక్కడికి వచ్చే భక్తుల విశ్వాసం చూస్తే ఎంతో సంతోషం కలుగుతుందని అన్నారు.భక్తి,విశ్వాసం,ఆధ్యాత్మిక చింతన మనిషికి మానసిక ప్రశాంతతను,సమాజానికి ఐక్యతను అందిస్తాయని ఈ సందర్భంగా గంట్ల అనిల్ పేర్కొన్నారు.భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు ఆలయ అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుందని నాయకులు తెలిపారు.ఆలయ సందర్శన సందర్భంగా భక్తులు,స్థానిక నాయకులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి వారికి స్వాగతం పలికారు...

నిబంధనల మేరకు పనులు చేపట్టాలి: చిల్కానగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ములకలపల్లి రాజేష్ ముదిరాజ్



ఉప్పల్,నవంబర్ 10, (ప్రజాజ్యోతి): చిలుకనగర్ డివిజన్లో కొనసాగుతున్న అభివృద్ధి పనులు, మౌలిక వసతులను నిబంధనల మేరకు చేపట్టాలని చిలుకానగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ములకలపల్లి రాజేష్ ముదిరాజ్ అన్నారు. ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి మందముల పరమేశ్వర్ రెడ్డి ఆదేశాల మేరకు ఉప్పల్ జోనల్ కమిషనర్ రాధిక గుప్త దృష్టికి పలు సమస్యలను తీసుకెళ్లారు. సమస్యలపై స్పందించిన రాధిక గుప్తా సంబంధిత కాంట్రాక్టర్ అధికారులకు పలు సూచనలు ఇచ్చారు.ఈ సందర్భంగా రాజేష్ ముదిరాజ్ మాట్లాడుతూ స్మశాన వాటికలో జరుగుతున్న అభివృద్ధి పనులలో భాగంగా కొన్ని పాత గొరీలను సదరు కాంట్రాక్టర్ ధ్వంసం చేస్తున్నారని జోనల్ కమిషనర్ దృష్టికి తీసుకెళ్లగా సంబంధిత అధికారులతో మాట్లాడి నిబంధనల మేరకు పనులు చేపట్టాలని ఆదేశించారు అనంతరం డివిజన్ పరిధిలోని అభివృద్ధి పనులు త్వరగా చేపట్టాలని అధికారులకు సూచించారు.

ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయుల కొరతను వెంటనే పరిష్కరించాలి

డా. బి.ఆర్. అంబేద్కర్ సచివాలయంలో ఐఏఎస్ అధికారి డా. యోగితా రాణిని కలిసి వినతి



ఉప్పల్,నవంబర్ 10,(ప్రజాజ్యోతి): ఉప్పల్ నియోజకవర్గ పరిధిలోని ప్రభుత్వ పాఠశాలల్లో నెలకొన్న సమస్యలు, ముఖ్యంగా ఉపాధ్యాయుల కొరతపై ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి డా. బి.ఆర్. అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో ఐఏఎస్ అధికారి డా. యోగితా రాణి ని కలిసి వివరించారు.ఈ సందర్భంగా నియోజకవర్గం లోని పలు ప్రభుత్వ పాఠశాల ల్లో ఉపాధ్యాయులు లేక విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయాన్ని ఆమె దృష్టికి తీసుకెళ్లారు. కొన్ని పాఠశాలల్లో అవసరమైన స్థాయిలో ఉపాధ్యాయులు లేకపోవడంతో విద్యార్థుల చదువులకు ఆటంకం కలుగుతోందని వివరించారు.విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ఉపాధ్యాయుల కొరత ఉన్న పాఠశాలలను తక్షణమే గుర్తించి, అవసరమైన చోట వెంటనే ఉపాధ్యాయులను నియమించాలని ఎమ్మెల్యే కోరారు. విద్యా సంవత్సరం కొనసాగుతున్న నేపథ్యంలో ఉపాధ్యాయుల కొరత కారణంగా విద్యార్థులు నష్టపోకుండా ప్రభుత్వం సత్వర చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలు మెరుగుపడాలంటే సరిపడా ఉపాధ్యాయులు, మెరుగైన విద్యా వసతులు అందుబాటు లో ఉండాలని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఉప్పల్ నియోజకవర్గంలోని పాఠశాలల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక దృష్టి సారించి, ఉపాధ్యాయుల నియామక ప్రక్రియను వేగవంతం చేయాలని కోరారు.

డిసెంబర్ 15 నుంచి ఆశా వర్కర్ల నిరవధిక సమ్మె

రూ.18 వేల ఫిక్స్‌డ్ వేతనం సహా సమస్యలు పరిష్కరించాలి

ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డికి ఆశా వర్కర్ల వినతి



ఉప్పల్,నవంబర్ 10, (ప్రజాజ్యోతి): రాష్ట్రవ్యాప్తంగా ప్రజారోగ్య సేవల్లో కీలకంగా పనిచేస్తున్న ఆశా వర్కర్ల న్యాయమైన సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని ఎం.రేవతి కళ్యాణి డిమాండ్ చేశారు. తమ సమస్యల పరిష్కారం కోసం డిసెంబర్ 15 నుంచి నిరవధిక సమ్మెకు దిగనున్నట్లు ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డికి విన్నవించారు. ప్రభుత్వం దృష్టికి సమస్యలను తీసుకెళ్లి పరిష్కారానికి చొరవ చూపాలని కోరారు. జిల్లావ్యాప్తంగా సుమారు 1,200 మంది ఆశా వర్కర్లు 20 ఏళ్లుగా ప్రజారోగ్య సేవలందిస్తున్నారని తెలిపారు. గర్భిణులకు వైద్య సేవలు, తల్లీబిడ్డల సంరక్షణ, టీకాలు, కుటుంబ నియంత్రణతో పాటు అంటువ్యాధుల నివారణలో కీలకంగా వ్యవహరిస్తున్నా తమకు న్యాయమైన వేతనాలు, ఉద్యోగ భద్రత కల్పించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారంలోకి వస్తే వేతనాలు పెంచి సమస్యలు పరిష్కరిస్తామని కాంగ్రెస్ ఇచ్చిన హామీలు అమలుకు నోచుకోలేదన్నారు. గతంలో ఉన్నతాధికారులు ఇచ్చిన రూ.18 వేల ఫిక్స్‌డ్ వేతనం హామీ కూడా కార్యరూపం దాల్చలేదని పేర్కొన్నారు. నెలకు రూ.18 వేల ఫిక్స్‌డ్ వేతనం, పీఎఫ్, ఈఎస్ఐ, ఉద్యోగ భద్రత, రూ.50 లక్షల బీమా, రూ.5 లక్షల రిటైర్మెంట్ బెనిఫిట్, పెన్షన్, వేతనంతో కూడిన సెలవులు కల్పించాలని డిమాండ్ చేశారు. కనీస వేతనాన్ని రూ.30 వేలకు పెంచడంతో పాటు డీఏలు, ప్రభుత్వ సంక్షేమ పథకాలు వర్తింపజేయాలని కోరారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి సమ్మె పరిస్థితులను నివారించాలని, లేకుంటే రాష్ట్రవ్యాప్త నిరవధిక సమ్మె తప్పదని హెచ్చరించారు.

శాసనసభాపతి తో కలిసి సదర్ ఉత్సవాల్లో పాల్గొన్న అనిల్ కుమార్ యాదవ్

తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా యాదవ సోదరులు తమ సంప్రదాయాలు, సంస్కృతి, ఐక్యతకు ప్రతీకగా ఘనంగా నిర్వహిస్తున్న సదర్ ఉత్సవాల్లో భాగంగా హైదరాబాద్‌లోని వివిధ ప్రాంతాల్లో నిర్వహించిన సదర్ వేడుకల్లో తెలంగాణ రాష్ట్ర శాసనసభాపతి,చిన్న శ్రీశైలం యాదవ్ తో కలిసి శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మారబోయిన అనిల్ కుమార్ యాదవ్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా సదర్ ఉత్సవాల్లో పాల్గొని యాదవ సోదరులతో కలిసి సందడి చేశారు.యాదవుల సంప్రదాయాలు,సంస్కృతిని ప్రతిబింబించే ఈ ఉత్సవాల్లో పాల్గొనడం ఆనందంగా ఉందని ఆయన తెలిపారు.

ఇందిరమ్మ ఇళ్లలో ఘనంగా దీపావళి వేడుకలు విజయవంతం

పేదల ఆనందానికి ప్రతీకగా నిలిచిన కార్యక్రమం

బీద ప్రజల దశాబ్దాల నిరీక్షణకు దక్కిన ప్రజాపాలనలో అరుదైన గౌరవం

పేదల ఇళ్లల్లో దీపావళి వేడుకల సంబరాలపై ఎమ్మెల్యే హర్షం

తలకొండపల్లి, నవంబర్ 10 (ప్రజాజ్యోతి): తెలంగాణ ప్రజాప్రభుత్వం దీపావళి పండుగను పురస్కరించుకొని రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన 'మా ఇందిరమ్మ ఇంట్లో దీపావళి' వేడుకలకు ప్రజల నుంచి లభించిన అపూర్వ స్పందన తనకు ఎంతో ఆనందాన్ని ఇచ్చిందని,మరింత బాధ్యతతో,రెట్టింపు ఉత్సాహంతో పని చేయాలనే సంకల్పాన్ని మరింత బలపరచిందని కల్వకుర్తి శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణరెడ్డి సంతోషాన్ని వ్యక్తం చేశారు.కల్వకుర్తిలో వేలాది పేద కుటుంబాలు తమ ఇందిరమ్మ ఇళ్లలో ఆనందోత్సాహాలు, చిరునవ్వులు,భావోద్వేగాల మధ్య దీపావళిని జరుపుకోవడం మరిచిపోలేని గొప్ప అనుభూతి అని ఎమ్మెల్యే తెలిపారు.ఎన్నో ఏళ్లుగా గుడిసెలో,అద్దె ఇంట్లో బతికిన కుటుంబాలు ఇవాళ తమ సొంత ఇంట్లో దీపాలు వెలిగించి పండుగ జరుపుకోవడం చూస్తే కళ్లు చెమ్మగిల్లాయని అన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో అర్హులైన ప్రతి పేద కుటుంబానికి సొంత ఇల్లు అందించడమే తమ ప్రభుత్వ సంకల్పమని ఎమ్మెల్యే అన్నారు.ఇవి కేవలం ఇళ్లు మాత్రమే కాదు,పేదల ఎన్నో ఏళ్ల కలలకు సాకారం, ఆత్మగౌరవానికి ప్రతీకలని ఆయన పేర్కొన్నారు.కల్వకుర్తి నియోజకవర్గంలో కూడా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం వేగంగా జరుగుతోందని,అర్హులైన ప్రతి కుటుంబానికి ఇల్లు అందేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు.పేదల సొంత ఇంటి కల నెరవేర్చడంతో పాటు,వారి జీవితాల్లో వెలుగులు నింపడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే తెలిపారు.ఇందిరమ్మ ఇళ్లతో పాటు సంక్షేమ పథకాలన్నీ అర్హులకు చేరేలా కృషి చేస్తున్నామని అన్నారు.ఇంతటి మహత్తర కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో భాగస్వాములైన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి,రాష్ట్ర రెవెన్యూ,హౌసింగ్,సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్



రెడ్డికి,మంత్రులకు, ప్రజాప్రతినిధులకు,కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలకు, అధికారులతో పాటు ప్రతి ఒక్కరికీ ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ధన్యవాదాలు తెలిపారు..

కాలనీల సమగ్ర అభివృద్ధే లక్ష్యం.. ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

ఉప్పల్, రామంతాపూర్ డివిజన్లకు రూ.3.89 కోట్ల నిధులు మంజూరు

ఉప్పల్ నియోజకవర్గశీ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి మందముల పరమేశ్వర్ రెడ్డి

ఉప్పల్,నవంబర్ 10,(ప్రజా జ్యోతి):ఉప్పల్ నియోజకవర్గంలోని ప్రతి కాలనీని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే తన ప్రధాన లక్ష్యమని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి అన్నారు. ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించేందు కు ప్రత్యేక ప్రణాళికతో ముందుకు సాగుతున్నామని తెలిపారు. కాలనీల్లో సీసీ రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ, వీధి దీపాలు, తాగునీటి సరఫరా, పారిశుద్ధ్యం వంటి సమస్యల ను దశలవారీగా పరిష్కరించేం దుకు కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. ప్రజల అవసరాలను గుర్తించి, స్థానికుల సూచనలు, సలహాలకు ప్రాధాన్యతనిస్తూ అభివృద్ధి పనులు చేపడతామని స్పష్టం చేశారు రామంతాపూర్, ఉప్పల్ డివిజన్ పరిధిలో పలు అభివృద్ధి పనులకు పరమేశ్వర్ రెడ్డి రూ.3.89 కోట్ల నిధులను మంజూరు చేశారు. ఆయా కాలనీ సంక్షేమ సంఘాలకు మంగళ వారం పరమేశ్వర్ రెడ్డి నిధుల మంజూరు పత్రాలను అందజేసి మాట్లాడారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం తెలంగాణ అభివృద్ధి, ప్రజా సంక్షేమానికి పెద్దపీట వేస్తోందని పరమేశ్వర్ రెడ్డి అన్నారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తూ, పేదలు, మధ్యతరగతి కుటుంబాలు, రైతులు, మహిళలు, యువత సంక్షేమానికి ప్రభుత్వం పలు కార్యక్రమాలు చేపడుతోందని వివరించారు. రాష్ట్రంలోని నగరాలు, పట్టణాలు, గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని, ముఖ్యమంత్రి నాయకత్వంలో ఉప్పల్ నియోజకవర్గాన్ని కూడా అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. అభివృద్ధి అనేది కేవలం హామీలకే పరిమితం కాకుండా క్షేత్రస్థాయిలో ప్రజలకు కనిపించేలా ఉండాలన్నదే తమ అభిమతమని ఆయన పేర్కొన్నారు. ప్రతి కాలనీలో పర్యటిస్తూ ప్రజల సమస్యలను స్వయంగా తెలుసుకుని సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ప్రభుత్వ సహకారంతో పెండింగ్‌లో









ఉన్న అభివృద్ధి పనులను పూర్తి చేయడంతో పాటు అవసరమైన కొత్త పనులకు నిధులు మంజూరయ్యేలా కృషి చేస్తానన్నారు. రాజకీయాలకు అతీతంగా ప్రజల అవసరాలే ప్రాధాన్యంగా తీసుకుని ఉప్పల్ నియోజకవర్గాన్ని ఆదర్శవంతమైన ప్రాంతంగా తీర్చిదిద్దడమే తన సంకల్పమని మందుముల పరమేశ్వర్ రెడ్డి వెల్లడించారు. రామాంతపూర్,ఉప్పల్ డివిజన్ లో చేపట్టనున్న అభివృద్ధి పనుల వివరాలు

1.రూ.18 లక్షలతో ఉప్పల్ వార్డు నం. 28 పరిధిలో రామంతాపూర్ శ్రీరామణపురంకాలనీ.చీశే. 3-4-63/19/109 నుంచి ఎ.చీశే.ూ2-65 వరకు, అలాగే ఎ.చీశే. 3-4-63/19/181 నుంచి ఎ.చీశే. 3-4-19/+ణ వరకు సీసీ రోడ్ల నిర్మాణం.

2.రూ.58 లక్షలతో శ్రీ సాయి కాలనీలోని 4, 5, 6వ రోడ్లలో సీసీ రోడ్ల నిర్మాణం.

3.రూ.50 లక్షలతో లక్ష్మీనారాయణ కాలనీలో బజరంగబలి కిరాణా స్టోర్ నుంచి ఆర్.కె. పాఠశాల వరకు, అలాగే ఎ.చీశే. 2-24-105/22/4 నుంచి బైపాస్ రోడ్డు వరకు దెబ్బతిన్న సీసీ రోడ్ల పునర్నిర్మాణం.

4 రూ.65 లక్షలతో రామంతాపూర్ వార్డు నం. 26 పరిధిలోని గాంధీనగర్‌లో కమ్యూనిటీ హాల్ నిర్మాణం.

5.రూ.1.98 లక్షలతో రామంతాపూర్ వార్డు నం. 26 పరిధిలోని శాంతినగర్‌లో మనస్వి మెడికల్ హాల్ నుంచి 6వ వీధి వరకు బాక్స్ డ్రెయిన్ నిర్మాణం.

ఈ కార్యక్రమం లో కందికంటి అశోక్ గౌడ్ సందీప్ రఫిక్ వల్లపు శ్రీకాంత్ యాదవ్

రామంతాపూర్ గాంధీనగర్

అధ్యక్షులు లఘుసాని శ్రీనివాస్ గౌడ్ ప్రధాన కార్యదర్శి వడ్ల సిద్ధిరాములు ట్రెజరర్ బిక్షపతి ఉప అధ్యక్షుడు అజీజ్ ఖాన్ నరసింహ గౌడ్ నరేష్ నరసింహ లింగం యాదవ్ జహంగీర్ భాయ్ రామాంతపూర్ శాంతి నగర్ ప్రెసిడెంట్ రాజు, రాంనర్సయ్య, చిట్టీ బాబు, శ్రీను, వేణు, శ్రీనివాస్ గుప్త, శ్రీకాంత్, పాషా, ఎంపీ కుమార్, శ్యామ్, సునీల్,జనార్ధన, ఎన్ ఎఫ్ సి సత్యనారాయణ,యూనుస్,మల్లేష్,శ్రీనుసురేందర్ రెడ్డి వెంకట్ రెడ్డి నాగేశ్వరరావు మధుబాబు సుధాకర్ అచ్చిరెడ్డి సిహెచ్ రాములు , మీసాల రాములు ఇస్తరాకుల శీను ఆర్టీసీ కుమార్ జాకీర్ బిక్షపతి తదితరులు పి రాఘవేందర్ అడ్వకేట్ జి పాండు,బాలస్వామి సుంకరి సంతోష తదితరులు పాల్గొన్నారు

రిటైనింగ్ వాల్ నిర్మాణ పనులను వెంటనే చేపట్టాలి

నల్లచెరువు-శేషసాయినగర్ రిటైనింగ్ వాల్ నిర్మాణానికి రూ.2 కోట్ల నిధులు మంజూరు

అధికారులను కోరిన పరమేశ్వర్ రెడ్డి

ఉప్పల్, నవంబర్ 10, (ప్రజాజ్యోతి): ఉప్పల్ డివిజన్ పరిధిలోని మల్లికార్జున కాలనీ, శేషసాయినగర్ నుంచి నల్లచెరువు వరకు రిటైనింగ్ వాల్ నిర్మాణ పనుల కోసం రూ.2 కోట్ల నిధులు మంజూరయ్యాయి. ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి ప్రత్యేక చొరవతో ఈ నిధులు మంజూరయ్యాయి. ఈ పనులు పూర్తయితే ఆయా ప్రాంతాల ప్రజలకు వరద ముప్పు తగ్గడంతో పాటు రక్షణ కల్పించేందుకు అవకాశం ఉంటుంది.రెండు నెలల క్రితమే నిధులు మంజూరైనప్పటికీ విద్యుత్ స్తంభాలు నిర్మాణ పనులకు అడ్డంకిగా మారడంతో పనులు ప్రారంభం కాలేదు. ఈ విషయాన్ని గుర్తించిన పరమేశ్వర్ రెడ్డి మంగళవారం మున్సిపల్, విద్యుత్ శాఖల అధికారులతో కలిసి సంబంధిత ప్రాంతాల్లో క్షేత్రస్థాయిలో పర్యటించారు. రిటైనింగ్ వాల్ నిర్మాణానికి ఎదురవుతున్న సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి, పనులు త్వరగా ప్రారంభించేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ సందర్భంగా విద్యుత్ స్తంభాల తరలింపుపై అధికారులతో చర్చించారు. పోల్స్ షిఫ్టింగ్ పనులను వెంటనే పూర్తి చేస్తామని విద్యుత్ శాఖ ఏడీ హామీ ఇచ్చారు. విద్యుత్ స్తంభాల తరలింపు పూర్తయిన వెంటనే రిటైనింగ్ వాల్ నిర్మాణ పనులు ప్రారంభమయ్యేలా చర్యలు తీసుకోవాలని పరమేశ్వర్ రెడ్డి అధికారులను కోరారు.ఈ



కార్యక్రమంలో టీజీస్పడీసీల్ డి ఈ రవీందర్ ఏ ఈ నిఖిల్, డి ఈ వెనీల్ గౌడ్ ఏ ఈ రాజ్ కుమార్
మోదుగు మోహన్ రెడ్డి రంగనాథ్ గౌడ్
శేషసాయి నగర్ కాలనీ అధ్యక్షులు
అచ్చన శ్రీనివాస్, రాకేష్ నాయక్ , సల్లా ప్రభాకర్ రెడ్డి,నర్సయ్య, శ్రీనివాస్ రెడ్డి వెంకటేశ్వరరావు, పూజారి హనుమంతు , పవన్ కుమార్, సురేష్, నరసింహారెడ్డి , విప్లవ్ రెడ్డి, ప్రశాంత్, వేణుగోపాల్ రెడ్డి, హనుమంతు, అనిల్ రెడ్డి, శివశంకర్ ,చారి, సోమిరెడ్డి, జగన్ రెడ్డి, వెంకటేశ్వర్లు కె., శ్రీనివాస్ జి., పి.సి. రావు, శ్యామ్, సందీప్, సత్తిరెడ్డి, గాలయ్య, నాగేష్, ఓబుల్ రెడ్డి, నారాయణ రెడ్డి, సమ్మయ్య, కొండల్ రెడ్డి, కృష్ణంరాజు, దీపక్, శ్రీనివాస్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.



తెలంగాణ భవన్‌లో కేటీఆర్‌ను కలిసిన గోలి శ్రీనివాస్ రెడ్డి





తలకొండపల్లి,నవంబర్ 10 (ప్రజాజ్యోతి): తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్,మాజీ మంత్రి కేటీఆర్‌ను తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా కల్వకుర్తి మాజీ వైస్ ఎంపీపీ గోవర్ధన్ యొక్క కుమార్తె వివాహానికి హాజరుకావాలని కోరుతూ వివాహ ఆహ్వాన పత్రికను అందజేశారు.అనంతరం కల్వకుర్తి నియోజకవర్గంలోని పలు సమస్యలను కేటీఆర్ దృష్టికి తీసుకెళ్లారు.నియోజకవర్గంలో రైతులు,యువత,గ్రామాల్లో నెలకొన్న సమస్యలపై వివరంగా చర్చించారు.ప్రజా సమస్యల పరిష్కారం కోసం పార్టీ శ్రేణులు క్షేత్రస్థాయిలో పనిచేయాలని కేటీఆర్ సూచించినట్లు తెలిపారు.అలాగే ఉమ్మడి మహబూబ్‌నగర్, రంగారెడ్డి, హైదరాబాద్ జిల్లాల గ్రాడ్యుయేట్ ఓటరు నమోదు కార్యక్రమంపై చర్చించారు.గ్రాడ్యుయేట్ ఓటరు నమోదులో యువత,పట్టభద్రులు పెద్ద ఎత్తున పాల్గొనేలా అవగాహన కల్పించాలని,గ్రామ గ్రామానా నమోదు కార్యక్రమాన్ని వేగవంతం చేయాలని కేటీఆర్ తెలిపారు.ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు కృషి చేయాలని గోలి శ్రీనివాస్ రెడ్డికి కేటీఆర్ సూచించారు.వారితో పాటు మాజీ శాసనసభ్యులు జైపాల్ యాదవ్ ఉన్నారు.ఈ కార్యక్రమంలో కల్వకుర్తి మండలం బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సింగం విజయ్ గౌడ్,మాజీ వైస్ ఎంపీపీ అనిల్ కుమార్,మాజీ సర్పంచ్ కృష్ణ రెడ్డి,నాయకులు సుభాష్,బుచ్చిబాబు,బుజ్జి,శేఖర్,పలువురు నాయకులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

చేవెళ్లలో వ్యక్తి అదృశ్యం

వారం రోజులుగా ఆచూకీ లేదు

కనిపిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వండి



చేవెళ్ల నవంబర్ 10(ప్రజా జ్యోతి): చేవెళ్ల మండలం కేసారం గ్రామానికి చెందిన కావలి రవీందర్ (39) అదృశ్యమయ్యాడు. ఈ నెల 2న మధ్యాహ్నం 12 గంటల సమయంలో ఇంటి నుంచి బయటకు వెళ్లిన ఆయన తిరిగి రాకపోవడంతో కుటుంబ సభ్యులు ఆందోళన చెందుతున్నారు. బంధువులు, తెలిసినవారి వద్ద వెతికినా ఆచూకీ లభించకపోవడంతో మంగళవారం తండ్రి కావలి నారాయణ చేవెళ్ల పోలీసులను ఆశ్రయించి ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు వివరాల ప్రకారం.. రవీందర్ మద్యానికి బానిసై అప్పుడప్పుడు ఇంటి నుంచి వెళ్లి వారం రోజుల తర్వాత తిరిగి వచ్చేవాడని తండ్రి తెలిపారు. గతంలో భార్యతో తరచూ గొడవలు జరగడంతో అక్టోబర్‌లో విడాకులు తీసుకున్నట్లు పేర్కొన్నారు. ఈ నెల 3న తన కుమార్తె మాధవితో ఫోన్‌లో మాట్లాడిన రవీందర్.. ఆ తర్వాత నుంచి ఫోన్ స్విచ్ఛాఫ్ వస్తోందని తెలిపారు. అప్పటి నుంచి అతడి ఆచూకీ తెలియడం లేదని పోలీసులకు వివరించారు.

ఆచూకీ తెలిస్తే సమాచారం ఇవ్వండి

తప్పిపోయిన రవీందర్ వయస్సు 39 సంవత్సరాలు, ఎత్తు సుమారు 5.5 అడుగులు, చామనచాయ కలిగి ఉంటాడని, తెలుగు మాట్లాడతాడని పోలీసులు తెలిపారు. ఆయన ఆచూకీ తెలిసినవారు లేదా ఎక్కడైనా కనిపించిన వారు వెంటనే చేవెళ్ల పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలని అలాగే ఫోన్ నంబర్: 9346816705 సంప్రదించాలని కోరారు.

సంప్రదాయ వైభవంతో అంబరాన్నంటిన యాదవుల సదర్ సంబరాలు



అల్వాల్ నవంబర్ 10 ప్రజా జ్యోతి స్థానిక యాదవ సంఘం ఆధ్వర్యంలో సదర్ ఉత్సవాలను అత్యంత వైభవంగా, ఉత్సాహభరిత వాతావరణంలో నిర్వహించారు. యాదవ సంప్రదాయాలు, సంస్కృతి, ఐక్యతను చాటిచెప్పేలా జరిగిన ఈ వేడుకల్లో సంఘం సభ్యులు, స్థానిక నాయకులు, పలువురు ప్రముఖులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మైనంపల్లి హనుమంతరావు తన బృందంతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి విచ్చేసిన విశిష్ట అతిథులందరినీ నిర్వాహకులు శాలువాలు, సన్మానాలతో ఘనంగా సత్కరించారు. అలాగే వివిధ విభాగాల్లో ప్రతిభ కనబరిచిన ఉత్తమ దున్నపోతులకు ప్రత్యేక బహుమతులను అందజేశారు. ఈ బహుమతుల ప్రదాన కార్యక్రమం వేడుకలకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.ఈ వేడుకల్లో 190వ డివిజన్ మాజీ కార్పొరేటర్ రాజ్ జితేందర్ నాథ్ పాల్గొని యాదవ సంఘం సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. సదర్ ఉత్సవాలను ఇంతటి ఘనంగా నిర్వహించడం అభినందనీయమని పేర్కొంటూ, కార్యక్రమ విజయవంతానికి కృషి చేసిన నిర్వాహక కమిటీ సభ్యులను, యాదవ సంఘం ప్రతినిధులను అభినందించారు. తరతరాలుగా వస్తున్న సంప్రదాయాలు, సంస్కృతీ సంపదను కాపాడుతూ భావితరాలకు అందించడంలో ఇలాంటి వేడుకలు కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు.సాంప్రదాయ కళలు, సాంస్కృతిక వైభవం, సమాజ ఐక్యతను ప్రతిబింబించిన ఈ సదర్ ఉత్సవాలు ఆనందోత్సాహాల మధ్య ముగిశాయి.

నార్సింగి సర్కిల్ లో నో బిన్ -- నో ట్రేడ్ కార్యక్రమంలో భాగంగా విస్తృత తనిఖీలు

నిబంధనలు పాటించని వ్యాపారులకు రూ.3,200 జరిమానా విధింపు





రాజేంద్రనగర్, నవంబర్ 10 (ప్రజా జ్యోతి) సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్, శేరిలింగంపల్లి జోన్, నార్సింగి సర్కిల్-45 పరిధిలోని 126వ వార్డు గండిపేటలో నో బిన్ -- నో ట్రేడ్ కార్యక్రమంలో భాగంగా విస్తృత తనిఖీలు నిర్వహించారు. 126వ వార్డు పరిధిలోని జన్వాడ, మిజ్జగూడ మరియు గౌలిదొడ్డి గ్రామాల్లోని వ్యాపార సముదాయాలను మున్సిపల్ అధికారులు తనిఖీ చేశారు. ప్రతి వ్యాపారస్తుడు తప్పనిసరిగా డస్ట్‌బిన్లు ఏర్పాటు చేసుకోవాలని, తడి చెత్త, పొడి చెత్తను వేర్వేరుగా సేకరించాలని సూచించారు. దుకాణాల పరిసరాల్లో చెత్తను రోడ్లపై వేయకుండా పరిశుభ్రత పాటించాలని అవగాహన కల్పించారు. నిబంధనలు పాటించని వ్యాపారులపై చర్యలు తీసుకుని మొత్తం రూ.3,200 జరిమానా విధించారు. మున్సిపల్ నిబంధనలు ప్రతి వ్యాపారి తప్పనిసరిగా పాటించాలని, పరిశుభ్ర వాతావరణాన్ని కల్పించడమే లక్ష్యంగా నో బిన్ -- నో ట్రేడ్ కార్యక్రమాన్ని నిరంతరం కొనసాగిస్తామని అధికారులు తెలిపారు.

ప్రజలకు తాగునీరు అందించడమే లక్ష్యం

సొంత నిధులతో బోరు.. నీటి ఎద్దడి లేకుండా చర్యలు తీసుకుంటా

సర్పంచ్ ఫులుమామిడి అశోక్



చేవెళ్ల, నవంబర్ 10 (ప్రజా జ్యోతి): గ్రామ ప్రజలు తాగునీటి కోసం ఇబ్బందులు పడకూడదనే ఉద్దేశంతో సొంత నిధులతో బోరు వేయించి తాగునీటి సౌకర్యం కల్పించినట్లు నాంచెరి గ్రామ సర్పంచ్ అశోక్ తెలిపారు. గ్రామంలో నెలకొన్న నీటి ఎద్దడిని గుర్తించి ప్రజల అవసరాల దృష్ట్యా ఈ నిర్ణయం తీసుకున్నామని పేర్కొన్నారు. ప్రజలకు కనీస అవసరమైన తాగునీటిని అందించడం తమ బాధ్యతగా భావిస్తున్నామని అన్నారు. గ్రామ అభివృద్ధితో పాటు ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని, గ్రామంలో తాగునీటి సమస్య తలెత్తకుండా అవసరమైన చర్యలు తీసుకుంటానని తెలిపారు. తన చొరవతో బోరు వేయించి నీటి వసతి కల్పించడంపై గ్రామస్థులు హర్షం వ్యక్తం చేస్తూ కృతజ్ఞతలు తెలిపారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ఎం ఎం సి అధికారులతో సమీక్షా సమావేశం

అధికారులకు పలు సమస్యలపై దిశానిర్దేశం అభివృద్ధి పనుల్లో వేగం పెంచాలని ఆదేశాలు

ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



ఉప్పల్, నవంబర్ 10, (ప్రజాజ్యోతి): ఉప్పల్ నియోజకవర్గ పరిధిలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారమే ప్రధాన లక్ష్యంగా ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి గారు కాప్రా మున్సిపల్ కార్యాలయంలో ఎం ఎం సి అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఉప్పల్, నాచారం, కాప్రా డీసీ లు ఆనంద్, నిత్యానంద్,రవీందర్ సాగర్ గార్ల అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు ఈ సందర్భంగా నియోజకవర్గ పరిధిలోని వివిధ ప్రాంతాల్లో నెలకొన్న ప్రజా సమస్యలు, పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులు, మౌలిక సదుపాయాల కల్పన, పారిశుద్ధ్యం, రోడ్లు, డ్రైనేజీ, వీధి దీపాలు, టౌన్ ప్లానింగ్, దోమల నివారణ, ఫుడ్ సేఫ్టీ తదితర అంశాలపై అధికారులతో సమగ్రంగా చర్చించారు.ప్రజల నుంచి వస్తున్న ఫిర్యాదులను నిర్లక్ష్యం చేయకుండా తక్షణమే స్పందించాలని, క్షేత్రస్థాయిలో పర్యటించి సమస్యల తీవ్రతను గుర్తించి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అధికారులకు స్పష్టం చేశారు.మంజూరైన అభివృద్ధి పనులను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని, పెండింగ్‌లో ఉన్న పనులకు సంబంధించి స్పష్టమైన కార్యాచరణ రూపొందించాలని ఆదేశించారు. ప్రజలకు ఇబ్బందులు కలిగించే సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించి, అధికారులు బాధ్యతాయుతంగా పనిచేయాలని సూచించారు.

ఈ సమావేశంలో సంబంధిత బస్తీల బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కాలనీ సంక్షేమ సంఘాల ప్రతినిధులు తమ ప్రాంతాల్లోని సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. వారి సమస్యలను స్వయంగా విన్న ఎమ్మెల్యే , సంబంధిత అధికారులతో మాట్లాడి వాటి పరిష్కారానికి అవసరమైన చర్యలు చేపట్టాలని సూచించారు.ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించడం, ప్రతి బస్తీని అభివృద్ధి పథంలో నడిపించడం తన ప్రాధాన్యత అని, ప్రజా సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యానికి తావులేదని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి స్పష్టం చేశారు. ఉప్పల్ నియోజకవర్గ అభివృద్ధి కోసం అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేస్తూ ప్రజలకు జవాబుదారీగా ఉండాలని పిలుపునిచ్చారు.

నిరుపేద కుటుంబానికి అండగా ఉప్పల చారిటబుల్ ట్రస్ట్

ఇంటి నిర్మాణానికి ఫినిషింగ్ కొరకు సిమెంట్ అందజేత



తలకొండపల్లి, నవంబర్ 10 (ప్రజాజ్యోతి): రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలంలోని నిరుపేద కుటుంబానికి ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ అండగా నిలిచింది.పోతుగంటి రామయ్య,తండ్రి పోశయ్య కుటుంబానికి ఇంటి నిర్మాణంలో ఫినిషింగ్ పనుల కొరకు రాష్ట్ర మాజీ మిషన్ భగీరథ వైస్ చైర్మన్,ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్,స్థానిక మాజీ జడ్పీటీసీ ఉప్పల వెంకటేష్ తన ట్రస్టు ద్వారా సిమెంట్ ఇప్పించారు.ఎంతో కష్టంతో ఇంటి నిర్మాణం చేపట్టిన రామయ్య కుటుంబం ఫినిషింగ్ పనులకు సిమెంట్ కోసం ఇబ్బంది పడుతుందని తెలుసుకున్న వెంటనే వెంకటేష్ స్పందించి సిమెంట్ అందజేయడం పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.పేద కుటుంబాలకు సాయం చేయడమే తన ట్రస్ట్ లక్ష్యమని,ఎవరైనా ఇబ్బందుల్లో ఉంటే తన దృష్టికి తీసుకురావాలని ఈ సందర్భంగా వెంకటేష్ అన్నారు.ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా గతంలో కూడా ఎన్నో పేద కుటుంబాలకు,విద్యార్థులకు,అనారోగ్యంతో బాధపడుతున్న వారికి అండగా నిలిచామని, మునుముందు కూడా సేవా కార్యక్రమాలు కొనసాగిస్తామని ఆయన తెలిపారు.ఈ సందర్భంగా సహాయం పొందిన ఆ కుటుంబ సభ్యులు ఉప్పల వెంకటేష్ కు ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లలిత జ్యోతయ్య,ఉప సర్పంచ్ నూకం కోటేశ్వర్ ముదిరాజ్,మాజీ వార్డు సభ్యులు విఠల్ ముదిరాజ్,పుల్లారెడ్డి దశరథం తదితరులు పాల్గొన్నారు.

కేటీఆర్‌కు దీపావళి శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి



అల్వాల్ నవంబర్ 10 (ప్రజా జ్యోతి) మల్కాజ్‌గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి సోమవారం హైదరాబాద్‌లోని బీఆర్ఎస్ భవన్‌లో బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి, సిరిసిల్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల తారక రామారావు (కేటీఆర్)ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కేటీఆర్‌కు దీపావళి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.దీపావళి పర్వదినం ప్రజలందరి జీవితాల్లో నూతన వెలుగులు నింపాలని, ప్రతి ఒక్కరికీ సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, శాంతి, సిరిసంపదలు కలగాలని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ఆకాంక్షించారు. పండుగ వేళ పరస్పర స్నేహభావం, సోదరభావం, ఆనందం ప్రతి ఇంటా వెల్లివిరియాలని అభిలషించారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు హేమంత్ పటేల్, విజయ్ రెడ్డి, మురళి నాయుడు, వెంకటేష్, శ్రీధర్, అశ్విద్ రెడ్డితో పాటు పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బోడుప్పల్ సర్కిల్ పరిధిలో రూ.1.25 కోట్లతో సీసీ రోడ్ల అభివృద్ధి పనులు ప్రారంభం

మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్ చేతుల మీదుగా పనులకు శ్రీకారం









బోడుప్పల్ ప్రజా జ్యోతి ప్రతినిధి: మేడ్చల్--మల్కాజిగిరి కార్పొరేషన్ పరిధిలోని బోడుప్పల్ సర్కిల్, చెంగిచెర్ల డివిజన్‌లో గల శుభోదయ కాలనీ, గ్రీన్ సిటీ కాలనీ, శ్రీలక్ష్మీనగర్, వివేక్ నగర్, లెక్చరర్స్ కాలనీలలో మొత్తం రూ. 1 కోటి 25 లక్షల వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్ల అభివృద్ధి పనులను బోడుప్పల్ మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్ ప్రారంభించారు.ఈ సందర్భంగా అజయ్ యాదవ్ మాట్లాడుతూ, కాలనీలలో మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రాధాన్యతనిస్తూ ప్రజలకు మెరుగైన రహదారి సౌకర్యాలు కల్పించేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. స్థానిక ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బోడుప్పల్ మాజీ డివిజన్ అధ్యక్షులు పొగుల నర్సింహారెడ్డి, మాజీ డిప్యూటీ మేయర్ కొత్త శ్రావంతి కిషోర్ గౌడ్, చెంగిచెర్ల డివిజన్ అధ్యక్షులు పొగుల దిలీప్ రెడ్డి, బోడుప్పల్ డివిజన్ అధ్యక్షులు బొమ్మక్ కళ్యాణ్, మాజీ కార్పొరేటర్ సింగిరెడ్డి పద్మారెడ్డి, స్థానిక కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, కాలనీ సంక్షేమ సంఘాల ప్రతినిధులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

ఉప్పల్ మినీ శిల్పారామంలో స్టేట్ హ్యాండ్లూమ్ ఎక్స్పో

అలరించిన కూచిపూడి నృత్యం



ఉప్పల్, నవంబర్ 10,(ప్రజా జ్యోతి): ఉప్పల్ మినీ శిల్పారామం లో డెవలప్మెంట్ కమీషనర్ హ్యాండ్లూమ్స్, మినిస్ట్రీ అఫ్ టెక్స్టైల్స్, గవర్నమెంట్ అఫ్ ఇండియా వారి ఆధ్వర్యం లో "స్టేట్ హ్యాండ్లూమ్ ఎక్స్పో " నిర్వహించడం జరుగుతుంది. భారతదేశం లోని వివిధ రాష్ట్రాలకి చెందిన చేనేత కళాకారులూ శిల్పారామం ఉప్పల్ లో వారి ఉత్పత్తులు అమ్మకానికి ప్రదర్శిస్తున్నారు. ఈరోజు సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా ఆర్యన్ ఆర్ట్స్ అకాడమీ వారి శిష్య బృందం చే కూచిపూడి నృత్య ప్రదర్శన ఎంతగానో అలరించింది. వినాయక కౌతం, పుష్పాంజలి, గరుడ గమన, కొలువైతివారంగా సాయి, తుళువ శబ్దం, రామదాసు కీర్తన, కొలువైఉన్నదే, అన్నమాచార్య కీర్తన , ధరఁగం అంశాలను కళాకారులూ మృదుల, హరిణి, అద్వైత, చారిత్రిక, ఇషిక, అవికా, గాయత్రీ, తేజశ్రీ, శివాని, అక్షిత మొదలైన వారు ప్రదర్శించి మెప్పించారు.

గుండెపోటుతో మాజీ సర్పంచ్ మృతి





ధారూర్, నవంబర్ 10 (ప్రజా జ్యోతి): మండల పరిధిలోని గడ్డమీదగంగారం గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ కుర్వ చంద్రయ్య (50) మంగళవారం ఆకస్మికంగా గుండెపోటుతో మృతి చెందారు. రోజువారీ వ్యవసాయ పనుల్లో భాగంగా పొలానికి వెళ్లిన చంద్రయ్య పత్తి సంచులను బైక్‌పై ఇంటికి తీసుకొచ్చారు. అనంతరం ఇంట్లోకి వెళ్లిన ఆయన ఎంతసేపటికీ బయటకు రాకపోవడంతో కుటుంబ సభ్యులకు అనుమానం కలిగింది. దీంతో వారు వెళ్లి చూడగా చంద్రయ్య అప్పటికే మృతిచెంది కనిపించారు. ఆయన ఆకస్మిక మరణంతో కుటుంబ సభ్యులు విషాదంలో మునిగిపోయారు.

చంద్రయ్య మరణం పార్టీకి తీరని లోటు

చంద్రయ్య మృతి బీఆర్ఎస్ పార్టీకి తీరని లోటని వికారాబాద్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ అన్నారు. ఆయన అకాల మరణం పట్ల తీవ్ర సంతాపం వ్యక్తం చేస్తూ, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. చంద్రయ్య ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి, సీనియర్ నాయకుడు వేణుగోపాల్ రెడ్డి, గ్రామ సర్పంచ్, పార్టీ నాయకులు, కార్యకర్తలు సంతాపం వ్యక్తం చేశారు.

కరువు ప్రభావంతో నష్టపోతున్న రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి -- కావలి సురేష్

పంటలకు గిట్టుబాటు ధర ప్రకటించాలని సీపీఐ ఆధ్వర్యంలో ధర్నా



ఇబ్రహీంపట్నం నవంబర్ 10 ప్రజాజ్యోతి: దేశవ్యాప్తంగా కరువు ప్రభావంతో సాగునీరు అందక రైతులు పంటలు సాగు చేయలేక తీవ్రంగా నష్టపోతున్నారని, కరువు బారిన పడిన రైతులను ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలని సీపీఐ ఇబ్రహీంపట్నం మండల కార్యదర్శి కావలి సురేష్ డిమాండ్ చేశారు. ఈరోజు రంగారెడ్డి జిల్లా కార్యాలయం ముందు సీపీఐ ఆధ్వర్యంలో రైతుల సమస్యల పరిష్కారం కోసం ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కావలి సురేష్ మాట్లాడుతూ... సాగునీరు లేక పంటలు పండక రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే స్పందించి కరువు రైతులకు నష్టపరిహారం అందించాలని, పంటలకు గిట్టుబాటు ధర ప్రకటించాలని, రైతులకు అండగా నిలవాలని డిమాండ్ చేశారు. పోలీసులు గేటు లోపలికి వెళ్ళనీకపోవడంతో కొద్దిసేపు పోలీసులు కార్యకర్తల మధ్య ఉద్రిక్తత చోటుచేసుకుంది. ఈ ధర్నా కార్యక్రమంలో వివిధ జిల్లాలు, మండలాల నుంచి వచ్చిన సీపీఐ మండల కార్యదర్శులు నాయకులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యురాలు పోచమోని నీలమ్మ, ఇబ్రహీంపట్నం మున్సిపల్ కార్యదర్శి బండి నరసింహ, మేకల రామకృష్ణ, రాజు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఎస్ డి వేముల శ్రీనివాస్ ని కలిసిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

సీ ఎం ఆర్ ఎఫ్- ఎల్ ఓ సి మంజూరు, పెండింగ్ అంశాలపై చర్చ





ఉప్పల్ నవంబర్ 10 ప్రజా జ్యోతి సి ఎం ఆర్ ఎఫ్ -- ఎల్ ఓ సి అంశాలపై ఓ ఎస్ డి వేముల శ్రీనివాస్‌ను కలిసిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) కింద జారీ అయ్యే ఎల్ ఓ సి లకు సంబంధించిన అంశాలపై ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఓ ఎస్ డి వేముల శ్రీనివాస్ ను కలిశారు. ఈ సందర్భంగా ఉప్పల్ నియోజకవర్గానికి చెందిన పేద, మధ్యతరగతి కుటుంబాలకు వైద్య చికిత్సల కోసం అవసరమైన సీఎంఆర్ ఎఫ్ ఎల్ ఓ సి ల మంజూరు, పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులు, సంబంధిత సమస్యలపై ఎమ్మెల్యే ఓ ఎస్ డి వేముల శ్రీనివాస్ తో చర్చించారు.అర్హులైన బాధితులకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా సకాలంలో ఆర్థిక సహాయం అందేలా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే కోరారు. ప్రజలకు వైద్యపరంగా ఇబ్బందులు కలగకుండా సీఎంఆర్ఎఫ్ -ఎల్ ఓ సి ప్రక్రియను వేగవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. ప్రజల ఆరోగ్య అవసరాలకు ప్రభుత్వం అందిస్తున్న సహాయాన్ని అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరేలా తన వంతు కృషి చేస్తానని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి తెలిపారు.

విలేకరులకు అవమానం..సీనియర్లకు అన్యాయం

కూకట్‌పల్లిలో అంతర్గత అసంతృప్తి జ్వాలలు

కాంగ్రెస్‌లో కుల సంఘ నాయకుని పెత్తనం?

జెండా మోసినోళ్లకు గుర్తింపు లేదు

పార్టీ జెండా మోసినోళ్లు పక్కన

పదవులు అనుభవించేవాళ్లు ముందా?

ఐక్యత గురించి ఉపన్యాసాలు

ఆచరణలో మాత్రం ఆధిపత్య పోరాటాలు

పార్టీ బలోపేతం పేరుతో వ్యక్తిగత ఆధిపత్యం

ఏళ్ల తరబడి జెండా మోసిన వారికి దక్కని గౌరవం

ఐక్యతపై నాయకత్వం హితవు

కూకట్‌పల్లి నవంబర్ 10(ప్రజా జ్యోతి):- కూకట్‌పల్లి కాంగ్రెస్‌లో అంతర్గత అసంతృప్తి అగ్గిరాజుకుంటోంది. పార్టీ బలోపేతం గురించి పెద్ద పెద్ద మాటలు వినిపిస్తున్నా.. ఆ మాటలకు ఆచరణకు పొంతన ఎక్కడుందనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. పార్టీ కోసం కష్టపడిన వారికి గుర్తింపు కరువు.. సీనియర్లకు సముచిత గౌరవం కరువు.. మరోవైపు వ్యక్తిగత ఆధిపత్య ప్రదర్శనలకు మాత్రం కొదవలేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. అధికారం వచ్చిందని ఆకాశానికి ఎగిరితే.. పార్టీ పునాదులు బలపడతాయా? లేక నాయకుల మధ్య అహంకార గోడలు మరింత ఎత్తవుతాయా?

విలేకరులంటే అంత చులకనా?

కూకట్‌పల్లిలో కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ,రాష్ట్ర ఉపాధ్యక్షుడుగా చెప్పుకుంటున్న బండి రమేష్ నిర్వహించిన ప్రెస్‌మీట్ వ్యవహారం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. పండుగ రోజున మీడియా ప్రతినిధులను ఆహ్వానించి సుమారు రెండు గంటలపాటు వేచి ఉండేలా చేశారని, చివరకు ప్రశ్నలు అడిగేందుకు కూడా అవకాశం కల్పించలేదనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. మీడియాను పిలవడం ప్రచారం కోసం.. ప్రశ్నలకు సమాధానం చెప్పడం మాత్రం ఇబ్బందా? విలేకరులు సమయం కేటాయించాలి.. వేచి ఉండాలి.. ప్రశ్నించే అవకాశం మాత్రం ఉండకూడదా? ఇదేనా ప్రజాస్వామ్య విలువలకు ఇచ్చే



గౌరవం? వార్తల్లో కనిపించాలనే తాపత్రయం ఉన్నప్పుడు ప్రశ్నలకు సమాధానం చెప్పే సంస్కారం కూడా ఉండాలని మీడియా వర్గాలు అభిప్రాయపడుతున్నాయి. ఈ వ్యవహారంపై స్థానిక నాయకత్వం విచారం వ్యక్తం చేస్తూ పత్రికా సోదరులకు క్షమాపణలు కోరినట్లు తెలిపింది.

జేబులో పదవి ఉన్నోళ్లకేనా విలువ?

కాంగ్రెస్ కష్టకాలంలో పార్టీ జెండాను భుజాన వేసుకొని తిరిగిన కూకట్ పల్లి సీనియర్ నాయకులు, కార్యకర్తల పరిస్థితి ఏమిటన్నది ఇప్పుడు ప్రధాన ప్రశ్న. పార్టీ అధికారంలోకి రావడానికి కష్టపడిన వారు ఒకవైపు.. అధికారం వచ్చిన తర్వాత ఇతర పార్టీల నుండి వచ్చి హడావుడి చేసేవారు మరోవైపు అన్నట్లుగా పరిస్థితి మారుతోందనే అసంతృప్తి వ్యక్తమవుతోంది.పార్టీ కోసం పనిచేసిన వారికి గౌరవం ఇవ్వలేని నాయకత్వం.. కొత్తగా పార్టీని ఎలా బలోపేతం చేస్తుంది? సీనియర్ల అనుభవం అవసరం లేనప్పుడు వారి సేవలను గతంలో ఎందుకు ఉపయోగించుకున్నారు? పదవులు ఇచ్చేటప్పుడు పాతవాళ్లు గుర్తుకురారా? పార్టీ అంటే ఒకరిద్దరి సొంత సామ్రాజ్యమా? అనే ప్రశ్నలు వినిపిస్తున్నాయి.

సామాజిక న్యాయం మాటల్లోనేనా?

అన్ని సామాజిక వర్గాలకు సముచిత ప్రాధాన్యం కల్పించాల్సిన కాంగ్రెస్‌లో ఒకే వర్గానికి పెద్దపీట వేస్తున్నారనే విమర్శలు రావడం పార్టీకి మంచిది కాదని నాయకులు పేర్కొంటున్నారు. కాంగ్రెస్ అంటే సమిష్టి నాయకత్వం.. వ్యక్తిగత పెత్తనం కాదని గుర్తుచేస్తున్నారు. అందరినీ కలుపుకొని వెళ్లాల్సిన బాధ్యత ఉన్నవారే విభేదాలకు కారణమైతే కార్యకర్తలు ఎవరిని నమ్మాలి?

ప్రజల్లో కనిపించాలి.. ప్రచారంలో కాదు

ఎన్నికల్లో ఓటమి ఎదురైనవారు ఆత్మపరిశీలన చేసుకోవాల్సిన అవసరం ఉంది. ప్రజల మధ్యకు వెళ్లకుండా, కార్యకర్తలకు అందుబాటులో లేకుండా, పార్టీలో నాయకుల మధ్య చిచ్చులు పెట్టి పక్కన వారితో పాత స్నేహం కొనసాగిస్తే పార్టీ ఎలా బలోపేతం అవుతుందో రాష్ట్ర ముఖ్య నాయకులు ఒకసారి ఆలోచించి నిర్ణయం తీసుకోవాలని కోరుతున్నారు.కేవలం సమావేశాలు, ఫొటోలు, ప్రచారాలతో ప్రజాభిమానం సంపాదించలేరని విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ప్రజల సమస్యలపై పోరాడితేనే నాయకత్వానికి గుర్తింపు వస్తుంది. మైకుల ముందు మాటలు చెప్పడం సులభమే. ప్రజల మధ్య నిలబడి సమస్యలు పరిష్కరించడం అసలైన నాయకత్వానికి పరీక్ష.

ఐక్యతకు ఉపన్యాసాలు కాదు

కూకట్‌పల్లి కాంగ్రెస్‌కు ఇప్పుడు కావాల్సింది వ్యక్తిగత ప్రచారం కాదు.. సమిష్టి నాయకత్వం. సీనియర్లకు గౌరవం, యువతకు ప్రోత్సాహం, మహిళలకు అవకాశాలు, కార్యకర్తలకు గుర్తింపు కల్పించాలి. విలేకరులను గౌరవించాలి. ప్రజాస్వామ్య పద్ధతిలో ప్రశ్నలను స్వీకరించాలి. కాంగ్రెస్ ఎవరి ఇంటి సంస్థ కాదు.. ఎవరి వ్యక్తిగత జాగీరు అంతకన్నా కాదు. కార్యకర్తల చెమటతో నిర్మితమైన పార్టీని వ్యక్తిగత ఆధిపత్యానికి వేదికగా మార్చితే మూల్యం చెల్లించుకోవాల్సి వచ్చేది పార్టీనే.పార్టీని బలోపేతం చేయాలనుకుంటున్నారా? లేక పార్టీలో మీ ఆధిపత్యాన్ని బలోపేతం చేసుకోవాలనుకుంటున్నారా? కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ సమాధానం చెప్పవలసిన అవసరం ఉంది. ఇకనైనా కూకట్ పల్లి నియోజకవర్గ ఇంచార్జీ బండి రమేష్ పార్టీ కార్యకర్తలను, సీనియర్ నాయకులను, మహిళా నేతలను స్థానిక విలేఖర్లతో కలిసి పార్టీ బలోపేతం కోసం కృషి చేస్తారో లేదో వేచి చూడాలి..

కార్యకర్తల సంక్షేమమే సిపిఐ లక్ష్యం.. ఆపదలో ఉన్నవారికి నాయకత్వం భరోసా

సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆందోజు రవీంద్ర చారి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ముత్యాల యాదిరెడ్డి

అబ్దుల్లాపూర్‌మెట్/ నవంబర్ 10 ప్రజా జ్యోతి: భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ)ని నమ్ముకొని పనిచేస్తున్న ప్రతి కార్యకర్తకు పార్టీ నాయకత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆందోజు రవీంద్ర చారి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ముత్యాల యాదిరెడ్డి అన్నారు. కార్యకర్తలు, వారి కుటుంబాలు ఆపదలో ఉన్నప్పుడు పార్టీ అండగా నిలిచి అన్ని విధాలా సహాయ సహకారాలు అందిస్తుందని భరోసా ఇచ్చారు. అబ్దుల్లాపూర్‌మెట్ మండల కార్యవర్గ సభ్యుడు సీహెచ్ నారాయణరెడ్డి గత ఏడాది వృత్తిలో భాగంగా భవనంపై నుంచి ప్రమాదవశాత్తు కిందపడి వెన్నుపూసకు తీవ్ర గాయమైంది. చికిత్స కోసం సుమారు రూ.8 లక్షలు ఖర్చు చేయగా, అప్పటి నుంచి ఇంటి వద్దనే విశ్రాంతి తీసుకుంటున్నారు. కుటుంబ ఆర్థిక పరిస్థితుల నేపథ్యంలో ముఖ్యమంత్రి సహాయ నిధి కోసం దరఖాస్తు చేసుకోగా, సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు సహకారంతో రూ.1.75 లక్షల



ఆర్థిక సాయం మంజూరైంది. ఈ మేరకు మంగళవారం కోహెడలోని నారాయణరెడ్డి నివాసానికి వెళ్లిన సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆందోజు రవీంద్ర చారి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ముత్యాల యాదిరెడ్డి, అబ్దుల్లాపూర్‌మెట్ మండల కార్యదర్శి అజ్మీర హరిసింగ్ నాయక్‌లు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును నారాయణరెడ్డికి అందజేశారు. ఈ సందర్భంగా ఆందోజు రవీంద్ర చారి మాట్లాడుతూ, పార్టీని నమ్ముకొని పనిచేసే ప్రతి కార్యకర్తకు, వారి కుటుంబ సభ్యులకు సీపీఐ నాయకత్వం అండగా ఉంటుందని స్పష్టం చేశారు. కార్మికులు పని ప్రదేశాల్లో తగిన జాగ్రత్తలు పాటించాలని, ప్రతి కార్మికుడు తప్పనిసరిగా లేబర్ కార్డు పొందాలని సూచించారు. లేబర్ కార్డు ద్వారా ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు, ప్రయోజనాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్మికుల భద్రతకు ప్రభుత్వాలు ప్రాధాన్యత ఇవ్వాలని, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి కార్మిక సంక్షేమానికి కృషి చేయాలని అన్నారు. ముత్యాల యాదిరెడ్డి మాట్లాడుతూ, పార్టీని నమ్ముకొని పనిచేస్తున్న ప్రతి కమ్యూనిస్టు కార్యకర్తకు సీపీఐ అండగా నిలుస్తుందని, నారాయణరెడ్డి కుటుంబానికి కూడా పార్టీ ఎల్లప్పుడూ తోడుగా ఉంటుందని భరోసా ఇచ్చారు.

సంక్షేమ వారధి -- సైబరాబాద్ పోలీసు సిబ్బంది కుటుంబాలకు నైపుణ్యాభివృద్ధి

సైబరాబాద్ పోలీస్ కమిషనర్ డాక్టర్ ఎం రమేష్

శేరిలింగంపల్లి,నవంబర్ 10 (ప్రజాజ్యోతి): సైబరాబాద్ పోలీస్ కమిషనర్ డాక్టర్ ఎం రమేష్ ఆధ్వర్యంలో,పోలీసు సిబ్బంది,వారి పిల్లలు మరియు జీవిత భాగస్వాములకు కొత్త నైపుణ్యాలు నేర్చుకుని,ఉపాధి అవకాశాలను అందిపుచ్చు కునేందుకు సంక్షేమ వారధి అనే ప్రత్యేక నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాన్ని ప్రారంభించారు.పోలీసు సిబ్బంది నిరంతరం ప్రజల భద్రత కోసం విధులు నిర్వహిస్తూ ఎంతో సమయం, శ్రమను వెచ్చిస్తుంటారు. వారి సేవలను గుర్తిస్తూ,వారి పిల్లలు,జీవిత భాగస్వాములకు కూడా మంచి భవిష్యత్తు కోసం అవసరమైన నైపుణ్యాలను నేర్చుకునే అవకాశాలు కల్పించాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని రూపొందించారు.ఈ కార్యక్రమం ద్వారా వివిధ సాంకేతిక,వృత్తి విద్యా మరియు ఉపాధికి ఉపయోగపడే రంగాల్లో శిక్షణ అందించనున్నారు. ఈ శిక్షణ ద్వారా ఉద్యోగాలు పొందడం, స్వయం ఉపాధి ప్రారంభించడం లేదా తమ ఆసక్తికి అనుగుణంగా మంచి కెరీర్‌ను నిర్మించుకోవడానికి అవకాశం ఉంటుంది.

సంక్షేమ వారధి కార్యక్రమంలో అందించే కోర్సులు:

1. కంప్యూటర్ బేసిక్స్ ఎం ఎస్ ఆఫీస్,2. ఏఐ టూల్స్ -- డాక్యుమెంట్ల తయారీ, డేటా సేకరణ విశ్లేషణ,3. సిసి టీవీ రిపేరింగ్,4. వెల్డింగ్,5. సోలార్ టెక్నాలజీ,6. డ్రోన్ టెక్నీషియన్ శిక్షణ,
7. 3డి ప్రింటింగ్,8.ఎలక్ట్రిక్ వెహికల్ టెక్నాలజీ
9. సి ఎన్ సి సంబంధిత సాఫ్ట్‌వేర్,10.కంప్యూటర్ హార్డ్‌వేర్,11.ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్,12. మొబైల్ రిపేరింగ్,13. సెమీకండక్టర్ టెక్నాలజీ,14. ఇండస్ట్రియల్ ఆటోమేషన్,15. కాస్మటాలజీ



16. ఫ్యాషన్ డిజైనింగ్,17. స్కిల్ ఇండియా కార్యక్రమాల ఈ కోర్సులకు సంబంధించిన పూర్తి వివరాలు,శిక్షణ విధానం,ఇతర అంశాలను తెలియజేయడానికి 2026 నవంబర్ 11న అవగాహన కార్యక్రమం నిర్వహిస్తున్నారు.ఈ కార్యక్రమం అనంతరం శిక్షణ తరగతులు ప్రారంభమవుతాయి.సంక్షేమ వారధి ద్వారా పోలీసు సిబ్బంది పిల్లలు మరియు జీవిత భాగస్వాములు తమ ఆసక్తికి అనుగుణంగా కొత్త నైపుణ్యాలను నేర్చుకుని, ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగేందుకు సైబరాబాద్ పోలీస్ శాఖ మంచి అవకాశాన్ని కల్పిస్తోంది.ప్రజల భద్రత కోసం నిరంతరం పనిచేసే పోలీసు సిబ్బంది సంక్షేమంతో పాటు, వారి పిల్లలు,జీవిత భాగస్వాముల అభివృద్ధి, భవిష్యత్తుకు కూడా ప్రాధాన్యత ఇవ్వాలనే సైబరాబాద్ పోలీస్ కమిషనర్ డాక్టర్ రమేష్ ఆలోచనకు ఈ కార్యక్రమం నిదర్శనం.



తలకొండపల్లి మండల ఎస్జీటీయూ నూతన కార్యవర్గం ఎన్నిక



తలకొండపల్లి,నవంబర్ 10 (ప్రజాజ్యోతి) రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలంలోని సెకండ్ గ్రేడ్ టీచర్స్ యూనియన్ (ఎస్జీటీయూ) నూతన మండల కమిటీ ఎన్నికలు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం జరిగాయి.ఈ ఎన్నికలు రాష్ట్ర ఎస్జీటీయూ సహా ప్రధాన కార్యదర్శి పండుగ అంజయ్య,జిల్లా అధ్యక్షుడు గణేష్ ఆధ్వర్యంలో నిర్వహించారు.మండలంలని వివిధ పాఠశాలల నుంచి ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో హాజరై నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.నూతన కమిటీలో మండల అధ్యక్షుడిగా మల్లేష్, ఉపాధ్యక్షులుగా బి.రాఘువేందర్,జి. అనంతయ్య, ప్రధాన కార్యదర్శిగా సరిత్, కోశాధికారిగా రవికుమార్,జిల్లా కార్యదర్శిగా కబీర్ లు ఏకాగ్రీవంగా ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన మండల అధ్యక్షుడు మల్లేష్ మాట్లాడుతూ...తనపై నమ్మకంతో మండల అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్న ఉపాధ్యాయులందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ప్రాథమిక విద్యా బలోపేతానికి, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి,ఎస్జీటీయూ సంఘం మరింత బలోపేతం చేయడానికి తన వంతు కృషి చేస్తానని పేర్కొన్నారు.ఉపాధ్యాయుల సంక్షేమం,విద్యార్థుల భవిష్యత్తు, పాఠశాలల అభివృద్ధి కోసం నూతన కార్యవర్గం ఐక్యంగా పని చేస్తుందని ఈ సందర్భంగా నాయకులు తెలిపారు.నూతన కార్యవర్గ సభ్యులను ఉపాధ్యాయులు అభినందించారు.

దూలపల్లిలో 60 గజాల ప్లాట్ పంచాయితీ.. బీఆర్ఎస్ నాయకుల అండదండలతోనేనా?

ప్లాట్ నంబర్ 37పై లోకాయుక్తలో కేసు.. అయినా కొనసాగుతున్న వివాదం!



దూలపల్లి నవంబర్ 10 ప్రజా జ్యోతి :- దూలపల్లి పరిధిలోని 60 గజాల స్థలం, ప్లాట్ నంబర్ 37 వ్యవహారం తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ఈ స్థలానికి సంబంధించి లోకాయుక్తలో కేసు కొనసాగుతున్నప్పటికీ వివాదం మాత్రం కొలిక్కి రావడం లేదు. ఈ వ్యవహారం వెనుక బీఆర్ఎస్ నాయకుల అండదండలు ఉన్నాయనే ఆరోపణలు స్థానికంగా వినిపిస్తున్నాయి. చిన్న స్థలమైన 60 గజాల ప్లాట్‌పై ఇంతటి వివాదం ఎందుకు నెలకొంది? రాజకీయ పలుకుబడిని అడ్డుపెట్టుకొని వ్యవహారాన్ని తమకు అనుకూలంగా మలుచుకునే ప్రయత్నాలు జరుగుతున్నాయా? అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి.లోకాయుక్తలో కేసు ఉన్న నేపథ్యంలో సంబంధిత అధికారులు ఇప్పటికైనా స్పందించి ప్లాట్ నంబర్ 37కు సంబంధించిన భూమి రికార్డులు, హక్కులు, లావాదేవీలపై సమగ్ర విచారణ చేపట్టాలి. రాజకీయ ఒత్తిళ్లకు తలొగ్గకుండా వాస్తవాలను వెలుగులోకి తీసుకొచ్చి బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

నేడు తలకొండపల్లి యూనియన్ బ్యాంక్ 108వ స్థాపన దినోత్సవ వేడుకలు

తలకొండపల్లి, నవంబర్ 10 (ప్రజాజ్యోతి) తలకొండపల్లి మండల కేంద్రంలోని యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా శాఖలో నేడు 108వ స్థాపన దినోత్సవ వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించనున్నారు.ఈ సందర్భంగా బుధవారం సాయంత్రం 4:30 గంటలకు బ్యాంక్ శాఖలో ప్రత్యేక కార్యక్రమం ఏర్పాటు చేశారు.ఈ వేడుకలకు ఖాతాదారులు, ప్రజాప్రతినిధులు, వ్యాపారులు,వివిధ రంగాల ప్రముఖులు పెద్ద సంఖ్యలో హాజరుకావాలని శాఖ మేనేజర్ మరియు సిబ్బంది కోరారు.108 సంవత్సరాలుగా ప్రజలకు విశ్వసనీయమైన బ్యాంకింగ్ సేవలు అందిస్తూ,ప్రజల అభివృద్ధిలో భాగస్వామిగా నిలుస్తున్న యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా తమ ఖాతాదారుల ఆదరాభిమానాలతోనే ఈ స్థాయికి చేరిందని నిర్వాహకులు తెలిపారు.ఖాతాదారులందరినీ ఆహ్వానిస్తూ వేడుకలను విజయవంతం చేయాలని కోరారు...

శంషాబాద్ మండలం ముచ్చింతల్ లో మూడో రోజు యత్రీంద్ర సప్తతి వేడుకలు

ముచ్చింతల్ లోని యతీంద్ర సప్తతి ఉత్సవాల్లో అద్భుత ఘట్టం

సామూహిక విష్ణు సహస్రనామ పారాయణంతో గిన్నిస్ ప్రపంచ రికార్డు









రాజేంద్రనగర్, నవంబర్ 10 (ప్రజా జ్యోతి) రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం ముచ్చింతల్ లోని చిన్న జీయర్ స్వామి ఆశ్రమంలో జరుగుతున్న యతీంద్ర సప్తతి ఉత్సవాల్లో మూడో రోజున ఆధ్యాత్మిక చరిత్ర సృష్టించబడింది.త్రిదండి చిన్న జీయర్ స్వామి వారి సమక్షంలో వేలాది మంది భక్తులు సామూహికంగా శ్రీ విష్ణు సహస్రనామ పారాయణం చేసి సరికొత్త రికార్డు నెలకొల్పారు. ఒకే వేదికపై ప్రత్యక్షంగా మరియు ఆన్‌లైన్ మాధ్యమాల ద్వారా పాల్గొన్న భక్తుల సంఖ్య గతంలో ఉన్న రికార్డులన్నింటినీ అధిగమించింది.ఈ అద్భుత ఘట్టాన్ని ప్రత్యక్షంగా పరిశీలించిన గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ ప్రతినిధి, కొత్త ప్రపంచ రికార్డు నమోదైనట్లు అధికారికంగా ప్రకటించారు. అందుకు సంబంధించిన ధ్రువీకరణ పత్రాన్ని పూజ్యశ్రీ చిన్న జీయర్ స్వామి వారికి అందజేశారు.ఈ ప్రకటనతో ముచ్చింతల్ ప్రాంగణం భక్తుల జయజయధ్వానాలు, నామసంకీర్తనలతో ఆధ్యాత్మిక శోభతో పులకించింది. పారాయణంలో పాల్గొన్న ప్రతి భక్తుడి గొంతులో విష్ణు నామస్మరణ మారుమ్రోగింది.

Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s Sai Krishna Publications, Owned by M/s Sai Krishna Publications Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana.
Published at Plot No. 3, Flat No.13, Surya Saroj Apartments, HUDA Complex, Saroornagar Ranga Reddy District.(Hyd) - 500 035, Telangana. Editor : V. SRINIVAS REDDY, cell:9440231967 RNI No. APTEL/2010/36516, prajajyothiadilabad@gmail.com

రాష్ట్ర స్థాయి బ్యాంకర్ల కమిటీ (ఎస్‌ఎల్‌బీసీ), తెలంగాణ





ఖరీఫ్--2026 కరువు సహాయక చర్యలపై ప్రత్యేక ఎస్‌ఎల్‌బీసీ సమావేశం, సెప్టెంబర్ 2026తో ముగిసిన త్రైమాసికానికి 51వ సమీక్షా సమావేశం

స్థలం: స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, స్థానిక ప్రధాన కార్యాలయం (ఎల్‌హెచ్‌ఓ), బ్యాంక్ స్ట్రీట్, కోఠి, హైదరాబాద్

పత్రికా ప్రకటన

తెలంగాణ రాష్ట్ర స్థాయి బ్యాంకర్ల కమిటీ (ఎస్‌ఎల్‌బీసీ) ఆధ్వర్యంలో ఖరీఫ్--2026కు సంబంధించి కరువు సహాయక చర్యలపై ప్రత్యేక సమావేశంతో పాటు, సెప్టెంబర్ 2026తో ముగిసిన త్రైమాసికానికి సంబంధించిన 51వ త్రైమాసిక సమీక్షా సమావేశాన్ని 10.11.2026న హైదరాబాద్‌లోని ప్రజాభవన్‌లో నిర్వహించారు.

ఈ సమావేశానికి హాజరైన ప్రముఖులు:

1ల. శ్రీ భట్టి విక్రమార్క మల్లు గారు, తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ప్రణాళిక మరియు ఇంధన శాఖల మంత్రి.

2ల. శ్రీ తుమ్మల నాగేశ్వరరావు గారు, వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత మరియు జౌళి శాఖల మంత్రి.

3ల. శ్రీ సంజయ్ జాజు, ఐఏఎస్, తెలంగాణ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి.

4ల. శ్రీ సందీప్ కుమార్ సుల్తానియా, ఐఏఎస్, ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి.

5ల. శ్రీ రాహుల్ బొజ్జా, ఐఏఎస్, విపత్తుల నిర్వహణ శాఖ ముఖ్య కార్యదర్శి.

6ల. డాక్టర్ గౌరవ్ ఉప్పల్, ఐఏఎస్, ఆర్థిక మరియు ప్రణాళిక శాఖ కార్యదర్శి.

7ల. శ్రీ కె. సురేంద్ర మోహన్, ఐఏఎస్, వ్యవసాయ శాఖ కార్యదర్శి మరియు వ్యవసాయ ఉత్పత్తుల కమిషనర్ (ఏపీసీ).

8ల. శ్రీమతి మనసా గంగోత్రి కాటా, ఐఆర్ఎస్, భారత ప్రభుత్వ ఆర్థిక సేవల విభాగం డైరెక్టర్.

9ల. శ్రీ చిన్మయ్ కుమార్, రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, హైదరాబాద్ ప్రాంతీయ డైరెక్టర్.

10ల. శ్రీ బి. ఉదయ్ భాస్కర్, నాబార్డ్ చీఫ్ జనరల్ మేనేజర్.

11ల. శ్రీ నీలేష్ ద్వివేది, ఎస్‌బీఐ హైదరాబాద్ సర్కిల్ చీఫ్ జనరల్ మేనేజర్.

12ల. శ్రీ సతీష్ కుమార్, ఎస్‌బీఐ జనరల్ మేనేజర్ మరియు ఎస్‌ఎల్‌బీసీ తెలంగాణ కన్వీనర్.

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంలోని వివిధ శాఖల ఉన్నతాధికారులు, కేంద్ర ప్రభుత్వ అధికారులు, ప్రభుత్వ రంగ బ్యాంకులు, ప్రైవేటు రంగ బ్యాంకులు, ప్రాంతీయ గ్రామీణ బ్యాంకులు (ఆర్ఆర్‌బీలు), స్మాల్ ఫైనాన్స్ బ్యాంకులు, పేమెంట్ బ్యాంకుల ప్రతినిధులు, వ్యవసాయ మరియు సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమల (ఎంఎస్ఎంఈ) సంఘాల ప్రతినిధులు కూడా ఈ సమావేశంలో పాల్గొన్నారు.చచచ ఖరీఫ్--2026 కరువు సహాయక చర్యలపై ప్రత్యేక ఎస్‌ఎల్‌బీసీ సమావేశంలో వివిధ వక్తల ప్రసంగాలుఎస్‌బీఐ జనరల్ మేనేజర్ మరియు ఎస్‌ఎల్‌బీసీ తెలంగాణ కన్వీనర్ శ్రీ సతీష్ కుమార్ ప్రారంభోపన్యాసం చేస్తూ, తెలంగాణలో నెలకొన్న కరువు పరిస్థితుల నేపథ్యంలో బ్యాంకుల ద్వారా రైతులకు అందించాల్సిన సహాయక చర్యలపై గత అక్టోబర్ 31, 2026న నిర్వహించిన భాగస్వామ్య పక్షాల సమావేశంలో జరిగిన చర్చల వివరాలను సభకు వివరించారు.

తెలంగాణ ఉప ముఖ్యమంత్రి శ్రీ భట్టి విక్రమార్క మల్లు ప్రసంగం

తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి శ్రీ భట్టి విక్రమార్క మల్లు మాట్లాడుతూ, రాష్ట్రంలో నెలకొన్న కరువు పరిస్థితుల కారణంగా రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను వివరించారు. కరువు ప్రభావానికి గురైన అర్హులైన రైతులకు అవసరమైన సహకారం అందించాలని బ్యాంకులను కోరారు. అవసరమైన చోట రుణాల పునర్వ్యవస్థీకరణ (లోన్ రీస్ట్రక్చరింగ్), రుణాల చెల్లింపు గడువు పొడిగింపు (రీషెడ్యూలింగ్) చేపట్టాలని, రైతుల అవసరాలకు అనుగుణంగా కొత్త రుణాలను సకాలంలో అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు.ముఖ్యంగా చిన్న, సన్నకారు రైతులు, అర్హులైన కౌలు రైతులు, వ్యవసాయం మరియు అనుబంధ రంగాలపై ఆధారపడి జీవిస్తున్న కుటుంబాలకు ప్రభుత్వం, బ్యాంకుల ద్వారా అందించే సహాయక చర్యలు, రాయితీలపై విస్తృత అవగాహన కల్పించాలని ఆయన స్పష్టం చేశారు.రైతుల ఆదాయాన్ని పెంచడంతో పాటు వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేసేందుకు పంటల వైవిధ్యీకరణ, వ్యవసాయ అనుబంధ కార్యకలాపాలు, శాస్త్రీయ నిల్వ సదుపాయాలు, ఆహార శుద్ధి పరిశ్రమలు (ఫుడ్ ప్రాసెసింగ్), రైతు ఉత్పత్తిదారుల సంఘాల (ఎఫ్‌పీఓల) అభివృద్ధిని ప్రోత్సహించాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా రైతులకు సకాలంలో రుణాలు అందించడం, సహాయక చర్యలను సమర్థవంతంగా అమలు చేయడం, తెలంగాణ అంతటా సమ్మిళిత ఆర్థిక అభివృద్ధిని సాధించడం కోసం బ్యాంకులు, రాష్ట్ర ప్రభుత్వంలోని వివిధ శాఖల మధ్య సన్నిహిత సమన్వయం అవసరమని ఆయన పేర్కొన్నారు. మహిళా సాధికారత, గ్రామీణ ఆర్థికాభివృద్ధిలో స్వయం సహాయక సంఘాల (ఎస్‌హెచ్‌జీలు) పాత్ర ఎంతో కీలకమని గుర్తుచేస్తూ, ఆయా సంఘాలకు బ్యాంకులు చురుకైన ఆర్థిక సహకారం అందించాలని కోరారు. ఉపాధి కల్పన, ఆర్థిక వృద్ధికి సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలు (ఎంఎస్ఎంఈలు), సేవా రంగం ప్రధాన చోదకశక్తులని పేర్కొన్న ఉప ముఖ్యమంత్రి, ఈ రంగాలకు బ్యాంకులు రుణాల పంపిణీని మరింత పెంచాల్సిన అవసరం ఉందన్నారు. వివిధ రంగాలకు నిర్దేశించిన రుణ లక్ష్యాల సాధనలో ఉన్న లోటుపాట్లను గుర్తించి, అడ్డంకులను అధిగమించాలని, రాష్ట్రంలోని పారిశ్రామికవేత్తలు, వ్యాపార సంస్థల పెరుగుతున్న రుణ అవసరాలను తీర్చేందుకు బ్యాంకులు చొరవతో వ్యవహరించాలని సూచించారు. తన ప్రసంగం ముగింపులో ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ, అన్ని బ్యాంకులు, ఆర్థిక సంస్థలు, ప్రభుత్వ శాఖలు అభివృద్ధిలో భాగస్వాములుగా కలిసి పనిచేయాలని పిలుపునిచ్చారు. సంస్థాగత రుణాలు అర్హులైన లబ్ధిదారులకు చేరేలా చర్యలు తీసుకోవాలని, తెలంగాణ అభివృద్ధి లక్ష్యాల సాధనతో పాటు తెలంగాణ రైజింగ్ విజన్--2047 సాకారానికి అర్థవంతమైన సహకారం అందించాలని కోరారు.

వ్యవసాయ శాఖ మంత్రి శ్రీ తుమ్మల నాగేశ్వరరావు ప్రసంగం

తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత మరియు జౌళి శాఖల మంత్రి శ్రీ తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ, ప్రస్తుతం నెలకొన్న ఎల్‌నినో ప్రభావం నేపథ్యంలో రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను వివరించారు. నీటి సంరక్షణ పద్ధతులపై రైతులకు అవగాహన కల్పించాలని సంబంధిత ప్రభుత్వ శాఖలను కోరారు. గమనిక: మీరు పంపిన ఆంగ్ల ప్రకటన చివరి వాక్యం అసంపూర్ణంగా ఉంది. మిగిలిన భాగాన్ని పంపితే ఇదే వార్తా శైలిలో అనువదిస్తాను.

వ్యవసాయ శాఖ మంత్రి శ్రీ తుమ్మల నాగేశ్వరరావు ప్రసంగం (కొనసాగింపు)

నీటి వినియోగం తక్కువగా ఉండే పప్పుధాన్యాలు, నూనెగింజల వంటి పంటల సాగును ప్రోత్సహించాలని సంబంధిత శాఖలకు సూచించారు. కరువు ప్రభావానికి గురైన రైతుల రుణాల పునర్వ్యవస్థీకరణకు బ్యాంకులు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, వారి అవసరాలకు అనుగుణంగా అదనపు ఆర్థిక సహాయం అందించాలని ఆయన స్పష్టం చేశారు. రైతుల ఆదాయాన్ని పెంచడంతో పాటు సుస్థిర వ్యవసాయాన్ని ప్రోత్సహించేందుకు ఆయిల్ పామ్ సాగు, డ్రిప్ ఇరిగేషన్ (బిందు సేద్యం), స్ప్రింక్లర్ ఇరిగేషన్ (తుంపర సేద్యం), ఇతర వ్యవసాయ అనుబంధ కార్యకలాపాలను విస్తృతంగా ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. కరువు సహాయక చర్యల సమర్థవంతమైన అమలుకు జిల్లా యంత్రాంగం అవసరమైన సహకారం అందించాలని, బ్యాంకులతో సమన్వయం చేసుకోవాలని కోరారు. 2026--27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి రెండో త్రైమాసికం వరకు వార్షిక రుణ ప్రణాళిక (యాన్యువల్ క్రెడిట్ ప్లాన్) అమలు తీరును సమీక్షిస్తూ, వ్యవసాయ రుణాల పంపిణీపై బ్యాంకులు మరింత దృష్టి సారించాలని, ఆర్థిక సంవత్సరానికి నిర్దేశించిన లక్ష్యాలను అధిగమించేలా కృషి చేయాలని సూచించారు.

ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శ్రీ సంజయ్ జాజు ప్రసంగం

తెలంగాణ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శ్రీ సంజయ్ జాజు, ఐఏఎస్, మాట్లాడుతూ, రాష్ట్రంలో నైరుతి రుతుపవనాల వర్షపాతం లోటును ప్రస్తావించారు. రాష్ట్రవ్యాప్తంగా 365 మండలాలను కరువు ప్రభావిత మండలాలుగా ప్రకటించినట్లు తెలిపారు. వీటిలో 111 మండలాలు తీవ్ర కరువు ప్రభావానికి, 254 మండలాలు మధ్యస్థ కరువు ప్రభావానికి గురయ్యాయని పేర్కొన్నారు. ఈ పరిస్థితులు వ్యవసాయ ఉత్పాదకతతో పాటు రైతుల జీవనోపాధిపై ప్రతికూల ప్రభావం చూపుతున్నాయని వివరించారు. కరువు ప్రభావానికి గురైన అర్హులైన రైతులకు సకాలంలో ఆర్థిక ఉపశమనం, తగిన కొత్త రుణాలు అందేలా వ్యవసాయ రుణాల పునర్వ్యవస్థీకరణ, రుణాల చెల్లింపు గడువుల పొడిగింపు ప్రక్రియను బ్యాంకులు చురుగ్గా చేపట్టాలని కోరారు.

అవసరమైన చోట మారటోరియం (రుణ వాయిదాల చెల్లింపుపై తాత్కాలిక విరామం) కల్పించాలని, తిరిగి చెల్లించే గడువును పొడిగించడం ద్వారా రైతులకు తగిన ఉపశమనం కల్పించాలని సూచించారు. వ్యవసాయ స్వల్పకాలిక, దీర్ఘకాలిక రుణాలతో పాటు వ్యవసాయ ఆధారిత ప్రాసెసింగ్, ఆహార శుద్ధి పరిశ్రమలకు సంబంధించిన రుణాలకు కూడా ఈ వెసులుబాట్లు వర్తింపజేయాలని పేర్కొన్నారు.

రుణాల పునర్వ్యవస్థీకరణకు సంబంధించిన క్యాలెండర్ నోటిఫికేషన్ల సమర్పణ, పరిష్కార ప్రణాళికల అమలు కోసం సీఐఎంఎస్ (జ×మీ) పోర్టల్‌ను వినియోగించుకోవాలని బ్యాంకులకు సూచించారు. రుణాల పునర్వ్యవస్థీకరణ ప్రక్రియ మొత్తాన్ని రాబోయే మూడు నుంచి నాలుగు నెలల్లో పూర్తి చేయాలని స్పష్టం చేశారు.

క్షేత్రస్థాయిలో కరువు సహాయక చర్యలు సమర్థవంతంగా అమలయ్యేలా బ్యాంకులు, జిల్లా కలెక్టర్లు, వ్యవసాయ శాఖ అధికారులు, రైతు సంఘాల మధ్య సన్నిహిత సమన్వయం ఉండాలని ఆయన పేర్కొన్నారు.

ప్రస్తుతం రాష్ట్రంలో నెలకొన్న కరువు పరిస్థితులను ఎదుర్కొనేందుకు అవసరమైన సహాయాన్ని అందించాలని కోరుతూ రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే కేంద్ర ప్రభుత్వానికి వినతిపత్రం సమర్పించినట్లు తెలిపారు.

అదేవిధంగా వాతావరణ మార్పులను తట్టుకునే వ్యవసాయ విధానాలు (క్లైమేట్ రెసిలియంట్ అగ్రికల్చర్), పంటల వైవిధ్యీకరణ, వ్యవసాయ అనుబంధ కార్యకలాపాలను ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని ఆయన వివరించారు.

గమనిక: మీరు పంపిన చివరి వాక్యం అసంపూర్ణంగా ఉంది. మిగిలిన భాగాన్ని పంపితే కొనసాగింపు అనువదిస్తాను.

ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శ్రీ సంజయ్ జాజు ప్రసంగం (కొనసాగింపు)

వర్షాధార వ్యవసాయంపై రైతుల ఆధారపడటాన్ని తగ్గించేందుకు వ్యవసాయ అనుబంధ కార్యకలాపాలు, అదనపు జీవనోపాధి అవకాశాలను ప్రోత్సహించాలని ఆయన సూచించారు.

నీటి సంరక్షణ, అందుబాటులో ఉన్న నీటి వనరులను సమర్థవంతంగా వినియోగించుకోవడం ఎంతో ముఖ్యమని పేర్కొంటూ, వ్యవసాయ రంగం ప్రతికూల పరిస్థితులను తట్టుకునేలా బలోపేతం చేసేందుకు సమష్టి కృషి అవసరమని అన్నారు.

తన ప్రసంగం ముగింపులో రైతుల కష్టాలను తగ్గించి, గ్రామీణ ప్రజల జీవనోపాధిని కాపాడేందుకు బ్యాంకులు, నాబార్డ్, సంబంధిత ప్రభుత్వ సంస్థలన్నీ అత్యవసర ప్రాధాన్యతతో, అంకితభావంతో సమన్వయంతో పనిచేయాలని పిలుపునిచ్చారు.

ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి శ్రీ సందీప్ కుమార్ సుల్తానియా ప్రసంగం

ఈ సందర్భంగా తెలంగాణ ప్రభుత్వ ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి శ్రీ సందీప్ కుమార్ సుల్తానియా, ఐఏఎస్, ఎల్‌నినో ప్రభావాన్ని సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు బ్యాంకుల కంట్రోలర్లు ముందస్తు సన్నద్ధతతో ఉండాలని కోరారు.

అదేవిధంగా కరువు సహాయక చర్యలను సమర్థవంతంగా అమలు చేసేలా బ్యాంకుల ఉన్నతాధికారులు క్షేత్రస్థాయి సిబ్బందికి తగిన అవగాహన కల్పించాలని సూచించారు.

సెప్టెంబర్ 2026తో ముగిసిన త్రైమాసికానికి 51వ త్రైమాసిక సమీక్షా సమావేశంలో వివిధ వక్తల ప్రసంగాలు

ఎస్‌బీఐ హైదరాబాద్ సర్కిల్ చీఫ్ జనరల్ మేనేజర్ శ్రీ నీలేష్ ద్వివేది, 2026--27 ఆర్థిక సంవత్సరం రెండో త్రైమాసికం వరకు తెలంగాణలో బ్యాంకుల పనితీరును వివరించారు.

బ్యాంకుల పనితీరు ముఖ్యాంశాలు:

మొత్తం డిపాజిట్లు: త్రైమాసికంలో బ్యాంకుల మొత్తం డిపాజిట్లు రూ.23,356 కోట్ల మేర పెరిగాయి. దీంతో మొత్తం డిపాజిట్లు రూ.10,16,303 కోట్లకు చేరుకున్నాయి.

మొత్తం రుణాల పంపిణీ: త్రైమాసికంలో బ్యాంకుల మొత్తం రుణాలు రూ.46,050 కోట్ల మేర పెరిగాయి. దీంతో అన్ని బ్యాంకుల మొత్తం అడ్వాన్సులు రూ.13,22,798 కోట్లకు చేరాయి.

క్రెడిట్--డిపాజిట్ నిష్పత్తి (సీడీ రేషియో): దేశీయ, అంతర్జాతీయ స్థాయిలో అనేక సవాళ్లు ఉన్నప్పటికీ, తెలంగాణలో బ్యాంకుల క్రెడిట్--డిపాజిట్ నిష్పత్తి 100 శాతానికి పైగా కొనసాగుతోంది. త్రైమాసికం ముగిసే సమయానికి ఇది 130.16 శాతంగా నమోదైంది.

వ్యవసాయ స్వల్పకాలిక పంట రుణాలు: ప్రస్తుత ఆర్థిక సంవత్సరం తొలి ఆరు నెలల్లో బ్యాంకులు రూ.42,885 కోట్ల స్వల్పకాలిక పంట ఉత్పత్తి రుణాలను పంపిణీ చేశాయి. దీంతో ఖరీఫ్ లక్ష్యాల్లో 73.75 శాతం సాధించాయి.

వ్యవసాయ పెట్టుబడి రుణాలు: వ్యవసాయ అనుబంధ రంగాలు, వ్యవసాయ మౌలిక సదుపాయాలు, ఇతర వ్యవసాయ అనుబంధ కార్యకలాపాల కోసం బ్యాంకులు రూ.54,057 కోట్ల పెట్టుబడి రుణాలను పంపిణీ చేశాయి. తద్వారా వార్షిక లక్ష్యంలో 64.27 శాతం సాధించాయి.

విద్యా, గృహ రుణాలు: ప్రాధాన్యతా రంగం కింద తొలి ఆరు నెలల్లో బ్యాంకులు రూ.347 కోట్ల విద్యా రుణాలు, రూ.2,869 కోట్ల గృహ రుణాలను పంపిణీ చేశాయి.

ఎంఎస్ఎంఈ రంగానికి రుణాలు: సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలకు (ఎంఎస్ఎంఈ) బ్యాంకులు రూ.1,29,723 కోట్ల రుణాలను పంపిణీ చేసి, వార్షిక లక్ష్యంలో 56 శాతం సాధించాయి.

మొత్తం రుణాల పంపిణీ: వివిధ రంగాలకు సంబంధించి అన్ని బ్యాంకులు కలిపి రూ.2,31,394 కోట్ల రుణాలను పంపిణీ చేశాయి.

గమనిక: చివరి వాక్యం అసంపూర్ణంగా ఉంది. మిగిలిన ప్రకటనను పంపితే ఇదే ప్రొఫెషనల్ వార్తా శైలిలో కొనసాగిస్తాను.

ప్రాధాన్యతా రంగానికి రుణాల పంపిణీ: ప్రాధాన్యతా రంగంలోని వివిధ రుణగ్రహీతల విభాగాలకు బ్యాంకులు కలిపి రూ.2,31,394 కోట్ల రుణాలను పంపిణీ చేశాయి. దీంతో వార్షిక రుణ లక్ష్యంలో 53.31 శాతం సాధించాయి.

ఆర్థిక సమ్మిళితత్వం (ఫైనాన్షియల్ ఇన్‌క్లూజన్)

ఎ) ప్రధానమంత్రి జన్‌ధన్ యోజన (ప్రోజీజ్):

రాష్ట్రంలోని బ్యాంకుల్లో మొత్తం 135.43 లక్షల ప్రధానమంత్రి జన్‌ధన్ యోజన ఖాతాలు ఉన్నాయి. వీటిలో 114.37 లక్షల ఖాతాలు (84.44 శాతం) ఆధార్‌తో అనుసంధానమయ్యాయి. అలాగే 94.01 లక్షల ఖాతాలకు (69.41 శాతం) రూపే (=బ్యూఎ) కార్డులు జారీ చేశారు.

బి) డిజిటల్ బ్యాంకింగ్ సేవలు:

యూపీఐ లావాదేవీలు, డిజిటల్ బ్యాంకింగ్ వినియోగం గణనీయంగా పెరిగాయని, ఇది బ్యాంకింగ్ సేవలపై ఖాతాదారుల్లో పెరుగుతున్న విశ్వాసానికి నిదర్శనమని పేర్కొన్నారు. సైబర్ మోసాలు, ఇతర ఆన్‌లైన్ ముప్పులను నివారించేందుకు బ్యాంకులు డిజిటల్ భద్రతా చర్యలను మరింత బలోపేతం చేయాలని, ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలని సూచించారు.

కేంద్ర ఆర్థిక సేవల విభాగం డైరెక్టర్ శ్రీమతి మనసా గంగోత్రి కాటా ప్రసంగం

భారత ప్రభుత్వ ఆర్థిక సేవల విభాగం డైరెక్టర్ శ్రీమతి మనసా గంగోత్రి కాటా, ఐఆర్ఎస్, మాట్లాడుతూ, కరువు ప్రభావానికి గురైన అర్హులైన రైతులకు రుణాల పునర్వ్యవస్థీకరణ, పరిష్కార ప్రణాళికలను బ్యాంకులు స్వచ్ఛందంగా ప్రారంభించాలని కోరారు. రుణగ్రహీతలు బ్యాంకు శాఖలను సంప్రదించే వరకు వేచి చూడకుండా బ్యాంకులే ముందస్తుగా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. జన్‌సురక్ష పోర్టల్‌ను సమర్థవంతంగా వినియోగించుకుంటూ బీమా క్లెయిమ్‌ల పరిష్కార ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు.

అదేవిధంగా వివిధ ప్రభుత్వ పథకాల కింద ఎలాంటి ఇబ్బందులు లేకుండా రుణాలు పొందేందుకు జన్ సమర్థ్ పోర్టల్ వంటి డిజిటల్ వేదికలను వినియోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు. క్రెడిట్ గ్యారంటీ ఫండ్ పథకాన్ని సమర్థవంతంగా ఉపయోగించుకోవాలని, ప్రధానమంత్రి ముద్రా యోజన కింద రుణాలు అందించాలని, కేవైసీ (జఖ్‌జ) నిబంధనల అమలును మరింత పటిష్టం చేయాలని బ్యాంకులకు సూచించారు.

నామినీ వివరాలను ఎప్పటికప్పుడు నవీకరించడం, క్లెయిమ్ చేయని ఆర్థిక ఆస్తులను గుర్తించి వాటి పరిష్కారానికి కేంద్ర ఆర్థిక సేవల విభాగం (ణఖీం) చేపట్టిన సంతృప్త స్థాయి ప్రచార కార్యక్రమంలో చురుగ్గా పాల్గొనడం ముఖ్యమని పేర్కొన్నారు.

కరువు సహాయక చర్యలు, ఇతర ప్రభుత్వ పథకాలపై ప్రజలకు సమర్థవంతంగా సమాచారం అందించేందుకు జిల్లా, మండల స్థాయిలో బ్యాంకర్ల సమావేశాలను క్రమం తప్పకుండా నిర్వహించాలని కోరారు.

రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ప్రాంతీయ డైరెక్టర్ శ్రీ చిన్మయ్ కుమార్ ప్రసంగం

రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బీఐ) హైదరాబాద్ ప్రాంతీయ డైరెక్టర్ శ్రీ చిన్మయ్ కుమార్ మాట్లాడుతూ, ప్రకృతి వైపరీత్యాల వల్ల నష్టపోయిన అర్హులైన రుణగ్రహీతలను బ్యాంకులు గుర్తించాలని సూచించారు. ఆర్‌బీఐ మాస్టర్ డైరెక్షన్స్‌లో నిర్దేశించిన గడువులోగా తగిన రుణ పరిష్కార చర్యలను అమలు చేయాలని స్పష్టం చేశారు.

అదనపు వడ్డీ రాయితీ (ఇంటరెస్ట్ సబ్‌వెన్షన్) విషయంలో కేంద్ర ప్రభుత్వంతో రాష్ట్ర ప్రభుత్వం సమన్వయం చేసుకోవాల్సిన అవసరాన్ని కూడా ఆయన ప్రస్తావించారు.

భారత ప్రభుత్వ ఆర్థిక సేవల విభాగం (ణఖీం) ప్రారంభించిన సంతృప్త స్థాయి ప్రచార కార్యక్రమాన్ని ప్రస్తావిస్తూ, ఈ కార్యక్రమ లక్ష్యాలను సాధించేందుకు తెలంగాణలోని అన్ని గ్రామ పంచాయతీలు, పట్టణ స్థానిక సంస్థల (ఖూదీం) పరిధిలో బ్యాంకులు ప్రత్యేక శిబిరాలు నిర్వహించాలని కోరారు. ఈ శిబిరాల్లో సంబంధిత భాగస్వామ్య పక్షాలన్నీ చురుగ్గా పాల్గొనేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

గమనిక: చివరి వాక్యం అసంపూర్ణంగా ఉంది. మిగిలిన భాగాన్ని పంపితే కొనసాగింపు అనువదిస్తాను.

ఆయన ముఖ్యంగా రీ-కేవైసీ (=వ-ఖ్‌జ) ప్రక్రియపై ప్రత్యేక దృష్టి సారించాలని బ్యాంకులకు సూచించారు. అలాగే నేషనల్ స్ట్రాటజీ ఫర్ ఫైనాన్షియల్ ఇన్‌క్లూజన్ (చీఖీ×) 2025--30 కింద నిర్దేశించిన లక్ష్యాలను నిర్ణీత గడువుకు ముందుగానే సాధించేలా బ్యాంకులు కృషి చేయాలని కోరారు.

నాబార్డ్ చీఫ్ జనరల్ మేనేజర్ శ్రీ బి. ఉదయ్ భాస్కర్ ప్రసంగం

హైదరాబాద్ నాబార్డ్ చీఫ్ జనరల్ మేనేజర్ శ్రీ బి. ఉదయ్ భాస్కర్ మాట్లాడుతూ, వివిధ వ్యవసాయ కార్యకలాపాలకు సంబంధించి సవరించిన యూనిట్ వ్యయాల వివరాలను వీలైనంత త్వరగా విడుదల చేస్తామని హామీ ఇచ్చారు. కరువు సహాయక చర్యల్లో భాగంగా రైతుల అవసరాలకు అనుగుణంగా బ్యాంకులు అదనపు రుణాలు అందించేందుకు ఈ వివరాలు ఉపయోగపడతాయని తెలిపారు.

అదేవిధంగా తెలంగాణలో నాబార్డ్ ఆధ్వర్యంలో అమలవుతున్న పలు ఇతర అభివృద్ధి కార్యక్రమాలు, చొరవలను కూడా వివరించారు.

సమావేశం ముగింపు

చివరగా ఎస్‌బీఐ డీజీఎం (ఏబీయూ అండ్ జీఎస్ఎస్), ఎస్‌ఎల్‌బీసీ తెలంగాణ ప్రతినిధి శ్రీ జ్ఞానేశ్వర్ ప్రసాద్ వందన సమర్పణతో సమావేశం ముగిసింది.

(సతీష్ కుమార్)

జనరల్ మేనేజర్, ఎస్‌బీఐ కన్వీనర్, ఎస్‌ఎల్‌బీసీ తెలంగాణ

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, స్థానిక ప్రధాన కార్యాలయం (ఎల్‌హెచ్‌ఓ), హైదరాబాద్.

తేదీ: 10.11.2026

నవంబర్ 16న మండల కేంద్రాల్లో భవన నిర్మాణ కార్మికుల ధర్నా

కరపత్రాలను విడుదల చేసిన భవన నిర్మాణ కార్మికుల సంఘం నాయకులు

భవన నిర్మాణ కార్మికులు పెద్ద సంఖ్యలో ధర్నాలో పాల్గొనాలని పిలుపు

భవన కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు రాజమౌని లక్ష్మయ్య





తలకొండపల్లి, నవంబర్ 10 (ప్రజాజ్యోతి) భవన నిర్మాణ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం,కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన 4 లేబర్ కోడ్ లను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ నవంబర్16న మండల కేంద్రాల్లో నిరసనలు,ధర్నా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలంగాణ బిల్డింగ్ అండ్ అదర్ కన్ స్ట్రక్షన్ వర్కర్స్ ఫెడరేషన్ (సిడబ్ల్యూఎఫ్ఐ-సిఐటియు) రాష్ట్ర కమిటీ పిలుపునిచ్చింది. ఈ మేరకు తలకొండపల్లి మండల కేంద్రంలో భవన నిర్మాణ కార్మికుల సంఘం నాయకులు కరపత్రాలను విడుదల చేసి,గ్రామాల్లో కార్మికులకు కరపత్రాలను పంపిణీ చేసి ధర్నాను విజయవంతం చేయాలని కోరారు.ఈ సందర్భంగా భవన కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు రాజమౌని లక్ష్మయ్య మాట్లాడుతూ....భవన నిర్మాణ కార్మికులకు కనీస వేతనం రూ.1,000,పెన్షన్ రూ.9,000 ఇవ్వాలని,వెల్ఫేర్ బోర్డును బలోపేతం చేయాలని,కార్మికులకు ఇళ్ల స్థలాలు,ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షల ఆర్థిక సాయం అందించాలని కోరారు.ప్రమాదంలో మరణించిన కార్మిక కుటుంబానికి రూ.10 లక్షల ఎక్స్ గ్రేషియా,సహజ మరణానికి రూ. 5 లక్షలు ఇవ్వాలని,55 ఏళు నిండిన కార్మికులకు పెన్షన్ ఇవ్వాలని ఫెడరేషన్ తరపున వారు డిమాండ్ చేశారు.అలాగే 2009 నుంచి పెండింగ్ లో ఉన్న కార్మికుల బకాయిలు చెల్లించాలని,సెస్ వసూళ్లను పారదర్శకంగా ఖర్చు చేయాలని,కార్మికులకు గుర్తింపు కార్డులు,భద్రతా కిట్లు అందించాలని కోరారు.కార్మికుల సంక్షేమం కోసం వసూలు చేస్తున్న సెస్ నిధులను సకాలంలో ఖర్చు చేసి,ప్రతి కార్మికునికి లబ్ధి చేకూర్చాలని నాయకులు డిమాండ్ చేశారు.ఈ నేపథ్యంలో నవంబర్ 16న తలకొండపల్లి మండల కేంద్రంలో కూడా భవన నిర్మాణ కార్మికులు పెద్ద సంఖ్యలో ధర్నాలో పాల్గొని తమ డిమాండ్లను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని నాయకులు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మండల సెంట్రింగ్ అధ్యక్షులు కేతావత్ గోపాల్,ఉపాధ్యక్షులు బోల్ల బాలయ్య,కార్యదర్శి కే.మల్లేష్,కోశాధికారి సొల్లు మల్లేష్,గ్రామ కమిటీ కార్యదర్శి పులిజాల వెంకటయ్య,కోశాధికారి పులిజాల రమేష్,నరసింహా తదితరులు ఉన్నారు.

చేవెళ్లలో ఓటర్ల జాబితాకు భారీ షాక్!

12,554 మంది పేర్లు ఏఎస్‌డీడీ జాబితాలోకి

ఎస్ఐఆర్‌లో భారీగా పేర్ల గల్లంతు

మరణాలు, వలసలు, డబుల్ ఎంట్రీలే కారణం!

క్షేత్రస్థాయి విచారణ తర్వాతే తుది జాబితా

చేవెళ్ల నవంబర్ 10(ప్రజా జ్యోతి): ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్)లో చేవెళ్ల నియోజకవర్గ పరిధిలో భారీగా ఓటర్ల పేర్లు ఏఎస్‌డీడీ జాబితాలోకి చేరాయి. చేవెళ్ల మండలం, మున్సిపాలిటీ పరిధిలో కలిపి ఏకంగా 12,554 మంది ఓటర్లను ఈ జాబితాలో గుర్తించారు. వీరిలో మరణించినవారు, శాశ్వతంగా వలస వెళ్లినవారు, ఇతర ప్రాంతాల్లోనూ ఓటరుగా నమోదైనవారు, అందుబాటులో లేనివారు ఉన్నారు. అయితే వీరందరినీ అనర్హులుగా ప్రకటించినట్లు భావించకూడదు. క్షేత్రస్థాయి విచారణ అనంతరమే అర్హులపై స్పష్టత రానుంది.

మండలంలో 6,035 మంది..

చేవెళ్ల మండల పరిధిలోని 38 పోలింగ్ కేంద్రాలకు సంబంధించి మొత్తం 28,861 మంది ఓటర్ల వివరాలను డిజిటలైజ్ చేశారు. ఇందులో 1,108 మంది మరణించినవారిగా, 3,068 మంది శాశ్వతంగా వలస వెళ్లినవారిగా, 1,359 మంది ఇతర ప్రాంతాల్లోనూ ఓటరుగా నమోదైనవారిగా గుర్తించారు. మరో 480 మంది అందుబాటులో లేరని, 20 మంది ఇతర కేటగిరీలో ఉన్నారని అధికారులు గుర్తించారు. మొత్తంగా 6,035 మంది పేర్లు ఏఎస్‌డీడీ జాబితాలోకి చేరాయి.

మున్సిపాలిటీలో 6,519 మంది..

చేవెళ్ల మున్సిపాలిటీ పరిధిలోని 26 పోలింగ్ కేంద్రాల్లో 19,081 మంది ఓటర్ల వివరాలను డిజిటలైజ్ చేశారు. వీరిలో 1,222 మంది మరణించినవారిగా, 2,191 మంది శాశ్వతంగా వలస వెళ్లినవారిగా, 1,111 మంది ఇతర ప్రాంతాల్లో ఓటరుగా నమోదైనవారిగా గుర్తించారు. మరో 1,992 మంది అందుబాటులో లేనివారిగా, ముగ్గురు ఇతర కేటగిరీలో ఉన్నట్లు తేల్చారు. మొత్తం 6,519 మంది పేర్లు ఏఎస్‌డీడీ జాబితాలో ఉన్నాయి.

అర్హుల ఓట్లు తొలగిపోకుండా చూడాలి!

ఏఎస్‌డీడీ జాబితాలో పేర్లు ఉన్నంత మాత్రాన ఓటు హక్కు కోల్పోయినట్లు కాదని, అర్హులైన ఓటర్లను క్షేత్రస్థాయిలో పరిశీలించి గుర్తించాల్సిన అవసరం ఉందని విచారణలో అర్హులైన ఓటర్ల పేర్లు తొలగిపోకుండా అధికారులు జాగ్రత్తలు తీసుకోవాలని కోరుతున్నారు.

ప్రజా కవి డా. అందెశ్రీకి ఘన నివాళి

రవీంద్రభారతిలో భాషా సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో సంస్మరణ సభ

హైదరాబాద్, నవంబర్ 10: తెలంగాణ రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో నిర్వహించిన సంస్మరణ సభకు రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక, సాంస్కృతిక శాఖల మంత్రి జూపల్లి కృష్ణారావు ముఖ్య అతిథిగా హాజరుకాగా, తెలంగాణ సాంస్కృతిక సారథి అధ్యక్షురాలు డా. జి.వి. వెన్నెల సభకు అధ్యక్షత వహించగా, కార్యక్రమానికి డా. ఏనుగు నరసింహారెడ్డి, ఐఏఎస్ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా అందెశ్రీ గారి చిత్రపటానికి నివాళులర్పించి వారి సేవలను స్మరించుకున్నారు. అందెశ్రీ సాహిత్య ప్రస్థానాన్ని, ఆయన కవిత్వంలోని సామాజిక స్పృహను, తెలంగాణ ఉద్యమంలో ఆయన పాటలు పోషించిన కీలక పాత్రను గుర్తుచేసుకున్నారు. ప్రజల ఆకాంక్షలకు, తెలంగాణ అస్తిత్వానికి ఆయన రచనలు అద్దం పట్టాయని కొనియాడారు. అందెశ్రీ జీవిత ప్రస్థానంపై ఐ ఁ పిఆర్ క్రియేటివ్ డైరెక్టర్ కొండా రాజు రూపొందించిన డాక్యుమెంటరీని వీక్షించారు.

ఈ సందర్భంగా వక్తలు అందెశ్రీతో తమకున్న అనుబంధాన్ని, ఆయనతో కలిసి పనిచేసిన అనుభవాలను, ఆయన నిరాడంబర వ్యక్తిత్వాన్ని, రచనల్లో ప్రతిబింబించిన మానవీయ విలువలను గుర్తుచేసుకున్నారు. ఆయన సాహిత్యం కేవలం పాటలకే పరిమితం కాలేదని, ప్రజల ఆలోచనల్లో, సామాజిక చైతన్యంలో అంతర్భాగమైందని పేర్కొన్నారు. తెలంగాణ అస్తిత్వాన్ని, ప్రజల ఆకాంక్షలను, పల్లె జీవన సౌందర్యాన్ని తన అక్షరాల్లో ఆవిష్కరించిన అందెశ్రీ సాహిత్యం భావితరాలకు స్ఫూర్తిగా నిలుస్తుందని వక్తలు అభిప్రాయపడ్డారు. మనిషి భౌతికంగా దూరమైనా ఆయన ఆలోచనలు, ఆశయాలు, అక్షరాలు చిరస్థాయిగా నిలుస్తాయని, అందెశ్రీ కలం నుంచి జాలువారిన గేయాలు తెలంగాణ ప్రజల గుండెల్లో ఎప్పటికీ ప్రతిధ్వనిస్తూనే ఉంటాయని సంస్మరణ సభ చాటిచెప్పింది.

ఈ సంస్మరణ సభలో టీజీఎల్?డీపీ చైర్మన్ డాక్టర్ సింగం చరణ్ కౌశిక్ యాదవ్, సమాచార పౌర సంబంధాల శాఖ క్రియేటివ్ డైరెక్టర్ కొండా రాజు, అరుణోదయ సాంస్కృతిక మండలి అధ్యక్షురాలు విమలక్క, సీనియర్ పాత్రికేయులు పాశం యాదగిరి, సీనియర్ పాత్రికేయులు, ప్రకృతి వ్యవసాయ రైతు పిట్టల శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.





కొడంగల్‌కే నిధులా.. పరిగి అభివృద్ధిని ఎందుకు విస్మరిస్తున్నారు?

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రసంగంలో పరనింద, ఆత్మస్తుతి తప్ప ప్రజలకు ఒరిగేదేమీ లేదు:

ఉద్యమకారులు, బీజేపీ నాయకులు ముకుంద నాగేశ్వర్

పరిగి, నవంబర్ 10 (ప్రజాజ్యోతి): కొడంగల్ నియోజకవర్గానికి వేల కోట్ల రూపాయల నిధులు కేటాయిస్తూ, పక్కనే ఉన్న పరిగి నియోజకవర్గ అభివృద్ధికి తగిన నిధులు కేటాయించకపోవడం పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వైఖరిని తెలంగాణ ఉద్యమకారులు, బీజేపీ నాయకులు ముకుంద నాగేశ్వర్ విమర్శించారు. కొడంగల్ సభలో ముఖ్యమంత్రి చేసిన ప్రసంగం పరనింద, ఆత్మస్తుతి తప్ప ప్రజలకు ఉపయోగపడే అంశాలు లేవని ఆయన పేర్కొన్నారు. వికారాబాద్ జిల్లా నుంచి ముఖ్యమంత్రి ప్రాతినిధ్యం వహిస్తున్నప్పటికీ జిల్లాలోని ఇతర నియోజకవర్గాల అభివృద్ధిపై తగిన శ్రద్ధ చూపడం లేదని ఆరోపించారు. కొడంగల్‌లో సుమారు రూ.10 వేల కోట్లతో అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు చెబుతున్న ముఖ్యమంత్రి, పక్కనే ఉన్న పరిగి నియోజకవర్గానికి కనీసం రూ.వెయ్యి కోట్ల నిధులు కూడా కేటాయించకపోవడం ఏమిటని ప్రశ్నించారు. పరిగిలో రెండు వేల ఎకరాల్లో పారిశ్రామిక కారిడార్ ఏర్పాటు చేసి ఉద్యోగాలు కల్పిస్తామని ప్రకటించడం హాస్యాస్పదమన్నారు. పరిగిలో గతంలో మంజూరైన ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు రూ.5 కోట్లతో భవనం నిర్మించలేదని, ప్రభుత్వ ఎస్సీ, ఎస్టీ, బీసీ మహిళా గురుకుల డిగ్రీ కళాశాలలు, పాలిటెక్నిక్ కళాశాల వంటి ఉన్నత విద్యాసంస్థలను ఏర్పాటు చేయకుండా పరిశ్రమల్లో యువతకు ఎలాంటి ఉద్యోగాలు కల్పిస్తారని ప్రశ్నించారు. విద్యార్థులు, నిరుద్యోగులను హామీలతో ఇంకా ఎంతకాలం మభ్యపెడతారని నిలదీశారు.

ముచ్చర్లలో గత ప్రభుత్వం ఫార్మాసిటీ కోసం సేకరించిన 19 వేల ఎకరాలను పూర్తిస్థాయిలో వినియోగించుకోకుండా, ఇప్పుడు పరిగి నియోజకవర్గంలోని పేద రైతుల నుంచి రెండు, మూడు వేల ఎకరాల భూమిని సేకరించి పరిశ్రమలు ఏర్పాటు చేస్తామని చెప్పడం సరికాదన్నారు. కొడంగల్‌కు నారాయణపేట-కొడంగల్ ప్రాజెక్టు ద్వారా నీటిని తీసుకురావడాన్ని స్వాగతిస్తున్నామని, అయితే ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలోని పరిగి, తాండూరు, వికారాబాద్ నియోజకవర్గాలకు సాగునీరు అందించే లక్ష్మీదేవిపల్లి ప్రాజెక్టును నిర్లక్ష్యం చేయడం తగదన్నారు. ఎత్తిపోతల పథకాల ద్వారా నీటి పంపిణీపై ప్రభుత్వం పునరాలోచించాలని కోరారు.

పరిగి పట్టణంలో రైతుల కోసం 2015లో శంకుస్థాపన చేసిన రైతుబజార్, 2022లో పనులు ప్రారంభించి నిలిపివేసిన సమీకృత కూరగాయల, మాంసాహార మార్కెట్లను ఇప్పటికీ అందుబాటులోకి తీసుకురాకుండా రైతు ప్రభుత్వం అని చెప్పుకోవడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు.

ఇప్పటికైనా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పరిగి నియోజకవర్గంతో పాటు వికారాబాద్ జిల్లా అభివృద్ధికి అధిక నిధులు కేటాయించాలని, పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకంలో భాగంగా లక్ష్మీదేవిపల్లి రిజర్వాయర్‌ను పూర్తి చేసి పరిగి, వికారాబాద్, తాండూరు నియోజకవర్గాల్లోని సుమారు మూడు లక్షల ఎకరాలకు సాగునీరు అందించాలని ముకుంద నాగేశ్వర్ డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రాబోయే ఎన్నికల్లో ప్రజలు తగిన సమాధానం చెబుతారని ఆయన హెచ్చరించారు.



గురేనికుంటలో అక్రమ మట్టి తవ్వకాలు..

చర్యలు తీసుకోవాలని గ్రామస్తుల డిమాండ్

జేసీబీ, ట్రాక్టర్లతో మట్టి తరలింపు..

అడ్డుకున్న వ్యక్తిపై దాడి

ఎమ్మార్వో కు వినతి పత్రం అందించిన గ్రామస్తులు



షాబాద్, నవంబర్ 10 (ప్రజాజ్యోతి): షాబాద్ మండలం చందనవెల్లి గ్రామ పరిధిలోని గురేనికుంటలో అక్రమంగా మట్టి తవ్వకాలు చేపట్టి మట్టిని తరలిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం తహసీల్దార్ (ఎంఆర్ఓ) ఎండీ అన్వర్‌కు వినతిపత్రం అందజేశారు.

గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం.. ఈ నెల 8వ తేదీ ఆదివారం రాత్రి సుమారు 7 గంటల సమయంలో మీరంపల్లి వెంకటేష్, కె. రామచంద్రయ్య, డి. రమేష్ తదితరులు జేసీబీ, ట్రాక్టర్ల సహాయంతో గురేనికుంటలో అక్రమంగా మట్టి తవ్వకాలు చేపట్టి తమ సొంత అవసరాల కోసం తరలిస్తున్నట్లు ఆరోపించారు. ఈ విషయాన్ని గమనించిన బిరియాదయ్య మట్టి తరలింపును అడ్డుకునేందుకు ప్రయత్నించగా, కొందరు వ్యక్తులు ఆయనపై దాడికి పాల్పడినట్లు గ్రామస్తులు తమ ఫిర్యాదులో పేర్కొన్నారు. ప్రభుత్వ భూములు, కుంటల్లో ఎలాంటి అనుమతులు లేకుండా మట్టి తవ్వకాలు చేపడుతున్నారనే ఆరోపణలపై రెవెన్యూ అధికారులు సమగ్ర విచారణ చేపట్టాలని కోరారు. అక్రమ తవ్వకాలకు పాల్పడిన వారిని గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకోవడంతో పాటు గురేనికుంటను పరిరక్షించి, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని వినతిపత్రంలో విజ్ఞప్తి చేశారు.

ఇందిరమ్మ మోడల్ హౌస్‌ను ప్రారంభించిన చేవెళ్ల శాసనసభ్యులు శ్రీ కాలే యాదయ్య





షాబాద్ నవంబర్ 10 (ప్రజాజ్యోతి) షాబాద్ మండల కేంద్రంలో నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ మోడల్ హౌస్‌ను చేవెళ్ల శాసనసభ్యులు శ్రీ కాలే యాదయ్య ప్రారంభించారు ఈ సందర్భంగా స్థానిక శాసనసభ్యులు శ్రీ కాలే యాదయ్య గారు మాట్లాడుతూ ఈరోజు షాబాద్ మండల కేంద్రంలో నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ మోడల్ హౌస్‌ను ప్రారంభించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు . పేదవాడి సొంతింటి కలను సాకారం చేయాలనే గొప్ప సంకల్పంతో తెలంగాణ రాష్ట్ర ప్రజా ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని అమలు చేస్తోందన్నారు .ఇల్లు అనేది కేవలం నాలుగు గోడలు కాదు.ప్రతి పేద కుటుంబానికి అది ఒక భరోసా,ఒక గౌరవం,ఒక భవిష్యత్తు అన్నారు .ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా ప్రభుత్వం అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేస్తూ, వారి జీవితాల్లో ఇందిరమ్మ ఇల్లు వెలుగులునింపుతోందని చెప్పుకొచ్చారు .ఈ మోడల్ హౌస్ ద్వారా ప్రభుత్వం నిర్మిస్తున్న ఇళ్ల నమూనా, నిర్మాణ నాణ్యత, సౌకర్యాలను ప్రజలకు వివరించడమే ప్రధాన ఉద్దేశం. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేయాలి.చేవెళ్ల నియోజకవర్గంలోని ఐదు మండలాలు, మూడు మున్సిపాలిటీల పరిధిలో ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించడంతో పాటు, పేదల సంక్షేమం, గ్రామాల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తామన్నారు ఈ కార్యక్రమంలో పీసరి సురేందర్ రెడ్డి, అశోక్ ,దండు రాహుల్ మద్దూర్ మల్లేష్ ,జంగయ్య, ఎంపీడీవో ,అపర్ణ, ఎమ్మార్వో అన్వర్ ,వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

కరువు దృష్ట్యా కూలీలందరికీ పనులు కల్పించాలి

వ్యకాసం మండల కార్యదర్శి కావలి జగన్

కూలీలందరికీ కోరిన పనులు కల్పించాలి

ఉపాధి కూలీల సమస్యలు తెలుసుకున్న వ్యకాసం



యాచారం, నవంబర్ 10 (ప్రజాజ్యోతి): ఎల్ నినో ప్రభావ పరిస్థితుల దృష్ట్యా వర్షాలు లేక భూగర్భ జలాలు అడుగంటి పోవడంతో పంటలు చేతి కందని రైతులకు రైతు కూలీలకు ఉపాధి పనులు కల్పించాలని వ్యకాసం మండల కార్యదర్శి కావలి జగన్ కోరారు. కొత్తపల్లిలో ఉపాధి హామీ కూలీలను కలిసి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. కరువు నేపథ్యంలో క్షేత్రస్థాయిలో సంబంధిత అధికారులు గ్రామాలలో పర్యటించి రైతుల రైతు కూలీల వివరాలు సేకరించి తద్వారా కూలీలు కోరిన పనులు కల్పించాలని డిమాండ్ చేశారు. రోజుకు రూ.800 కూలి చెల్లించాలని, ఏడాదికి 200 రోజులు పని కల్పించాలని డిమాండ్ చేశారు. కూలీలకు గడ్డపారలు అందించాలని, ఐదు కిలోమీటర్ల దూరంలోని పనులకు ఆటో చార్జీలు చెల్లించాలన్నారు. ఎల్‌నినో ప్రభావంతో కరువు పరిస్థితులు నెలకొన్నందున ప్రతి కూలీకి క్రమం తప్పకుండా పని కల్పించాలని కోరారు.

ప్రారంభానికి 11వ ఈవెంట్ 'ఫీనిక్స్ ఇన్విటేషనల్ 2026

బంజారాహిల్స్ లోని కార్యక్రమంలో ట్రోఫీ ఆవిష్కరణ



బంజారాహిల్స్,నవంబర్10(ప్రజాజ్యోతి) : హైదరాబాద్ ఫైర్‌బర్డ్స్ జీసీ సమర్పణలో, వూటీ గోల్ఫ్ కౌంటీ వేదికగా బుధవారం, నవంబర్ 11 నుండి శుక్రవారం, నవంబర్ 13 వరకు 'ఫీనిక్స్ ఇన్విటేషనల్ 2026 టోర్నమెంట్ ప్రారంభం కానుందని నిర్వాహకులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హైదరాబాద్ ఫైర్‌బర్డ్స్ జట్టుకు ప్రధానంగా ఉన్న బైసోయా, ప్రధాన టోర్నమెంట్‌తో పాటు ఈ వారం చివర్లో బౌల్డర్ హిల్స్‌లో జరగనున్న లీగ్ సరికొత్త ఫార్మాట్ ఎక్స్-గోల్ఫ్ కోసం తన జట్టు సభ్యులైన రంజిత్ సింగ్, రాఘవ్ చుగ్ మరియు అర్జున్ భాటిలతో కలిసి బరిలోకి దిగనున్నారని అన్నారు. ఏఎం గ్రీన్ ఐజీపీఎల్ సీఈఓ ఉత్తమ్ సింగ్ ముండీ మాట్లాడుతూ.. 2026 సంవత్సరంలో ఆరు అంతర్జాతీయ వేదికలతో సహా ఈ లీగ్ ఇప్పటివరకు 10 ఈవెంట్‌లను విజయవంతంగా పూర్తి చేసుకుందని, ఇప్పుడు 11వ ఈవెంట్ వైపు అడుగులు వేస్తోందని తెలిపారు. ఈ లీగ్ ఇంటిగ్రేటెడ్ టూర్ ద్వారా పురుషులు మరియు మహిళా ప్రొఫెషనల్ గోల్ఫర్లు ఇద్దరూ సమాన ప్రైజ్ మనీ కోసం పోటీపడేలా ఒకే వేదికపైకి వస్తున్నారని అన్నారు. అలాగే గోల్ఫ్ బోర్డులు, స్పెషల్ ఒలింపిక్స్‌తో కుదుర్చుకున్న భాగస్వామ్యాలు ఈ క్రీడలను మరింత అభివృద్ధి చేయాలన్న వారి నిబద్ధతను తెలియజేస్తున్నాయని పేర్కొన్నారు. యువ గోల్ఫర్లకు మెరుగైన భవిష్యత్తును అందించే లక్ష్యంతో భారతదేశంలో రెండు సెంటర్స్ ఆఫ్ ఎక్సలెన్స్ ఏర్పాటుపై జరుగుతున్న చర్చలు ఈ ఏడాది చివరినాటికి తుది రూపం దాల్చే అవకాశం ఉందని తెలిపారు. ఆటగాళ్ల కోర్సు నిర్వహణను ఎంతో ప్రశంసించిన వూటీలో ఈ టోర్నమెంట్‌ను నిర్వహిస్తున్నందుకు హైదరాబాద్ ఫైర్‌బర్డ్స్ జీసీ డ్రీమ్ వ్యాలీ గ్రూప్‌నకు ముండీ కృతజ్ఞతలు తెలిపారు.

హైదరాబాద్‌లో టపాసుల వివాదం..

కత్తులతో దాడి.. ముగ్గురిపై హత్యాయత్నం

రోడ్డుపై వెళ్తున్న చిన్నారిపై టపాసు విసరడంతో వివాదం..

ప్రశ్నించిన మేనమామతో వాగ్వాదం.. ముగ్గురిపై కత్తులతో దాడి

హైదరాబాద్ : హైదరాబాద్ నగరంలోని పటేల్‌నగర్, గాంధీభవన్ ప్రాంతంలో టపాసులు పేల్చే విషయంలో తలెత్తిన వివాదం తీవ్ర ఘర్షణకు దారితీసింది. చిన్నారిపై టపాసు విసరడాన్ని ప్రశ్నించినందుకు ముగ్గురు వ్యక్తులపై కత్తులతో దాడి జరిగిన ఘటన స్థానికంగా కలకలం రేపింది. ఈ దాడిలో షేక్ వహీద్, షేక్ ఇమ్రాన్, షేక్ షాబాజ్ గాయపడ్డారు. చిన్నారిపై టపాసు విసరడంతో మొదలైన గొడవ : అందిన ప్రాథమిక సమాచారం ప్రకారం.. పటేల్‌నగర్, గాంధీభవన్ ప్రాంతంలో రోడ్డుపై వెళ్తున్న ఓ చిన్నారిపై కొందరు వ్యక్తులు టపాసు విసిరినట్లు తెలుస్తోంది. ఈ విషయాన్ని గమనించిన చిన్నారి మేనమామ వారిని ప్రశ్నించడంతో ఇరువర్గాల మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. మాటామాటా పెరగడంతో వివాదం తీవ్రరూపం దాల్చింది. సల్మాన్, అర్బాజ్‌తో పాటు మరికొందరు కత్తులతో దాడి : చిన్నారిపై టపాసు విసిరిన విషయాన్ని ప్రశ్నించడంతో మొదలైన గొడవలో సల్మాన్, అర్బాజ్‌తో పాటు మరికొందరు వ్యక్తులు ముగ్గురిపై కత్తులతో దాడి చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఈ దాడిలో షేక్ వహీద్, షేక్ ఇమ్రాన్, షేక్ షాబాజ్ తీవ్రంగా గాయపడ్డారు. దాడి అనంతరం స్థానికులు వెంటనే స్పందించి క్షతగాత్రులను చికిత్స నిమిత్తం ఉస్మానియా జనరల్ ఆస్పత్రికి తరలించారు. ప్రస్తుతం వైద్యులు వారికి చికిత్స అందిస్తున్నారు. బేగంబజార్ పోలీసుల దర్యాప్తు : ఘటనపై సమాచారం అందుకున్న బేగంబజార్ పోలీసులు దర్యాప్తు చేపట్టారు. ఘర్షణకు అసలు కారణాలు ఏమిటి? దాడిలో ఎవరెవరు పాల్గొన్నారు? అనే కోణాల్లో పోలీసులు విచారణ జరుపుతున్నారు. నిందితులపై చట్టపరమైన చర్యలు తీసుకునే దిశగా దర్యాప్తు కొనసాగుతోంది. చిన్నారుల భద్రతను విస్మరించొద్దు.. వివాదాలతో ప్రాణాలు తీసుకోవద్దు! పండుగల సమయంలో టపాసులు కాల్చేటప్పుడు చిన్నారుల భద్రత పట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలి. ఇతరులకు ఇబ్బంది కలిగించే విధంగా టపాసులు విసరడం ప్రమాదకరం. ఎవరైనా తప్పు చేస్తే చట్టపరంగా ప్రశ్నించాలి తప్ప, కత్తులతో దాడులకు దిగడం ఏమాత్రం సమర్థనీయం కాదు. చిన్నపాటి వివాదాలు ప్రాణాపాయ పరిస్థితులకు దారితీయడం సమాజానికి ఆందోళన కలిగించే విషయం. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా పోలీసులు కఠిన చర్యలు తీసుకోవాలి.

అధికారుల నిర్లక్ష్యం..

వృథాగా పోతున్న భగీరథ నీళ్లు

మాగనూరు ప్రతి నీటి బొట్టును ఒడిసిపట్టి భవిష్యత్తు అవసరాల కోసం ఆదా చేయాలని ప్రభుత్వం ఒకవైపు ప్రచారం చేస్తుంటే.. మరోవైపు ప్రభుత్వ లక్ష్యానికి తూట్లు పొడిచేలా మిషన్ భగీరథ అధికారుల నిర్లక్ష్యం కనిపిస్తోంది. మాగనూరు మండల కేంద్రంలో మిషన్ భగీరథ ప్రధాన పైప్‌లైన్ పగిలి మూడు రోజులైనా సంబంధిత అధికారులు స్పందించకపోవడంతో విలువైన తాగునీరు వృథాగా పారుతూ చెరువును తలపిస్తోంది. పైప్‌లైన్ నుంచి బయటకు వస్తున్న నీరు పరిసర ప్రాంతాల్లో పెద్దఎత్తున నిలిచిపోవడంతో నీటి వనరులు వృథా కావడమే కాకుండా పరిసర ప్రాంతాలు చిత్తడిగా మారుతున్నాయి. ఒకవైపు మాగనూరు కృష్ణ మండల పరిధిలోని ఎనిమిది గ్రామాల ప్రజలు మిషన్ భగీరథ ద్వారా సక్రమంగా తాగునీరు అందక తీవ్ర ఇబ్బందులు పడుతుంటే.. మరోవైపు పైప్‌లైన్ పగిలి నీరు వృథాగా పోతున్నా పట్టించుకునే నాథుడే కరువయ్యాడని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మూడు రోజులుగా నీరు వృథాగా పారుతున్నా అధికారులు కనీసం మరమ్మతులు చేపట్టకపోవడం వారి పనితీరుకు అద్దం పడుతోంది. ప్రభుత్వం కోట్లాది రూపాయలు వెచ్చించి ప్రతి ఇంటికి స్వచ్ఛమైన తాగునీరు అందించాల నే లక్ష్యంతో మిషన్ భగీరథ పథకాన్ని అమలు చేస్తోంది. అయితే క్షేత్రస్థాయిలో అధికారుల పర్యవేక్షణ లోపం, నిర్లక్ష్యం కారణంగా పథకం లక్ష్యం నీరుగారుతోందన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. మాగనూరు మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ ముందు జాతీయ రహదారి పక్కన ప్రజలకు తాగునీరు అందించాల్సిన పైప్‌లైన్ల నుంచే నీరు వృథాగా ప్రవహిస్తుంది.

ఉద్యోగ విరమణ అనంతరం

చాలా మంది చేయాల్సిన పనులు ఇవే..

ఉద్యోగ విరమణ అంటే పని జీవితానికి ముగింపు. కానీ చురుకైన జీవనానికి మాత్రం ముగింపు కాకూడదు. వయసు పెరిగే కొద్దీ శారీరకంగా ఆరోగ్యంగా ఉండడంతోపాటు మానసికంగా చురుకుగా, సామాజికంగా అందరితో కలిసిమెలిసి ఉండటం కూడా ఎంతో ముఖ్యం. కార్యాలయం నుంచి బయటకు వచ్చినంత మాత్రాన ఉత్పాదకతకు దూరం కావాల్సిన అవసరం లేదని నిపుణులు చెబుతున్నారు. ఆర్థికంగా పదవీ విరమణకు సిద్ధమవ్వడంతోపాటు, ఆ తర్వాతి జీవితాన్ని ఆరోగ్యంగా, ఉత్సాహంగా గడిపేందుకు కూడా ముందుగానే ప్రణాళిక వేసుకోవాలని సూచిస్తున్నారు. ఆధునిక వైద్యం, టీకాలు, యాంటీబయాటిక్స్ వల్ల మనుషుల ఆయుర్దాయం పెరిగింది. అయితే ఎక్కువకాలం

అమ్మతానందమయి మఠం సేవలు అభినందనీయం

. ఘనంగా మాతా అమృతానందమయి దేవి మఠం రజతోత్సవ వేడుకలు

. వేడుకల్లో పాల్గొన్న కంటోన్మెంట్ బోర్డు సభ్యురాలు బానుక నర్మద మల్లికార్జున్

. గవర్నర్ శివప్రతాప్ శుక్లా, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, ఎంపీ ఈటల రాజేందర్ హాజరు






బోయిన్ పల్లి, నవంబర్ 10.(ప్రజా జ్యోతి): సికింద్రాబాద్‌లోని ఈస్ట్ మారేడ్‌పల్లిలో మాతా అమృతానందమయి దేవి మఠం 25వ వార్షికోత్సవం (రజతోత్సవ) వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కంటోన్మెంట్ బోర్డు సభ్యురాలు బానుక నర్మద మల్లికార్జున్ పాల్గొన్నారు. తెలంగాణ గవర్నర్ శివప్రతాప్ శుక్లా, కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి, బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రామచందర్ రావు, మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ తదితర ప్రముఖులు ఈ వేడుకలకు హాజరయ్యారు. ఈ సందర్భంగా శ్రీమాత అమృతానందమయి దేవి (అమ్మ) ఆశీస్సులను బానుక నర్మద మల్లికార్జున్ అందుకున్నారు. గత 25 సంవత్సరాలుగా మఠం వైద్య సేవలు, మహిళా సాధికారత, విద్య, ఉపాధి కల్పన రంగాల్లో అందిస్తున్న నిస్వార్థ సేవలను ఆమె అభినందించారు. సామాజిక వర్గాలకు అతీతంగా సేవ, కరుణ, మానవత్వంతో ప్రజలకు అండగా నిలుస్తున్న మఠం సేవలు మరింత విస్తరించాలని ఆకాంక్షించారు. అమ్మ ఆశీస్సులతో మఠం మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టాలని కోరుకున్నారు.

కొత్తూర్‌లో కర్నూలు సిలిండర్స్ పరిశ్రమపై కాలుష్య నియంత్రణ మండలి అధికారుల తనిఖీ

పెయింటింగ్ పనులతో పరిసర ప్రాంతాల్లో దుర్వాసన..

ఫిర్యాదుల నేపథ్యంలో పరిశీలన







కొత్తూరు నవంబర్ 10 (ప్రజా జ్యోతి) కొత్తూర్ మండల పరిధిలో రైల్వే ట్రాక్, కొత్తూర్ వంతెన మధ్య ఉన్న కర్నూలు సిలిండర్స్ పరిశ్రమపై స్థానిక నివాసితుల నుంచి వచ్చిన ఫిర్యాదుల నేపథ్యంలో కాలుష్య నియంత్రణ మండలి అధికారులు మంగళవారం తనిఖీలు నిర్వహించారు. రైల్వే ట్రాక్ అవతల నివాస కాలనీ ఉండటంతో పరిశ్రమ కార్యకలాపాల వల్ల ఇబ్బందులు ఎదురవుతున్నాయని స్థానికులు ఫిర్యాదు చేసినట్లు అధికారులు తెలిపారు. హైదరాబాద్, మహబూబ్‌నగర్ జిల్లాల పర్యావరణ ఇంజినీర్ పి. సురేష్ బాబు ఆదేశాల మేరకు సహాయ పర్యావరణ శాస్త్రవేత్త మహేష్ రసాల నవంబర్ 10న పరిశ్రమను తనిఖీ చేసి ఫిర్యాదులో పేర్కొన్న అంశాలను పరిశీలించారు. ఈ తనిఖీల్లో పరిశ్రమలో దేశీయ వంటగ్యాస్ సిలిండర్లకు రంగులు వేసే పనులు మూసివున్న షెడ్డులో నిర్వహిస్తున్నట్లు గుర్తించారు. షెడ్డుకు కొన్ని తెరుచుకునే మార్గాలు ఉన్నట్లు పరిశీలనలో వెల్లడైంది. పెయింటింగ్ పనుల కారణంగా పరిశ్రమ పరిసర ప్రాంతాల్లో రంగులకు సంబంధించిన పొగ, వాసన ఉన్నట్లు అధికారులు గుర్తించారు. పరిశ్రమ ప్రాంగణంలో గ్యాస్ తొలగింపు వ్యవస్థ కూడా ఉన్నట్లు గుర్తించినప్పటికీ, తనిఖీ సమయంలో ఆ ప్రక్రియ కొనసాగుతున్నట్లు కనిపించలేదని నివేదికలో పేర్కొన్నారు. పరిశ్రమకు సంబంధించిన మరిన్ని వివరాలు, తదుపరి పరిశీలనల అంశాలను త్వరలో వెల్లడించనున్నట్లు నివేదికలో పేర్కొన్నారు. పూర్తి నివేదిక వెలువడిన తర్వాత పరిశ్రమ కార్యకలాపాలపై మరింత స్పష్టత వచ్చే అవకాశం ఉంది.

యాదవుల ఐక్యతకు ప్రతీకగా సదర్ సమ్మేళనం

ఓల్డ్ బోయిన్‌పల్లి, హస్మత్‌పేట్‌లో ఘనంగా సదర్ వేడుకలు

ముఖ్య అతిథులుగా ఎంపీ ఈటల రాజేందర్, ఏనుగుల తిరుపతి యాదవ్



బోయిన్ పల్లి, నవంబర్ 10.(ప్రజా జ్యోతి): యాదవుల ఐక్యత, సంప్రదాయాలు, సంస్కృతి, ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచే సదర్ సమ్మేళన వేడుకలు ఓల్డ్ బోయిన్‌పల్లి, హస్మత్‌పేట్ ప్రాంతాల్లో ఘనంగా నిర్వహించారు. యాదవ సోదరులు నిర్వహించిన ఈ వేడుకలకు , మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్, ఓల్డ్ బోయిన్‌పల్లి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఏనుగుల తిరుపతి యాదవ్ ముఖ్య అతిథులుగా హాజరై యాదవ సోదరులతో కలిసి వేడుకల్లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సదర్ సమ్మేళనం యాదవుల ఐక్యతకు, తరతరాలుగా వస్తున్న సంప్రదాయాలకు, సంస్కృతికి ప్రతిబింబమని పేర్కొన్నారు. ఇటువంటి వేడుకలు కుల బాంధవ్యాన్ని మరింత బలోపేతం చేయడంతో పాటు యువతలో సంప్రదాయాల పట్ల అవగాహన, గౌరవాన్ని పెంపొందిస్తాయని తెలిపారు. యాదవ సోదరులంతా ఐకమత్యంతో ముందుకు సాగుతూ తమ సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు అందించాలని పిలుపునిచ్చారు. బోయిన్‌పల్లి చౌరస్తా తదితర ప్రాంతాల్లో సదర్ వేడుకలు ఉత్సాహభరిత వాతావరణంలో జరిగాయి. ఈ సందర్భంగా యాదవ సోదరులు ప్రత్యేక ఉత్సాహంతో వేడుకల్లో పాల్గొని సంప్రదాయాలను చాటుకున్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఏనుగుల తిరుపతి యాదవ్, యాదవ సంఘాల ప్రతినిధులు, స్థానిక నాయకులు, యాదవ సోదరులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ఎస్.ఎస్.డి. గ్రామర్ స్కూల్ లో దారుణం

విద్యార్థి కంటికి గాయమైనా నవ్వుతూ సమాధానమిచ్చిన ఫౌండర్ సురభి రవీందర్ రావు

ఉదయం 8.30 గంటలకు ఘటన జరిగినా కనీసం స్థానిక ఫస్ట్ ఎయిడ్ సెంటర్ కు పంపని యాజమాన్యం విద్యార్థి తల్లిదండ్రులకూ సమాచారమివ్వని వైనం...

మీడియా ఎంట్రీతో సాయంత్రం ఆరు గంటలకు స్పందించిన వైనం





కూకట్‌పల్లి నవంబర్ 10(ప్రజా జ్యోతి) కూకట్‌పల్లి: ఆల్విన్ కాలనీలో ఉన్న ఎస్ ఎస్ డి గ్రామర్ హై స్కూల్ లో ఆరవ తరగతి చదువుతున్న పి. ప్రవీత్ అనే విద్యార్థి కి పమాదవశాత్తు ఎడమ కంటికి గాయమైంది. విషయం తెలుసుకున్న పాఠశాల ఉపాధ్యాయులు కేవలం దూది రుద్ది ప్రాథమిక చికిత్స అయిపోయింది అనుకున్నారో ఏమో.. కనీసం విద్యార్థి పేరెంట్స్ కు కనీస సమాచారం ఇవ్వడంలో దాపరికం చేశారు. విషయం తెలుసుకున్న విద్యార్థి తల్లిదండ్రులు పాఠశాల కు రావడంతో మెల్లగా జారుకునే ప్రయత్నం చేశాడు సదరు పాఠశాల వ్యవస్థాపకుడు. మీడియా ఎంట్రీతో స్పందించిన యాజమాన్యం జరిగింది వాస్తవమే.. జరిగిన విషయానికి మేమే బాధ్యత వహించి, ఆసుపత్రి ఖర్చులు బరిస్తాం.. అంటూ విద్యార్థి తల్లిదండ్రులను సముదాయించి చికిత్స కొరకు పంపినట్లు సమాచారం.

యాదవుల ఐక్యతకు ప్రతీకగా సదర్ ఉత్సవాలు

బోయిన్‌పల్లిలో ఘనంగా శ్రీకృష్ణ సదర్ సమ్మేళనం

ముఖ్య అతిథులుగా ఎంపీ ఈటల రాజేందర్, ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు





బోయినపల్లి, నవంబర్ 10 (ప్రజా జ్యోతి): యాదవుల సంస్కృతి, సంప్రదాయాలు, ఐక్యతకు ప్రతీకగా నిలిచే సదర్ ఉత్సవాలు బోయిన్‌పల్లిలో అంగరంగ వైభవంగా జరిగాయి. ఓల్డ్ బోయిన్‌పల్లి యాదవ సంఘం ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన శ్రీకృష్ణ సదర్ సమ్మేళనం ఉత్సాహభరిత వాతావరణంలో సాగింది.ఈ వేడుకలకు మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్, కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా శ్రీకృష్ణుడికి ప్రత్యేక పూజలు నిర్వహించి సదర్ సమ్మేళనాన్ని ప్రారంభించారు. అనంతరం యాదవ సంఘం నాయకులు, పెద్దలు, యువకులతో కలిసి ఉత్సవాల్లో పాల్గొన్నారు..సదర్ ఉత్సవాల్లో భాగంగా నిర్వహించిన దున్నపోతుల విన్యాసాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. వీటిని తిలకించేందుకు స్థానికులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. శ్రీకృష్ణుడి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఎంపీ ఈటల రాజేందర్ ఆకాంక్షించారు. యాదవుల సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించే సదర్ ఉత్సవాలు కుల ఐక్యతతో పాటు సోదరభావాన్ని చాటిచెబుతాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్, పాండు యాదవ్ తదితర యాదవ సంఘం నాయకులు, పెద్దలు, యువకులు పాల్గొన్నారు.

వార్డు సభ్యులకు అండగా ఉంటాం

కొత్తూరు మండల వార్డ్ సభ్యుల పోరం ఉపాధ్యక్షుడు బీటెక్ రాందాస్ నాయక్

కొత్తూరు నవంబర్ 10 (ప్రజా జ్యోతి) వార్డు సభ్యులకు అండగా ఉండి వారి సమస్యల పట్ల నిరంతరం పోరు చేస్తానని కొత్తూరు మండల వార్డ్ సభ్యుల పోరం ఉపాధ్యక్షుడు బీటెక్ రాందాస్ నాయక్ అన్నారు. ఈ సందర్భంగా రాందాస్ నాయక్ మాట్లాడుతూ.. వార్డ్ సభ్యుల సమస్యల పట్ల జిల్లా ఇన్చార్జి సురేష్.కో ఇంచార్జ్ దన్నే మల్లేష్ ఆధ్వర్యంలో నిరంతరం పనిచేస్తానని ఆయన తెలియజేశారు. శిలాఫలకాలపై వార్డ్ సభ్యుల పేర్లు, గౌరవ వేతనం హెల్త్ కార్డులు 5 లక్షల ఎస్రేషన్ సాధనకు పని చేస్తానని ఆయన హామీ ఇచ్చారు.

